సరస్వతి గ్రంథమాల- ౨

ఉద్భటారాధ్య చరిత్రము.

గ్రంథకర్త

తెనాలి రామలింగకవి.



భవానీ ముద్రాక్షరశాల, బెజవాడ.

1928

చందాదారులకు వెల 0-8-0


ఇతరులకు వెల రూ 0-12-0.

సరస్వతీ గ్రంథమాల—౧

శ్రీరస్తు.

ఉద్భటారాధ్య చరిత్రము.

తెనాలి రామలింగకవి ప్రణీతము.



భవానీ ముద్రాక్షరశాల,

బెజవాడ.

1928

వెల రు 0-12-0.

BOOKS.

మా సరస్వతీగ్రంథమాల కార్యాలయమున వెలకుదొరకు
ఇతర గ్రంథములు.

	పోషకులకు	యితరులకు
శ్రీకృష్ణ భాగతము.		
ఆది సభాపర్వములు	1-4-0	1-8-0
అరణ్యపర్వము	1-4-0	1-8-0
విరాట ఉద్యోగపర్వములు	1-4-0	1-8-0
లలితాంబోపాఖ్యానము	1-0-0	1-4-0
హాలాస్యమహాత్మ్యము	1-4-0	1-8-0
ద్రౌపదీ పరిణయము	1-4-0	1-8-0
వెంకటాద్రిగుణ రత్నావళి	0-8-0	0-12-0
వేదాద్రి మహాత్మ్యము	0-6-0	0-8-0
కృష్ణామహాత్మ్యము	0-6-0	0-8-0
రాజ్యలక్ష్మీపరిణయము	0-2-0	0-3-0
సేవ్యసేవకోపదేశము	0-2-0	0-2-6
కాలనిర్ణయ చంద్రిక		
పూర్వభాగము	1-4-0	1-8-0
ఉత్తరభాగము	1-4-0	1-8-0

చిరునామా:—

సరస్వతీగ్రంథమాల కార్యాలయము,
భవానీ ప్రెస్,
గవర్నరుపేట, బెజవాడ.

పీఠిక.

[శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు.]

[illegible] ప్రబంధములను వెల్లడించుట [illegible] యుద్ధమల్లారాధ్య [illegible] ప్రబంధములలో నొక్కటి. దీనికి

శ్రీ తెనాలి రామలింగకవి.

అనఁగానే శ్రీ [illegible] మహాపురుషా! తెనాలి రామలింగఁడు, [illegible] రామకృష్ణుఁడని [illegible] గలవు. తొలుత నాతఁడు శైవుఁడు [illegible] వైష్ణవుఁడయ్యెననియుఁ, [illegible] రామకృష్ణుఁడని మార్పు పేరు [illegible] నిట్టి [illegible] పండితులుగారు [illegible] గొందఱు [illegible] నమ్మియుండిరి. * ఆరెండు పేళ్లు నొక్కనివే [illegible] విశ్వసించుట కిది [illegible] యథార్థముగాఁ గొన్ని యాధారములు [illegible] తెలుపుచున్నాను:—

[రామలింగఁడే రామకృష్ణుఁడు.]

రామకృష్ణ విరచితములుగా నిదివఱకు దొరకి ప్రకటితములయి యున్న గ్రంథములు రెండు. అవి పాండురంగమాహాత్మ్యమును ఘటికాచలమాహాత్మ్యమును. రామలింగకవికృతిగా నిప్పుడు క్రొత్తగా దొరకి ప్రకటితమయినది యుద్ధమల్లారాధ్యచరిత్రము. తొల్లి నాతఁడు శైవుఁడుగానుండి తర్వాత వైష్ణవుఁడుగా మాఱెననియే నేనిందు

* సర్వకర్మసంస్కృతము ధీరజనమనోరంజనకర్త తెనాలి రామలింగకవి యొక్క మనుమఁడు అనఁదగును.

II.

ముందు నిరూపింపనున్నాఁడనుగాన యుద్భటారాధ్యచరిత్రము మును పటి గ్రంథముగాను తక్కిన రెంటిని దర్వాతివానిఁగాను దెలుపు చున్నాఁడను.

ఉద్భటారాధ్యచరిత్రమున రామలింగకవి స్వవిషయము నిట్లు తెల్పుకొన్నాఁడు:—

సీ. కౌండిన్యమునిరాజమండలేశ్వరవంశ, పాథోధిసవసుధాభానుమూర్తిఁ
బాలగుమ్మేలేశపదసరోజద్వయీ, ధ్యానధారణసముదాత్తచిత్తు
మానితాయాతయామామ్నాయవిశ్రుతమహోయజుర్వేదవేది
రామేశ్వరస్వామిరమణీయకరుణావి, శేషపోషితవిలసితసమగ్ర

గీ, సహజసాహిత్యమాధురీసంయుతాత్ము, లక్కమాంబకు ఘనయశోలక్ష్మివెలయు
రామధీమణికిని బుత్త్రి రామలింగ, నామవిఖ్యాతుఁ గావ్యనిర్ణయధురీణు.

గద్యమునందును,—«ఏలేశ్వర గురువరేణ్యచరణారవిందషట్చరణ సకలకలాధర రామనార్య సుపుత్త్రి సుకవిజనమిత్త్ర కుమారభారతీబిరుదాభిరామ రామలింగయ ప్రణీత" మనియున్నది.

పాండురంగమాహాత్మ్యమున రామకృష్ణకవి యిట్లు చెప్పు కొన్నాఁడు.

సీ....శైవవైష్ణవపురాణావళీనానార్థములు నీకుఁ గరతలామలకవిధము

గీ, లంధ్రభూమిని వాగ్విహారాధిపైన, శ్రీతెనాల్యగ్రహారవిన్యస్త సగ్ర
శాఖికాశాకలము వివ్రు సరస కవివి, రమ్యగుణకృష్ణ! రామయారామకృష్ణ!

క. కౌండిన్యసగోత్రుఁడ వా,ఖండలగురువిభుఁడ వఖిలకావ్యరససుధా
మండనకుండలుఁడవు భూ,మండలవినుతుఁడవు లక్ష్మమాపరతనయా!.

«శారద నిరూపము రామకృష్ణకవిచంద్రా! సాంద్రకీర్తీశ్వరా!»

క. వాక్కాంతాశ్రయుఁ భట్టరు,చిక్కాచార్యుల మహాత్మ్య శ్రీగురుమూర్తిన్
నిక్కపుభక్తి భజించెద, నిక్కావ్యకళాకలాప మీడేఱుటకున్.

గద్యమున:— ఇది శ్రీమత్పరమశివనాథనిరవద్యకరుణాపరిపాకపరిష్కృతప్రసన్న కవితాసనాథ రామకృష్ణకవినాథ ప్రణీతంబైన—అనియున్నది.

రామలింగకవి.	రామకృష్ణకవి.
కౌండిన్యగోత్రుఁడు	కౌండిన్యగోత్రుఁడు
శుక్లయజుర్వేది	శుక్లయజుర్వేది
తండ్రి, రామయ	తండ్రి, రామయ
తల్లి, లక్ష్మమ	తల్లి, లక్ష్మమ
కుమారభారతిబిరుదాభి	శారదనీరూపము రా
రాముఁడు	మకృష్ణకవిచంద్రా!

ఉద్భటచరిత్రము బాల్యమున రచించినదిగాన 'కుమారభారతి' యని బిరుదు చెప్పుకొన్నాఁడు. పాండురంగమాహాత్మ్యము ముదివయసున రచించినదిగాన 'శారద నీరూపము' అని కృతిపతి తన్ను సంబోధించినట్టు చెప్పుకొన్నాఁడు. కాన యీభేదము సంగతమే. ఇన్ని పరిపడియున్నను నుద్భటచరిత్రమున రామలింగయ యని గ్రంథకర్త పేరును పాలగుమిసోమేశ్వరుఁడని గురుపేరును, పాండురంగమాహాత్మ్యమున రామకృష్ణుఁడని గ్రంథకర్తపేరును, భట్టరు చిక్కాచార్యులని గురుని పేరును గానవచ్చుట, గద్యములరీతులు భిన్నములుగానుండుట రెండు నొక్కనివేయనుటకు సిద్ధాంతమునకుఁ గొంత బాధకముగాఁ గానవచ్చును. ఈభేదములు మతము మారుటచే నేర్పడినవే యని నే ననెదను.

అందుకు సాధకములు.

ఇందుమతీపరిణయ మని తెనాలిరామభద్రకవికృతి యొకటి కలదు.* అం దిట్లున్నది:—

---

*ఇది తంజాపురిపు సరస్వతీపుస్తకభాండాగారమునఁ గలదు. శ్రీ మానవల్లి రామకృష్ణకవి, యం. ఏ. గారు దీనివిషయము 1914 సంవత్సరాదిసంచికలో "తెనాలికవులు" అనువ్యాసమునఁ దెలిపినారు. వారే దీనిప్రతిని చెన్నపురి గవర్నమెంటు లైబ్రరీకిని ఒసఁగినారు.

IV.

............కవితాఘనతామహుఁడు మత్ప్రపితామహుఁడౌ
రామయరామకృష్ణ కవిరాజు దలంచి నుతించి మ్రొక్కెదన్.

గీ. తదనుసంభవ మణిని సుదక్షిణాపరిణయ ముఖకావ్యరచనాధురీణు నాంధ్ర
కవికదంబములోనఁ బ్రఖ్యాతిఁగన్న, యన్నయకవీంద్రు ధీసాంద్రు సన్నుతింతు

*　　*　　*　　*　　*

సీ. పౌత్త్రిధి మీ పెదతాత పాండురంగాది సత్కృతులు చేసెను రామకృష్ణసుకవి
అనుజుఁడన్నప్ప మీ పినతాత రచియించెఁ, బరగ సుదక్షిణాపరిణయంబు
మీ తాత శ్రీగిరి చాతుర్విఖ్యాతి, శ్రీశైలమాహాత్మ్యకృతి యొనర్చె
కడిమి మీ తండ్రి యమ్మడి రామకృష్ణాఖ్యుఁడనఁగ సంస్కృతాంధ్రములను

గీ, ఔర యలరించె మీ యన్న వీరరాఘవాఖ్యకవి సత్కవితామహత్త్వమునను
విన్నమాచాన సత్తాను నెన్నఁదరమె, ప్రాజ్ఞహృదయాబ్జరవి రామభద్రసుకవి.

దీనింబట్టి చూడఁగాఁ బాండురంగమాహాత్మ్యాదులను రచించిన తెనాలి రామకృష్ణకవియును సుదక్షిణాపరిణయము రచించిన తెనాలి యన్నయకవియును సన్నదమ్ములని యేర్పడుచున్నది. దీనికి సరిగానే సుదక్షిణాపరిణయమున:

గీ. సద్గుణాభిరామ తెనాలిరామ, పండితాగ్రణి సత్పుత్త్రి భవ్యవిత్రసు
హారపదాంభోజ సౌమ్యాఖ్య సన్నపాఖ్య, నన్నుఁ బిలిపించి యాదరోన్నతి వహించి.

*　　*　　*　　*　　*

గద్యము. ‘ఇది శ్రీమత్తెనాలి రామేశ్వర శాశ్వతకృపాకటాక్ష లక్షిత కవితాభి[illegible]
రామయపండిత కుమార సహజవాచారసంపన్న ధీమదన్నయ నామధేయ
ప్రణీతంబైన సుదక్షిణాపరిణయమందు’- అనియున్నది.

ఈ సుదక్షిణాపరిణయ పద్యములవలనఁగూడఁ దెనాలి రామకృష్ణుఁడు, తెనాలి యన్నయయు నన్నదమ్ములగుట యితరప్రమాణ నిరపేక్షముగానే యేర్పడుచున్నది. ఇద్దరును రామయపండితుని కొడుకులే; తెనాలివారే;

పైకాలమువారే (అది ముందు తెలియనగును) అంతేకాక రామలింగఁడే రామకృష్ణుఁడయ్యె ననుటకుఁగూడ నీనువక్షణపరించుటయే స్వతంత్రముగా సాధించుచున్నది. ఉదాహృత గద్యపద్యములవలన నతఁడు సహజశైవాచారుఁడనియు, తెనాలిలో వెలసిన రామేశ్వరస్వామియనుగ్రహమునఁ గవిత నేర్చినవాఁడనియు, మఱియు-

గీ. కాళిదాసాది సంస్కృతకవుల వలఁచి, ఆంధ్రభాషావిశేష భాషాధిపతుల
నన్నపార్యాదులను బుద్ధినభినుతించి, పాలగుమి భీమగురుని సద్భక్తిఁ గొలుతు.

అనుపద్యమువలనఁ బాలగుమి భీమకవిశిష్యుఁడనియు నెఱుక పడుచున్నది. ఈనిబంధము యంత్రకుటుంబమువారును సహజముగా శైవాచారసంపత్తికలవారినియు, తెనాలిరామలింగస్వామి భక్తులనియుఁ, బాలగుమివారి శిష్యులనియుఁ దలఁపఁబడుచు * ముద్రస్మృత గ్రంథమగు నుద్భటపద్రామమును రచించిన రామలింగకవి యిట్టిలక్షణములు గలవాఁడు. ఆతని శైవాచారరీతి యుద్భటచరిత్రమున స్పష్టముగాఁ గన్పట్టుచున్నది. మఱియు నాతఁడు 'రామేశ్వరస్వామి రమణీయకరుణావిశేషపోషితకవితావిభ్రమ, సహజసాహిత్యమాధురీసంయుతాత్మీయ'డనియు 'పాలగుమిభీమేశ్వరపదపయోజద్వయీయాథార్థ్యాథారణసముద్యాత్తచిత్తు'డనియుఁ జెప్పుకొన్నాఁడు. పాలగుమి భీమేశ్వరుఁడును బాలగుమిభీమేశ్వరుఁడును నన్నెగమువ్వురలో తండ్రికొడుకులో అయియుందురు.

---

* పాలగుమివారారాధ్యులుగాఁ దోఁచును. రామలింగకవి కింకను నూటేండ్లకు ముందొకఁడా యింటిపేరివాఁడు శైవాచార్యుఁడు కొండవీటి రెడ్డిరాజ్యమున నున్నట్టు శాసనమున్నది. శ్లో. పాల్గుమి శ్రీకంఠగురోః పంచాక్షరమంత్రపారగస్య। శిష్యేణ శిష్యపదవిస్ఫురదక్షిణాత్యకవికటాక్షస్య. శక 1886 నాఁటిది, పెదకోమటి వేమారెడ్డిశాసనము శృంగారశ్రీనాథము పుటబంధము చూచునది.

మఱి యన్నయు తన యన్నయని రామలింగనిఁ (శ్రీకరామ కృష్ణుని) బ్రస్తుతింపకున్నంతమాత్రాన వారి సౌదర్యవిషయము సందేహింపఁ దగినదేమో యనరాదు. తెనాలి రామభద్రకవి తనతాత లన్నదమ్ములు ముగ్గురనియు, మొదటివాఁడు పాండురంగమాహాత్మ్య కర్త రామకృష్ణుఁడనియు, రెండవవాఁడు తనతండ్రి శ్రీగిరియనియు, మూఁడవవాఁడు సుదక్షిణాపరిణయకర్త యన్నయ యనియు స్పష్టము గాఁ జెప్పినాఁడు గాన యిట్టిసందేహమునకు తావులేదు.

అన్నయకవి మతము మార్చుకొన్నాఁ డన్నయనాదరముచే నన్నగారిని బ్రస్తుతింపక పోయెనేమో! 'సహజశైవాచార'యన్నపద మాయన్న నదనుఁదెచ్చుకొన్నవైష్ణవాచారమునుబట్టి వైమనస్య ముచేఁ జేర్చుకొన్నదేమో! రామకృష్ణకవి తనమతముమార్పును దెలుపుకొనుచున్నను, పాండురంగమాహాత్మ్యమున 'శైవవైష్ణవ పురాణావళీ నానార్థరచనా పటిష్ఠకరవ్యాకృతిఁ' † అని తనశైవ ప్రబంధరచనమును దెలుపుకొన్నాఁడు.

తెనాలిలో నుండుటచేత నేతర్వాత తెనాలివారని యింటిపే రేర్ప డినదిగాని యంతకుముందు వారియింటిపేరు గార్లపాటివారని ప్రాచీన వ్రాతలలో నున్నది. గురజాడ శ్రీరామమూర్తి పంతులుగారు వీరేశ లింగముపంతులుగారును దీనినిజెప్పిరి. తెనాలిలోనున్న రామకృష్ణపం డితుఁడు శైవాచారపరుఁడుగాన యక్కడవెలసియున్న రామలింగ స్వామిపేరే తనప్రథమ పుత్త్రునికిఁ బెట్టుకొనెనని నేను దలఁచుచు న్నాఁడను. అన్నయ చెప్పుటచేతనే కాక యింకొన్నిసాధనములచేఁ గూడ నాతఁడు శైవాచారపరుఁడని రామలింగేశ్వరస్వామి భక్తుఁడని యేర్పడుచున్నది.

---

† 'శైవవైష్ణవ పురాణావళీ నానార్థములు నీకుఁ గరతలామలకనిభము' లని పాఠాంతరముకలదు. పాండురంగమాహాత్మ్యమున నీపద్యము పాఠభేద ములతో నున్నది.

తెనాలిలో రామలింగేశ్వరస్వామి దేవాలయమున నొక యు
త్సవవిగ్రహమువీఁపుమీఁద నీశ్లోక మున్నది–

శ్లో. శ్రీతెనాలినగరే వ్యరాజయ
గ్గార్లపాటిపురరామపండితః
శుక్లమాఘసిత పంచమీగురౌ
రామలింగసుకవిరుత్సవాకృతిమ్.*

రామలింగని యింటిపేరు గార్లపాటివారని యిదివఱకు వ్రాసి
నవా రెవ్వరుగాని యీశ్లోకము నునికి నెఱిఁగినట్లు తెలియరాలేదు.
రామలింగని యింటిపేరు తొల్త గార్లపాటివారనుట నీశాసనశ్లోకము
స్థిరపఱచుచున్నది. ఉద్భటారాధ్యచరిత్రలో రామలింగఁడు తన యిం
టిపేరిదో పేర్కొనలేదు రామకృష్ణుడు పాండురంగమాహాత్మ్య
మునను బేర్కొనలేదు 'శ్రీతెనాల్యగ్రహారనిర్వాతి'యనియే తనుం దాఁ
జెప్పుకొన్నాఁడు అప్పటికి తెనాలివారని యింటిపేరు స్థిరపడకుండె
నచ్చును. అన్నయ సుదక్షిణాపరిణయమునఁ 'దెనాలి' యింటిపేరు
చెప్పుకొన్నాఁడు.

మనవారందరు రామభద్రకవి చెప్పుటచేతను, యింటిపేరు మొద
లగునవి సరిపోవుటచేతను రామకృష్ణుఁడును, నన్నయయను నన్నదమ్ము
లని స్పష్టపఱిచిరి. ఉద్భట చరిత్రయందుఁ గానవచ్చు రామలింగేశ్వర
స్వామి యనుగ్రహము, పాలగుమ్మివారి శిష్యత్వము, శైవాచారము
మొదలగునవి సరిపోవుటచేతను, లోకమందుఁ బారంపర్యముగా వచ్చు
చున్న ప్రతీతిఁ గూడ నిట్లవా పూర్వమటచేతను, నుద్భటారాధ్య
చరిత్ర కర్తయగు రామలింగఁడే వైష్ణవమతము పుచ్చుకొని రా
మకృష్ణుఁడై పాండురంగ మాహాత్మ్యము రచియించినాఁడని, వారు
వేఱుపురుషులు గారని, నిర్ణయించుట ప్రమాణదూరము కాదు.

* పదియేండ్లకుముం దీశ్లోకమునుగూర్చి గుంటూరిలో శ్రీ మల్లాది సోమయా
జులుగారు నాకుఁ జెప్పిరి. మూఁడేండ్లకుముందు నేను జూచితిని. ఇప్పుడొకమి
త్రుఁడుచూచి వ్రాసి పంపెను. శుక్ల సం॥ మాఘ శుద్ధ పంచమీగురువారము స్వా
మికన్నుపిళ్లగారి పుస్తకమునఁ బట్టిచూడఁగా సరిపడకున్నది.

VIII

పీఠికలు.

రామలింగకవి గారు రామకృష్ణుఁ డయ్యెననుట కింకను మతి గొనక బలవత్ప్రమాణము చూపెదను. పాండురంగమాహాత్మ్యమున 'శైవవైష్ణవపురాణావళీ నానావిరచనాపటిష్ఠైకవిఖ్యాతుఁడవీవ' యని చెప్పఁబడుటచే నాతఁడు శైవపురాణకథలు రచియించి యుండవలె ననియు నుద్భటారాధ్యచరితము వానిలోనిది యగుఁగవియు నను కొంటిని. తొలుత దాను శైవుఁడై యున్నప్పుడు రచియించిన యుద్భటారాధ్యచరిత్రములోని పద్యములనే మార్చి మార్చియుంచెఁ దర్వాత వైష్ణవుఁడై రచియించిన ఘటికాచలమాహాత్మ్యమున నాతఁడు చేసికొన్నాఁడు ఇదిగో చూడుఁడు:—

సీ. అచలనందనభర్తకర్పించి మఱికాని, మృగములు లేఁబూరి మేయ వచట
అసమలోచనునకు నర్పించి మఱికాని, యూఁపలు కొఱివ్రియరతేనె లావ వచట
అంగనార్ధునికి నర్పించి మఱికాని, కోయిల చిగురాకు గొఱుక వచట
అంగజారాతికి నర్పించి మఱికాని, చిలుకలు పండ్లు భుజింప వచట

గీ. తక్కుఁగల జంతువులు శంభుఁ దలఁచికాని
యుంచిన దైవములఁ గోరి యుండ వచట
పరమపావనశ్రీయుఁగల్గు గాఁతవానికైన
నాయతాక్షుఁబుఁ గొనియాడ నలవి యగునె?

మ. హరిణంబుల్ పులిఁ జెందుచు, సింగమొంగి సయ్యాటంబు లాడున్ గరుల్
బురిఁడన్ ఫణిసింధజాలముల నిల్పుం గేకి, చిట్టెల్కలన్
గరుణన్ బిల్లుల చాలముల్ బెనుచుఁ గాకంబుల్ నిశాకేళి
కరఘూకంబుల పొంచిఁ గన్నుమెఱచున్ గాంక్షించి తద్భూములన్.

గీ. తపసి మొత్తంబు కేపాడి తానమాడి
డిగ్గియలచేరువలను బూదియు నలందు
కాలమునఁ బలుకు 'ద్రియంబకం యజామ
హే' యటంచును జలపక్షు లెల్లెడలను.

ఉ. చాలగురుంబుఁ గ్రోల్పుఁ బికశాబకపంక్తులు శైవధర్మముల్
చెప్పఁగ నుపన్యసించు శుకబృందము లీశ్వరయోగశాస్త్రముల్

కోమలకీర్తి శాఖలు గూడి పఠించు సహోదరలీలన్
గామకరోధిఁ బాడు షడ్కంబుగ నచ్చట భృంగకోకముల్.

సీ. అభ్రగంగాఝరీవాహమ్ము లెన్నిరో కాని, తల ధరియించు రండలును బదులు
పదినూఱు పడగల పాము లెన్నిరో కాని, యుండదు సురగేంద్రహారయుతులు
బాలేందుచంద్రఖండంబు లెన్నిరో కాని, యుండదు ధరియించు రమ్యతకరువి
విషరాశిఁ బుట్టిన విషము లెన్నిరో కాని, యుండదు హాలాహలాంకగళులు
గీ. గంధగజదైత్యు లెందఱో కాని యుండ, రట్టి గజచర్మపటధారు లైనవారు
కర్మ బంధంబు..............., కాల్చికొనకుండ నిద్రింపఁజాలు ఘనులు.

[ఉద్భటచరిత్ర]

సీ. మొకరి కేఁటులు మూఁకి పుట్టవు తేనియల్, శ్రీమధురాపి కల్పించి కాని
కోకిలమ్ములు చిగురాకులు గొఱకవు, శ్రీరసమాలి కల్పించి కాని
లేఁబచ్చికల్ గబళింపవు హరిణముల్, శ్రీనీలమూర్తి కల్పించి కాని
ఫలభుజకీరములకుఁ జిలుకలు దలఁపవు, శ్రీమాధవునకు నర్పించి కాని
గీ. యుత్తరజంగావులును వారి మతిఁ దలంచి, కాని యేవస్తుసమునకుఁ బూన వనిశ
నారసోవనమాహాత్మ్య మభినుతింప, నలవియే వేయుమొగంబులవానికైన.

మ. పులు లేదుఁ మృగశాబకంబుల హరల్ పోషించు వాత్సల్యతన్
గలభానీకముఁ గాకముల్ మెలఁగు ఘూకశ్రేణితోఁ బిల్లులె
ల్కలఁ గాచున్ శిఖికోటి లేఁజిలువలన్ లాలించు మాత్సర్యము
క్కలవచ్ఛాయలనుంచి యెప్పటి యరణ్యానిప్రదేశంబులన్.

క. ఒకచిత్ర మచటి జటిపాళికి మున్ సంజలను గ్రుంకి లేచి సమాధిన్
సకలశకుంతంబులు తారకమంత్రోచ్చారణాధికరతి మతిఁ బొదలున్.

మ. శుకముల్ ప్రామినుకుల్ గుణించు గణియించున్ ధర్మమర్మస్థితిన్
పికతల్ శారిక లీరికల్గొను మనీషన్ శేషభాషావిశే
షక శాస్త్రమ్ము ముపన్యసించు బకముల్ సాశ్రీజతిప్రేమ
యుకశామూరి కపుస్ పఠించు సతతోద్యద్దీధికాచారతన్.

సీ. మనుగాలి దూఁడిపాముల లెన్నియో కాని, యుండవు శయనీకృతాహివరులు
సురలోకవాహినీఝరము లెన్నియో కాని, యుండదు దివ్యతీర్థాంబుపదులు
నీట జనించు మానికము లెన్నియో కాని, యుండదు కౌస్తుభహారయుతులు
చలిఁ జేడి వెలుఁగులపాము లెందఱో కాని, యుండదు నిండుకళా ప్రద్యుగులు

గీ. ఖగకులాధీశులెందఱు కలరొ కాని, యనంతునకు బల్లు రా లెక్కయనుభవాను
నారుపోసినరీతి నున్నారు దీశు, లన్నగతియందుఁ గాపురం బున్నవారు.

[ఘటికాచలమాహాత్మ్యము] *

ఉద్భటారాధ్య చరిత్రపద్యముల ఛాయఁగల పద్యములు పాండురంగ మాహాత్మ్యమునఁగూడ లేకపోలేదు. కాని ప్రౌఢతరమయిన రచనమగుటచేఁ బాండురంగ మాహాత్మ్యమున నీవిధముగాఁ బాడినవాటయే యనఁదగు పద్యములు గానరావు. ఈసాధనములన్నియు రామలింగఁడే రామకృష్ణుఁడన్నను సిద్ధాంతమును నిర్వివాదముగా నెలకొల్పఁగలవని నానమ్మకము.

ఇంకొక సాధకము.

ఇన్ని సరిపడినను నుద్భటారాధ్యచరిత్ర రచనాకాలమును, పాండురంగ మాహాత్మ్యరచనాకాలమును నొక్కపురుషుని జీవితపరిమాణమునందుఁ బొందనివిగా నుండినచో నింక నివాదములల్ల వమ్మయి పోవలసినదేయగును. ఆచిక్కు లేకుండ నదియుఁ గుదురుచున్నది. ఒక్కనికే రెండుపేళ్లను సిద్ధాంతము నిర్వివాదముగా నిల్చుచున్నది.

ఉద్భటచరిత్ర రచనాకాలము.

కొండవీడు దుర్గాధ్యక్షుఁడుగా నున్న నాదిండ్ల గోపమంత్రికి ముఖ్యోద్యోగియైన యారెదేచమంత్రి యుద్భటారాధ్యచరితము కృతి గొన్నాఁడు. అదియెల్లఁ గృత్యవతరణికలోఁ జెప్పఁబడును. శ్రీకృష్ణదేవరాయఁడు క్రీ 1515 సం॥ కొండవీడు జయించెను. అప్పటినుండియుఁగాఁ గృష్ణరాయల యేలుబడి లోఁబడినది. ఆకాలమందు శ్రీకృష్ణుని సాళ్వతిమ్మరసు కొండవీటిపాలనమును దన మేనల్లుఁడగు నాదిండ్ల గోపమం

* ఘటికాచలమాహాత్మ్యము తెనాలిరామకృష్ణకవి రచితమయినను నదియాతని మతమని కాలమున (అనుమానాని పేరులేదు) ఖండోజీరాయఁడను మహారాష్ట్రునకు కృతియీయఁబడినది. కాన యందుఁ గృత్యవతరణిక రామకృష్ణుని రచనము గాదు. రామకృష్ణుని విషయ మందేమియును లేదు. అది కలావతీ ముద్రాక్షరశాలలో 1902 సం. ముద్రితమయ్యెను.

త్రి కన్యగించెను. నాదిండ్ల గోపమంత్రి సుప్రఖ్యాతుఁడు. గోపమంత్రి క్రీ. 15 17 న దేవమంత్రి కొకయగ్రహారము నొసఁగెను.

దేవమంత్రి శైవాచార పరాయణుఁడు. ప్రోలనారాధ్యుని వంశమువాఁడగు చంద్రశేఖర వాచంయమి యొక్క శిష్యుఁడు. మఱియు మహావిద్వాంసుఁడగు లొల్ల లక్ష్మీధరపండితునకు శిష్యుఁడు. ఆలక్ష్మీధరుఁడు కటాక్షింపఁగా శివపంచస్తవి కీతఁడు వ్యాఖ్యానము రచించెను. అందు:—

శ్లో. నాదిండ్ల గోపన్నపతే ర్యాశేశ వ్రిధావతా
క్వచిన్మః క్వచినైత్రీ క్వచిద్ధర్మః క్వచిద్యశః॥

* * * * * * *

........యస్యా దక్షే శమాతా, దఖిలమనుపతిం దేవరాయామాత్యవర్య
స్సోయం శ్రీచంద్రమౌళి ర్జయతి గురువరః, ప్రోలనారాధ్య వంశ్యః॥

(ఈ గురువిఁగూర్చి ఉద్భటారాధ్యచరిత్రము అవతరణికను గ్రంథావసానమును గూడఁ జూచునది.)

«నచాయం దేవరాయామాత్యోమహిమా స్తవకుంచికా
లక్ష్మీధర కటాక్షేణ కురుతే గురుతేజసా॥»

దేవమంత్రి గోపమంత్రిచే నగరిహారాది సమ్మానములఁ బడసి ప్రఖ్యాతుఁడయిన పిదప నీ యుద్భటచరిత్రము కృతినందియుండును. ఆ కాల మించుమించుగా క్రీ 1540 అని తలఁపవచ్చును. దీనిచేఁ దెనాలి రామలింగకవి కృష్ణదేవరాయలసభలో నున్నాఁడన్న లోకప్రతీతి నదాధారమయి సంశయితమగుచున్నది.

‡ పాండురంగమాహాత్మ్య రచనాకాలము.

పాండురంగమాహాత్మ్యము విరూరి వేదాద్రిమంత్రి కంకితము యినది. ఆ వేదాద్రిమంత్రి కందాళ యప్పలాచార్యుల శిష్యుఁడు.

---

‡ శ్రీమానవల్లి రామకృష్ణకవిగారు «తెనాలి కవులు» అను పేరు 1914 ఆంధ్రపత్రిక సంవత్సరాది సంచికలో వ్రాసిన వ్యాసమున పాండురంగమాహాత్మ్య రచనాకాలమును జక్కఁగా నిర్ణయించినారు, దానిసారమే ఇక్కడ చూపఁబడినది.

రంగయగురువరాజు కుమారుఁ డగు పెదరంగభూపాలునొద్ద వ్రాయసకాఁడు. చిత్రభారత కృతిపతితండ్రి పెద్దతండ్రులును, వైజయంతీ విలాసకర్తయగు సారంగతమ్మయ్యయు, నీ కందాళ యప్పలాచార్యులకు శిష్యులు. క్రీ 1543 పరాభవ వత్సరమున గండికోట ప్రభువు కందాళ యప్పలాచార్యులకు భూదాన మొసగిన శాసనము గలదఁట. దీనింబట్టి పాండురంగ మాహాత్మ్యరచనాకాల మించుమించుగా క్రీ 1550, 1560 అగునని తలంపవచ్చును. మఱియు పాండురంగ మాహాత్మ్యమున రామకృష్ణునిచే

భట్టరు చిక్కాచార్యుఁడు.

తన గురుఁడుగా స్తుతింపఁబడినాఁడు. ఈచిక్కాచార్యునికిఁ బలువు రాంధ్రకవులు శిష్యులయి యుండిరి. చాటువాటికామాహాత్మ్యము, ఆనందకాననమాహాత్మ్యము మొదలగు ప్రబంధములను రచియించిన లింగమకుంట రామకవి (ఇతఁడు తెనాలి రామకృష్ణకవి యల్లుఁడు) యు నాతనికిఁ దమ్ముఁ డగు లింగమకుంట తిమ్మకవియు నీ చిక్కాచార్యులకు శిష్యులు.

క. గురురాయ పట్టభద్రుని, వరితాగ్ర శ్రీరంగనాయకాంశభవుఁ భ
ట్టరు చిక్కాచార్యుల మద్గురుఁ దలఁచి యడుగులకు నతుల్ గావింతున్.

[లింగమకుంట రామకవి.]

సీ. శ్రీవైష్ణవహితుఁడఁ జిక్కయాభట్టరు, శిష్యుఁడ— [లింగమకుంట తిమ్మకవి.]*

మఱియు రామకృష్ణకవులచేఁ గామందకము కృతి గొన్న వాఁడు కొండ్రాజు తిమ్మరాజుకొడుకగు వేంకటాద్రియు నీయాచార్యుని శిష్యుఁడే.

క. శ్రీచంద్రభట్టరచిక్కాచార్య వర్య శిష్య యతులిత శౌర్య
ప్రాప్యైశ్వర్య గుణాంత్యాచల జయులలిత ధైర్యసమేత సత్యనిధీ!

[కామందకము కృతిపతిసంబోధనము.]

---

* సులక్షణసారకర్త (లింగమకుంట తిమ్మకవి) అప్పకవికంటెఁ దర్వాతి వాఁడని కం. వీ. గారు వ్రాయుట ప్రామాదికము.

మఱియు ప్రతాపాంచితకృతిపతి, పాండురంగ మాహాత్మ్యకృతిపతి యగు విరూరి వేదాద్రిమంత్రి నేలిన ప్రభువైన పెదసంగభూపాలునకుఁ జెల్లెలి కొడుకు. శా. 1505, క్రీ 1584 స్వభానుసంవత్సరమున వేంకటరామకృష్ణకవులచే నాకొండ్రాజు తిమ్మరాజుకొడుకగు వేంకటాద్రి రామాంకితకృతి నందుకొన్నాఁడు.

మ. రమణీయంబుగ శాలివాహశకవర్షంబుల్ గతంబై సహ
స్రిమ వేనూఱును నాఱునై వెలయఁగాఁ శోభింప దీపించి రా
ర మహిం దిమ్మనృపు వేంకటాద్రివిభు పేరన్ వేడ్కఁ గామాంకిత
యము శ్రీవేంకటరామకృష్ణులు స్వభానవ్యబ్దంబునన్ సాధిగాన్.

దీనింబట్టిచూడఁగాఁ బాండురంగ మాహాత్మ్యరచనాకాలము క్రీ 1565 ఇంచుమించుగా నగునని యూహ్యమగుచున్నది. అనఁగాఁ దెనాలి రామలింగకవి యించుమించుగా క్రీ 1528 ఉద్భటచరిత్రమును, పాటి ముప్పదియేండ్లకుఁ బాండురంగమాహాత్మ్యమును రచించి యుండునని చెప్పనొప్పుచున్నది. మనకవి తమ్ముఁడగు నన్నయకవి సుదక్షిణాపరిణయరచనాకాలము కూడ నిందుకు సరివచ్చుచున్నది. మఱి పెక్కుమార్గములచేఁగూడ మన కవివర్యుని కాలమును నిర్ణయింప వచ్చునుగాని యామార్గములు కొంత క్లిష్టతరములుగానుండుటచేతను, ఇప్పుడు చెప్పిన కాలమునకే చేరువగానుండుటచేతను విడనాడినాఁడను.

కవిస్తుతులు.

నేఁ జూచినంతవఱకుఁ గవిస్తుతులలో 'రామలింగకవి'యన్న పేరే కానవచ్చినది. నడుమఁ దెచ్చిపెట్టుకొన్న రామకృష్ణనామము ప్రాచీనకాలమున బ్రఖ్యాతము కాలేదు కాఁబోలును! పాండురంగ మాహాత్మ్యప్రౌఢిమ ప్రఖ్యాతమైనతర్వాత రామకృష్ణనామముగూడ రహికెక్కినది.

ఉ. రంగుగఁ బాండురంగని తెఱంగులరంగ రచించి వేడ్కమీ
ఱంగ ఫలోక్తులన్ నృపతిఁ గ్రొంగ నొసఁగ్చు మహారంగు నింగి ము

ట్టంగ మెలఁగు శేఖరపుఁ గడంగి చెలంగు నభంగపద్యశో
లింగుని రామలింగ శశిలింగకళావిధినిన్ గణించెదన్.

[నాగ్నజితీపరిణయము—వల్లూరి నరసింహకవి.]

క. శృంగార రసాలింగిత, రంగత్కవితా వదీశరంగము హృద్యము
త్వాంగమ్ము జంగమాంగద,లింగమ్ము తెనాలి రామలింగముఁ దలఁతున్.

[పృథుచరిత్రము-సరస్వతీసోమయాజి]

పై పద్య మాతఁడు లింగధారియనిసూచనఁ జెప్పుచున్నది.

„రంగనాథుని రామలింగకవిని'' [కూర్మపురాణము, రామలింగకవి.]

„రామ, లింగకవి సోమభద్రుల లీలఁదలఁతు''

[అధ్యాత్మరామాయణము, శరభవ కవి.]

„భీమకవి రామలింగని'' [చంద్రరేఖావిలాపము, జగ్గన.]

ప్రబంధరత్నావళిలో తెనాలి రామలింగకవి కృతులు కందర్ప కేతువిలాసము, హరిలీలావిలాసము నను వానినుండి కొన్నిపద్యము లుద్ధరింపబడినవి. వానిఁగూర్చి ముందుఁ దెలుపుదును. అందును రామలింగనామమే యున్నది. మఱియు నీచాటుపద్య మున్నది—

ఉ. లింగనిషిద్ధుఁ గల్వల చెలింగని మేచకకంధరుం బ్రిరూ
లింగనిఁ సంగతాళి లవలింగని కర్దమదూషిత స్మృతా
లింగనిఁ గన్నచేలని పాలింగని నీలకచన్ విధాత్మనా
లింగని రామలింగకవి లింగనికృత్తి వసించు దిక్కులన్.

అప్పకవి మొదలగువారు మఱియుఁ బెక్కురు రామలింగకవినే పేర్కొనిరి అయినను ఆతని యల్లుఁడగు లింగమకుంట రామకవియు, మనుమఁడగు రామభద్రకవియు రామకృష్ణనామమును పేర్కొనిరి.

చతుర్వాటికామాహాత్మ్యము, ఆనందకానన మాహాత్మ్యము నను కృతులలో:—

సీ. శ్రీరామసేవాప్రసిద్ధుఁ గాశ్యపగోత్రు, శుభదకాత్యాయనసూత్రపాత్రు
లలితచారిత్రుఁ గాశీయమంత్రికవి గోవ,నకును దౌహిత్రు సత్కవిపాత్రు
తిరుమలాంబాగర్భవరవార్ధి పూర్ణేందు, ధన్యాత్ము లక్ష్మధానపుత్రు
నిజపాలకజనకనిష్ఠాగరిష్ఠ రామసచివలబ్ధ రామజనధుర్య

గీ. రామకృష్ణాఖ్యుఁ జూతాతఁ బ్రకటవిభవు, శుక్లయజురధ్యయనుఁ జేర సూరిదూచ
యానుజానిఁ దిమ్మధీనిధి కగ్రజాతు, ననఘు లింగమగుంట రామార్యు దన్ను. *

ఇట్లు అల్లుఁడగు రామకవియుఁ బూర్వోదాహృతపద్యములను మనుమఁడగు రామభద్రకవియును, రామకృష్ణనామము పేర్కొనుటకు వారు వైష్ణవమతము చెక్కువగా నభినివేశము గలవారగుట కారణము గావచ్చును. వారి వైష్ణవమతాభినివేశ మాయా గ్రంథములఁ జూడవచ్చును.

మఱికొన్నికృతులు.

తెనాలి రామలింగనికృతులు మఱిరెండు తెలియవచ్చుచున్నవి. వానిపేళ్లు కందర్పకేతువిలాసము, హరిలీలావిలాసము. ఈప్రబంధము లిప్పుడు గానరావుగాని, వానినుండి కొన్నిపద్యములు ప్రబంధరత్నావళిలో నుద్ధృతములైనవి. వానిని గ్రంథమునఁ జూడఁదగును. ఇవిగాక పాండురంగ విజయము మఱియేవో అని యీకవికృతు లున్నట్లు కొందఱు పేర్కొందురుగాని వానివిషయము నమ్మఁదగినది కాదు.

కథలు.

తెనాలి రామలింగని కథలని దక్షిణ హిందూదేశమెల్లఁ బ్రఖ్యాతికెక్కి పెక్కుగథలున్నవి. వానింగూర్చి మనమేమియుఁ జెప్పఁ జాలము. అతఁడు హాస్యచతురుఁడై యుండవచ్చును. నిజముగాఁ గొన్నికథ లాతనికి సంబంధించినవే కావచ్చును. లోకులు మఱియు ననే కాద్భుతకథ లాతనికతలకుఁ దగిలించియు నుందురు. పెక్కుగథలు కొన్ని

---

* ఆనందకానన మాహాత్మ్యములో 'నిజపాలకజనక' అనుచోట "నిజజనకాగ్రజ" అనియున్నది. దీనిచే రామకృష్ణకవి పెదతండ్రికి దత్తుఁడయ్యెనని తెలియనగును. లింగమగుంట రామకవి తెనాలి రామకృష్ణకవితమ్ముఁడని లింగమగుంటవా రెల్లరు నేటికిని జెప్పుచున్నారు. నేను లింగమగుంటవారి యల్లురగు శ్రీ కొండ వెంకటప్పయ్య పంతులుగారివల్ల తొల్త నిది విని తర్వాత లింగమగుంటలో విచారించి రామకవికృతుల సంపాదించి యందునుజూచి నేనిది తథ్యమని నమ్మితిని.

ష్ణదేవరాయల గోష్ఠిలో జరిగినవిగా వినవచ్చును. రామలింగఁడు రాయుల సమకాలమువాఁడే. కావున నవి సంభావ్యములు గావచ్చును. చాటుపద్యమణి మంజరిలో నేనాతని కథలకు సంబంధించిన చాటుధాలఁ గొన్నిటిని జేర్చినాఁడను. క్రొత్తవొక్కటి యిక్కడ చూపుచున్నాఁడను.

క. ఓయమ్మలార! మందులు, వేయేల మకారకొమ్ము విసకవిగానిన్
వా యెత్తకుండఁ జేసిన, వా యెత్తదు రామరాజువసుధేశునకున్.

అళియ రామరాయనికి వాయురోగము వచ్చెనట! అంతఃపురస్త్రీలాతనికి మందులనిప్పింప దంటాలు పడుచుండఁగా రామలింగఁ డీపద్యమును జెప్పినాఁడట. మకారకొమ్ము విసకవిగాఁ దనఁగా మూర్తికవి. అతని వాయి=నోరు, ఎత్తకుండఁ జేసినచో రామరాజులకు వాయి=వాయురోగము, తలచూపదని పద్యార్థము. మూర్తికవి విసకవిత్వప్రయోగముచే రాయలకు రోగమువచ్చెనని స్త్రీలను నమ్మించి యాతని యుద్యోగవైభవము నూడఁగొట్టించుట కెత్తిన యెత్తు గాఁబోలును!

ఇఁకఁ గవివిషయమును విడిచి ప్రస్తుతగ్రంథమును గైకొందుము. శైవారాధ్యులలో నొక్కఁడయిన యుద్భటారాధ్యుల చరిత్ర మిందు వర్ణితమయినది.

ఉద్భటుఁడు.

పాల్కురికి సోమనాథకవి రచియించిన బసవపురాణములో సప్తమాశ్వాసమున నీయుద్భటుని చరిత్రము వర్ణితమైనది. ఆకథనే మనకవి ప్రపంచించి ప్రబంధముచేసినాఁడు తెలుఁగున మల్లికార్జున పండితారాధ్యుఁడును, నన్నిచోడుఁడును నుద్భటుని స్తుతించిరి.

క. హరలీలా స్తవరచనా, స్థిరనియమమహాభక్తిఁ దనదుదేహముతోడన్
ననుచిరవిలాసమున నీ, పురమున కుద్భటుఁడు కీర్తిఁ బొందఁడె రుద్రా!

[శివతత్త్వసారము.]

క. క్రమమున నుద్భటుఁడు గవిత్వము మెఱయఁ గుమారసంభవము, పాలం
కారము, గూఢవస్తుమయ కావ్యముగా మారు(ర?)లీల, చెప్పి తారుమెప్పించెన్.
[కుమారసంభవము.]

ఈపద్యములఁబట్టి యుద్భటుఁడు మారలీల, కుమారసంభవము, అలంకారగ్రంథము (కావ్యాలంకారసంగ్రహము) రచించినాఁడని తెలియవచ్చుచున్నది. ఇందు గావ్యాలంకారసంగ్రహ మొక్కటితక్క దక్కిన వివ్వియు గానరాకున్నవి. అతని కుమారసంభవమునుండి కొందఱాలంకారికులు కొన్నిశ్లోకముల నుద్ధరించిరి. * ఉద్భటుఁడు కాశ్మీరరాజగు జయాపీడునిసభలో విద్యాపతిగా నుండెనని (క్రీ. 779 నుండి 813 వఱకు) రాజతరంగిణిలో నున్నది.

ఆంధ్రకవి శీతలి శివకవులలోఁ జేర్కొనుట యున్న కథానాయకుఁ డీతఁడే యనుటకు సాధకములుగాని యీకథలో నాగ్రంథముల స్మరణము లేకపోవుటయు, గాలము సరిపడకపోవుటయుఁ గొంత బాధకము లగుచున్నది. ఈప్రబంధమున నుద్భటుఁడు ముంజభోజునికి శైవదీక్ష నొసఁగిన గురువుగాఁ జెప్పఁబడినాఁడు. ముంజభోజుఁడు దశమశతాబ్దివాఁడు. ఉద్భటుని గ్రంథము లీభోజుని కంటెను బూర్వకాలముననే పుట్టినవి. ఈయుద్భటారాధ్యచరిత్రలో ముంజభోజుని పేరున్నను దీని కాకరమయిన బసవపురాణమున భోజుఁడనిమాత్రమే యున్నది. పలువురు భోజులున్నారు గావున యీతఁ డేకాలమువాఁ డయినను గావచ్చును. ముంజభోజుఁ డనుట రామలింగకవి స్వకల్పితముగాన యది యప్రమాణమని త్రోసివేయఁ దగును. తుది కొండవారని యిప్పు డాంధ్రదేశమునఁ బ్రఖ్యాతులుగా నున్న యారాధ్యబ్రాహ్మణుల కీయుద్భటారాధ్యుఁడు మూలపురుషు

---

* వన్నిచోదని కుమారసంభవము పీఠిక చూడుఁడు.

డని యీప్రబంధమందుఁ గలదు. ఆయుద్భటునిదగ్గఱనుండి మొద లొండవారివంశక్రమముగూడఁ గొంతగ్రంథాంతమున గానవచ్చుచున్నది. ఈవంశక్రమము పాల్కురికి సోమనాథుని గ్రంథమునఁ గానరాదు.* కర్ణాటభాషలోఁగూడ నుద్భట చరిత్రములు గలవు. సోమరాజకవి బసవాంకకవి యనువారిద్దఱు వానిని రచించిరి. పాల్కురికి సోమనాథుడు కుమారపాలఘూర్జరునిదిగాఁ జెప్పినకథనే కర్ణాటకకవులుద్భటునికథగాఁ జెప్పిరి. ఆకర్ణాటకకవులకంటె మనసోమనాథుఁడు ...ద్యుఁడు. కుమారపాలున కుద్భటదేవుఁ డని నామాంతరముగా నాయుద్భటదేవచరిత్ర పీఠికలో శ్రీశ్యామాచార్యులుగారు వ్రాసిరి. అది యెట్లో? మల్లికార్జున పండితారాధ్యుఁడు సోమనాథుఁడు, వారి నిద్దఱను పేర్వేఱుగాఁ బేర్కొనిరి. కుమారపాలుని చరిత్రమున నాతని కానామాంతర మున్నట్లు చెప్పరయిరి. పాల్కురికి సోమనకథ చొప్పున రచియింపఁబడిన యీయుద్భటారాధ్యచరిత్రమునకును, నాకర్ణాటప్రబంధములకును నేమియు సంబంధమును గానరాదు.

---

* చంద్రశేఖరగురునివఱకు నావంశక్రమమున్నది. ఈచంద్రశేఖరుఁడే దేవయమంత్రి గురుఁడగునని నేననుకొనుచున్నాను.

విజ్ఞప్తి

శ్రీమదుద్భటారాధ్యచరిత్ర మనెడియీపవిత్రగ్రంథము తెనాలి రామలింగమహాకవి రచించె నని సూచించి మున్నగువారివలన వినియుండి యీచరిత్రము మామూలపురుషునిదివ్యచారిత్రిక మగుటచే నీగ్రంథసంపాదనమునకై భగీరథప్రయత్నము లొనర్చితిని గాని «క్లేశఃఫలేనహిపునర్నవతాంవిధత్తే'' అనుకాళిదాసోక్తి ననుసరించి గ్రంథసంపాదనాయాసమునిందు వివరింపక గ్రంథమును సంపాదించి ప్రకటింపఁగలభాగ్యము కలిగినందులకుఁ గలిగిననాసంతోషము నింతయని వివరింపఁదలఁచి మనవిఁజేసికొనుచున్నవాఁడను.

ప్రప్రథమమున నీచరిత్రము నైజాంమండలమునుండి సంపాదించి నాకొసంగినవారు మన్మిత్రులును వేములపల్లిగ్రహారవాస్తవ్యులును అగు ముంగు సుబ్రహ్మణ్యశాస్త్రిగారు. వీరొసంగిన తాళపత్రగ్రంథము శిథిలావస్థనంది మతిరెండుప్రతు లుండినఁగాని వ్రాయుటకు వలనుపడనిస్థితిలోఁ బ్రత్యంతర మొసంగినవారు అస్మద్వంశమౌక్తికాయమానులును విద్వద్వరేణ్యులును తాడికొండవాస్తవ్యులునగు బ్ర॥ మండిగొండ నాగలింగశాస్త్రిగారు. ఈరెండవప్రతియందు 1, 3 ఆశ్వాసములు కొంత శిథిలమైయున్నవి. ద్వితీయాశ్వాస మసలే లేదు. ఈ 1, 2 ప్రతులసంప్రతింపుతోఁ గొఱతపడినపద్యభాగము లట్లనేయుంచి లభించినంతవఱ కున్నదున్నట్లు నొకప్రతి నెత్తి వ్రాసితిని. తదుపరి: నే నిద్దానిసంస్కరణ మెట్లు సమకూరెదునని విచారించుచున్నెడ నుభయశాస్త్రజ్ఞులును భోగేశ్వరసత్యవత్యుపాఖ్యానాదిగ్రంథరచయితలును పెదనవాస్తవ్యులునగు బ్ర॥ మల్లంపల్లి మల్లికార్జునశాస్త్రిగారు లేఖకప్రమాదముల సవరించి లుప్తభాగములఁ జాలవఱకుఁ బూరించి దయచేసిరి. అనంతరము దీనిముద్రింపించుప్రయత్నములో నే నున్నసంగతివిని సరస్వతీపత్రికాధిపతులైన మహారాజరాజశ్రీ రాజా వాసిరెడ్డి శ్రీముద్దాసదాశివేశ్వరప్రసాద్ బహదర్ జయంతిపురంరాజాగారు గురువంశమునకు మూలకందమైన నీయుద్భటారాధ్యచరిత్రము నత్యంతగౌరవభావముతోఁ దమపత్రికయందుఁ బ్రకటింప నుత్సుకులైయుండ నింతలో భాగ్యవశమున మాముక్త్యాలసంస్థానమును దర్శింపవచ్చిన సుప్రసిద్ధవిద్వత్కవివరేణ్యులును మన్మిత్రులునగు బ్ర॥ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు ఈయుద్భటచరిత్రమును జూచి తెనాలి రామలింగనికవిత్వమాటఁ గనుంగొని సంతసించి పురాతనగ్రంథములనిన సహజోత్సాహవంతులగు శాస్త్రిగారు మాప్రార్థనమువై గ్రంథపరిష్కారమున కియ్యకొని చక్కఁగఁ బరిశోధించి కవిహృదయ

మెలెంగినంతమట్టు పూరణముల సంస్కరించి మఱింతమెఱుగుపెట్టుటయెకాక పాండురంగమాహాత్మ్యాదికృతులు రచించినరామకృష్ణుఁడే రామలింగకవి యని సిద్ధాంతీకరించువిపులమైనపీఠిక వ్రాసియొసంగిరి. నా గ్రంథసంపాదనమునకుఁ దోడ్పాటుగావించిన బ్ర॥ మంజులగు సుబ్రహ్మణ్యశాస్త్రిగారికిని బ్ర॥ ముదిగొండ నాగలింగశాస్త్రిులవారికిని సంస్కరించి ప్రకటనాసక్తులై యొసఁగిన బ్ర॥ మల్లంపల్లి మల్లికార్జునశాస్త్రిగారికిని బ్ర॥ వేటూరి ప్రభాకరశాస్త్రిగారికిని కృతజ్ఞతాభివందనశతంబు లర్పించుచున్నవాఁడను.

ఈచరిత్రమును తమసరస్వతీపత్రికయందుఁ బ్రకటించి నా గ్రంథమును ముద్రింపించియొసంగిన మ॥ రా॥ రా॥ శ్రీ రాజా వాసిరెడ్డి శ్రీదుర్గాసదాశివేశ్వరప్రసాద్ బహదర్ గారు ఇతోధికసర్వైశ్వర్యవిరాజమానులై వంశాభివృద్ధి నొంది యలరుటకు నస్మదుపాస్యదైవమగు శ్రీ నారాయణమహేశ్వరతత్త్వమును బ్రార్థించుచున్నవాఁడను.

ఏమహానుభావులకడనైన నీయద్భుతారాధ్యచరిత్రము లుండి దయచేసిరేని తత్కృంగలలోపముల ద్వితీయముద్రణమున సవరించి వారికి ముద్రితపత్రుల నొసఁగి కృతార్థుఁడ నయ్యెదను.

బుధజనవిధేయుఁడు.

ముక్త్యాలం. ముదిగొండ బసవయ్యశాస్త్రి.





ఉద్భటారాధ్యచరిత్రము.



ప్రథమాశ్వాసము.



శా. … … … …
… … పాదాంభోజుఁ డధ్యాత్మవి
ద్యావిశ్రాంతుడు చంద్రశేఖరుఁడు నిత్యశ్రీయుతుం జేయు భ
ద్రావాసుం బగుమారదేవప్రభు (నిత్యశ్రీయుతుం జేయుతన్.) 1

మ. … … … …
ణమదుద్యత్ఫణరత్నదీప్తిలహరీరక్తాంగగండస్థలే
ఖ మృగాత్యంతరదత్తనూతనసుఖాంకం బంచు నంటించునా
హిమశైలాత్మజ … … … 2

ఉ. … … చూడామణికాంతి పర్వ ని
త్యాకరరత్నగైరికమహాద్యుతిఁ బొల్పగునీలశైలముం
డీకొను మేను మేటిజగతీధరధారి మరా …
… … … … 3

ఉ. అంచితపక్షపాతగతి నారయఁ గూటట గల్గి శారదా
చంచలనేత్రి హంసిక్రియఁ జాయనిజాననపద్మమందుఁ గ్రీ
డించ సుఖించుపోరి … … …
… … కంబుగ నన్నయమంత్రిదేవనిన్.

సీ. సజలవలాహకశ్యామమోహనమూర్తి, భద్రకాళిక నేత్రపర్వ మొసఁగ
వీరరసాం …, … … …
… … లంబులు, కలపూవు నమృతంపుఁగలిమిఁ బోల్పఁ
దరళదంష్ట్రాధాళధళ్యంబులును భూష,ణప్రభాంకురము లున్నతిఁ దలిర్పఁ

గీ, గాంపపీటి ... ...
... శ్రీవీర•శరభమూర్తి, ప్రోచు నూరన్నధీమణి• దేచమంత్రి. 5

చ. అమృతకరాపతంనుతల•కుండలియేటిజలంబుఁ గ్రోలి తుం
డము గొ ... ...
... ... యోగ్ర వి
భ్రమము వహించుహస్తిముఖుఁ • బ్రార్థన చేసెద నిష్టసిద్ధికిన్. 6

ఉ. అధ్వరకర్మకౌశలస•మంచిత మానసపద్మకేలితో
దుధ్వజ ... ...
... ... ణిన్
సాధ్వనుభావు మస్కరుఁ బ్రసన్న భజించెద శైలనాహ్వయున్. 7

మ. కలశాంభోనిధియందుఁబుట్టి శశికిం • గారాబుతోఁబుట్టు ..
... ...
... ... నిరతై•శ్వర్యం బవార్యంబుగా
నలఘుప్రాభవు నూరయన్నవిభు దే•చామాత్యు నిత్యోన్నతున్. 8

సీ. సింహా ... ...
... ... భోజ, సైంధవీకృత మద•స్ఫారహంసి
ప్రియసఖీకృతసుధా•శ్రియుచపాండురకీర్తి, సరసీకృతాంభోజ•జాతవ (దన)
... ...
గీ, ... ,గణిత మణిమయవీణా•వితతరుచింక్రి (?]
యా సమాశ్లిష్టపుస్తక•ప్రస్టాంబరంగ, శారదాదేవి మతిఁ గృతి•శ్వయన కొసఁగు.

శా. సంసార(రాహ్వయసింధు)పోతము జగ•త్సంబోధదీపాంకురున్
కంసారాతిపదాబ్జబంభరము సా•క్షాత్పద్మగర్భున్ బుధ
స్తుంసంబున్ శ్రుతిసంకరోద్ధళనపా•ణ్క్షీరభేదక్రియా
హంసంబున్ బరిశీలితస్మృతిరసున్ • వ్యాసున్ బ్రశంసించెదన్. 10

క. శ్రీరామాయణదుగ్ధాం,భోరాశిసుధామయూఖు • బుధవినుతగుణో(దా)
దా(ధా)రు నఘమత్తవారణ, వారణసింహుఁ బ్రస్తుతింతు • వాల్మీకిమునిన్. 11

ఉ. గ్రాంథికసన్నుతప్రతిభఁ • గాంచి రసజ్ఞత మించి యాదిమ
గ్రంథము లుగ్గడించి ఫణి•రాట్పరికల్పితశాస్త్రవీథికిన్
బంధువు లైనసత్కవులఁ • బ్రార్థన చేసెద దుష్ప్రబంధసం
బంధమహాంధకారఖర•భానుగభీరవచోమచర్చికన్. 12

వ. అని యిష్టదేవతాప్రార్థనంబును, శిష్టసత్కవికీర్తనంబును బరిఢవించి యొక్క ప్రసిద్ధప్రబంధరచనాకౌతూహలంబు మానసంబునఁ జేకొని యుండునవస రంబున. 13

సీ. మహితమూలస్థానమల్లికార్జునశిరస్స్థలచంద్రచంద్రికాంధరిమంబు
చెదలువాటీపురశ్రీరఘూద్వహభుజాస్తంభరక్షణవిధాసంభృతంబు
వేదఁడముఖతటాకోదితపద్మసౌగంధికగంధపాండిమంబు
రాజబింబాననారాజితగాంధర్వమాధురీసానురీతిధరంబు

గీ. కరటికటనిర్గళద్దాననిగమధిక, మగ్రిమూతనవృష్టిజంబాలితాళి
లాపనీపాలమందిరప్రాంగణంబు, గురుసమృద్ధులసయిదోడు కొండవీడు. 14

మ. పరఁగన్ వారిధివేష్టితాఖిలమహీభాగంబునన్ రెడ్డిభూ
వరసింహాసనమై శుభాయతనమై వర్ధిల్లుతత్పట్టణం
బురుబాహాబలసంపదం బెనుచు భద్రోద్యోగి నాదెండ్లగో
పరసాధీశుఁ డశేషబంధుకుముదప్రాలేయధామాకృతిన్. 15

సీ. భూధురంధరభావమున భోగిపతి యయ్యు, విప్రనరాసక్తిం బృత్తిఁ బొంది
వరవిక్రమప్రౌఢి నరసింహుఁ డయ్యు నెప్పుడు హిరణ్యకశిపుస్పృహఁ గాంచి
దివ్యభోగవ్యాప్తిం దేవతావిభుఁ డయ్యు, బలపోషణఖ్యాతిం బరిఢవిల్లి
ప్రచురకారుణ్యసంపద రాఘవుం డయ్యు, శివధర్మపాలనస్థితి వహించి

గీ. బాణబాణాసనస్ఫూర్తిం ద్రోణుఁ డయ్యు
నవ్యపాంచాలలక్షణోన్నతి వహించి
జలధివలయిత వసుమతీస్థలమునందుఁ
గొమరు దీపించు నాదెండ్లగోపవిభుఁడు. 16

సీ. దరహాసచంద్రికాధాళధళ్యంబులు, భుజగేంద్రకాంతాకపోలములకు
తారహారచ్ఛటాధాగధగ్యంబులు, చారణకామినీస్తనములకును
సంఫుల్లమల్లికాచాకచక్యంబులు, గంధర్వమదవతీకబరికలకు
నవచందనాలేపనైగనిగ్యంబులు, దివిషన్నితంబినీదేహములకు

గీ. ధవళధామసుధాకరడాపటీర
దరసుధావారినిధిసుధాంధఃకరీంద్ర
సాంద్రతరకాంతివిభ్రమసంగతములు
తిమ్మవిభుగోపమంత్రిసత్కీర్తిరుచులు. 17

సీ. కరవాలకాయూరి ♦ కరివధూనయనకజ్జలము హాలహాలభో♦జనము గాఁగ
పరిచరగానాంబుధా♦రాపద్మ కర్ణికాస్తంబులు వగనీర♦జములు గాఁగ
అకలంకనుతిపురా♦లికిఁ జతుష్ప్రతివీధి, సాంద్రపయఃపూర్ణ♦సరసి గాఁగ
గుణమౌక్తికములకుఁ ♦ గోవిదశ్రుతిసీమ, లకుటిలగుప్తిగో♦ష్ఠికలు గాఁగ
గీ. భూమ సప్తార్ణవీస ప్త♦కీమనోజ్ఞ. సర్వసర్వంసహాపూర్ణ♦చంద్రవదన
రాణివాసంబు గా ఖ్యాతి ♦ రాసి కెక్కె, గురుయశోహరి నాదెండ్ల♦గోపశౌరి.
సీ. అరిపురజయలక్ష్మి ♦ హరునిఁ బోలెను కాని, తగులందు విషధర♦త్వంబు వింత
సంపూర్ణతరకాంతిఁ ♦ జంద్రుఁ బోలెనె కాని, దోషాకరోన్నతి♦దొరలఁ డెందు
నిజభుజాబలరేఖ ♦ విజయుఁ బోలెను కాని, భీమోన్నతస్ఫూర్తిఁ ♦ బెరుఁగనీఁడు
గాంభీర్యమునఁ బాల♦కడలిఁ బోలెను కాని, భంగసాంగత్యంబుఁ ♦ బట్టఁ డెన్న
గీ. నఖిలదుర్మంత్రిపదసము♦ద్రిసతారుఁ
డాత్మసంకజటిశీర్షి♦హారిశౌరి
కీర్తి గంగాపవిత్రిత♦క్షితితలుండు
గుణమహస్తంత్రి నాదెండ్ల ♦ గోపమంత్రి. 19

ఉ. ఆహవశౌర్యలపరిహాసి♦తార్జునతన్ సముదీర్ణధైర్యరే
ఖాస్మృతమేరుసారత మ♦హాద్భుతుఁడై గుణార్జితేధర
త్రోహరుఁడై చెలంగునల♦గోపనమంత్రికి రాజకార్య ని
ర్వాహకుఁ డూరదేచసచి♦వప్రవరుండు దలిర్చు నుర్వరన్. 20
సీ. తన దానవిభవంబు ♦ ధనదానవద్యాప్తి,శ్రీణపరిక్రియఁ ♦ జౌక చులుప
తనవచశ్శుద్ధి శాం♦తనసపౌత్రాదులం,తటివారలకు నద్భు♦తం బొనర్ప
తనమూర్తి చూచినం♦తన మూర్ధములు వంచి, దర్పితారాతిబృం♦దములు దలఁక
తనమనస్థితి పురా♦తనమహామునినుగ్ర్య, మగుశిఁభుతత్వంబుఁ ♦ దగిలి ప్రబల
గీ. ప్రబలుఁడై యొప్పు నాదెండ్ల♦భవ్యవంశ,దీపతిమ్మప్రధానేంద్ర♦గోపసచివ
రాజ్యసంరక్షణక్రియా♦రబ్ధబుద్ధి,గోచరుం డూరయన్నయ♦దేచమంత్రి. 21
వ. ఇట్లు మహానీయమనీషిమనఃకమలదివాకరుండును, వివిధవిరోధిహృదయభీకరుం
డును, రసనాగ్రజాగ్రదశేష విద్యాసందర్భుండును, నభంగురప్రతిభాపద్మగర్భుం
డును, విశ్రుతవిశ్రాణనవిజితసముద్రుండును, విశుద్ధస్వాంతవిశ్రాంతవీరభద్రుం
డును, వనీపకకవనోల్లాసనచైత్రుండును, గౌండిన్యగోత్రుండును, సమున్నతసము
న్నతమహాభోగసంక్రందనుండును, నిబిడభుజాబలవిడంబితకుమారుండును, గృష్ణ

మాంబికాకుమారుండును, శాశ్వతైశ్వర్యప్రకాశనుండును నగునాచిప్రభాసపర
మేశ్వరుం డొక్కనాఁడు. 22

మ. కవులున్ బాఠకులున్ బ్రధానులు సుధీ... పురాణజ్ఞులున్
వివిధార్థుల్ సఖులున్ బురోహితులు సంన్యాసులున్ జోస్యులున్
ధవళాక్షుల్ గొలువంగ నిండుకొలువై దైవారుహర్మ్యంబులో
నవధానంబున నుండి శంకరకథావ్యాసక్తి భాసిల్లుచున్. 23

సీ. కౌండిన్యమునిరాజవంశమండలేశ్వరసంశ, పాథోధివసుధాంభానుమూర్తి
బాగుమ్మలేశపదపయోజద్వయీ, ధ్యానధారణసముదాత్తచిత్తు
మానితాయాతయామ(నామ)భాగిని, విపులమహాయజ్ఞవేదవేది
రామేశ్వరస్వామిరమణీయకరుణాప్తి, శివపోషితవిలసితసమగ్ర

గీ. సహజసాహిత్యమాధురీసంయుతాత్మ
లక్కమాంబకు ఘనయశోలక్ష్మి వెలయ
రామధీమణికిని బుత్త్రి రామలింగ
నామవిఖ్యాతుఁ గావ్యనిర్ణయధురీణు. 24

వ. నన్ను సబహుమానంబుగా రావించి సమున్నతాసనంబునఁ గూర్చుండ నియ
మించి కర్పూరతాంబూలంబు జాంబూనదపాత్రంబున నొసంగి తారహారాంగు
ళీయకకంకణకర్ణభూషణపట్టమాంజిష్ఠవిశిష్టవిస్తారవస్తు బహుదానపురస్సరంబుగా
ని ట్లనియె. 25

చ. విలసదయాతయామబహుళవేదవివేకపవిత్రభాషణం
కలితము లైనవాక్యములఁ గావ్యముఁ జెప్పఁగ నేర్తు వాదికా
వ్యులకవితానిగుంభనసమున్నతిఁ గాంచినవాఁడ వౌదు నీ
వలఘువచోవిలాసనుగుణాకర రామయలింగసత్కవీ. 26

మ. భవపాశత్రుటనక్షమంబు లగు నా ఫాలాక్షుగాథావలుల్
చెవులారన్ వినుచుండు నెవ్వఁ డతఁ డీక్షింపన్ మహాభాగుఁ డ
ట్లవుటన్ మామకబుద్ధి యెల్లప్పుడు దీవ్యచ్ఛైవశాస్త్రార్థసం
భవసాంద్రామృతసేవఁ దృప్తిఁ గనుచున్ భాసిల్లు నిస్తంద్రమై. 27

గీ. హరునికంటెను దద్భక్తు లధికు లనుచు, వేదవేదులు వివరింతు రెందు నెపుడుఁ
గాన తద్భక్తసత్కథాఖ్యాత మైన, భవ్యచరితంబు వినువారు ప్రాజ్ఞతములు.

క. హరభక్తులందు నుద్భట, గురుఁ డధికుఁడు తత్ప్రసిద్ధగుణమణిగణవి
స్ఫురణాభిరామమును నీ, వ రచింపుము కావ్య మొకటి వర్ణన కెక్కన్. 29

మ. అని ప్రార్థించినదేచధీమణికి నిత్యావాప్తియుం గీర్తికిన్
లసదాయుర్భాగ్యసమృద్ధియున్ జయముఁ దుల్యానూనపూర్తి నర్తిల్ల స
జ్జనతాసక్తరీతి నాంధ్రమున సాపద్ధతిన్ బల్కితిన్
వినుతశ్రీధరితోద్భటస్ఫుటకథాసంఖ్యానసత్కావ్యమున్. 30

వ. ఇమ్మహాప్రబంధమునకు మంగళాచరణంబుగాఁ గృతీశ్వరవంశావతారం బభివర్ణించెద. 31

కృతిపతివంశావతారవర్ణనము.

ఉ. ధన్యవివేకశాలి ప్రమథప్రభుపాదపయోజయుగ్మమా
ర్ధన్యమనోద్విరేఫపతి పాత్రసుచ్ఛపరిభూతపండితం
మన్యుఁడు మాన్యకీర్తినిధి మన్యువిమూఢుఁడు జైనయట్టిగాం
డిన్యమహామునీంద్రుఁడు మనీషికులాగ్రణి యొప్పు నెప్పుడున్. 32

శా. ఆవిర్భావము నొందెఁ దత్కులమునం దత్యుగ్రకీర్త్యావృత
ద్యావాపృథ్వ్యవకాశుఁ డీశపదపద్మధ్యానసంధానవి
ద్యావిశ్రాంతుఁడు సత్కృపాభరితశాంతస్వాంతుఁ డారాగ్రహా
రావాసుండు పెదన్నమంత్రిమణి సోమాంబామనోభర్త యై. 33

క. ఆజంపతులకుఁ గలిగిరి, భూజనకల్పద్రుమములు పురహరపూజా
ప్రాజ్ఞులు శైలమఁత్రియుఁ, దేజోనిధి తిప్పవిభుఁడు దేచప్రభుఁడున్. 34

క. వారలలోఁ గవిజనమం,దారుఁ డుదారుండు కీర్తిధగధగితదిశా
వారణదంతాచలుఁ డగ,ధీరుఁడు ధీరుచిరమూర్తి తిప్పన వెలయున్. 35

గీ. చెప్పఁ జిత్రంబు శ్రీయూరతిప్పమంత్రి,యర్థులకు ధారవోయుటకఖిలనదులు
వెచ్చపెట్టంగ నీక్షించి వృషభకేతుఁ,డభ్రనది నాఁచికొనియుండు నాత్మమౌళి.

చ. బిసరుహపత్రనేత్రి యగు పేరమకున్ బ్రతివాసరార్చిత
ప్రసవశిలీముఖారిపదపద్మయుగుం డగుతిప్పమంత్రికిన్
మసృణయశోవిభూషితసమస్తదిశావదనుండు నిర్జరేం
ద్రసముఁడు సంభవించె జితతామసుఁ డన్నవిభుఁడు సొంపునన్. 37

సీ. సింహికాసుతుదంష్ట్రఁ జిక్కి నొవ్వనినాఁటి,సంపూర్ణపూర్ణిమాచంద్రకాంతి
వెలుచఁ గస్తూరిఁగొండ గలఁచి యాడనినాఁటి,క్షీరవారాశిగంభీరగుణము
దారుణాశరపద్ధతిఁ దారయంటనినాఁటి,దైవతాహార్యంబు ధైర్యమహిమ
వితతకైరవకరాహతిఁ దలంకనినాఁటి,పద్మగర్భునిపత్తిభాభరంబు

గీ. సత్యభామాధిపతి చేతఁ ◆ జలన మొందె, బలిమి దేవనినాఁటికల్పద్రుమంబు
వితరణంబున దనయింట నెలయ వెలయు,నూరయన్నప్రధానకంఠీరవుండు. 38

చ. హిమగిరిధైర్యుఁ డన్నవిభుఁ డీశ్వరపెద్దిడమల్లనార్యుగా
రముకుఁ గుమారి యై రమకు ◆ నద్భుతసంపద సాటియై మనో
రమకులయోగ్యహారమయి ◆ ప్రౌఢి నహించినకృష్ణమాంబ సౌ
ఖ్యమున నరించి మించె శివుఁ ◆ డద్రిసుతన్ వరియించు కైవడిన్. 39

సీ. సర్వసర్వంసహాదుర్వారతరభార,నిర్వాహకభుజుండు ◆ పర్వతయ్య
నీలకంధరహిమానాళీకరిపుహార,కైలాసనిభకీర్తి ◆ యైలమంత్రి
శ్రీచంద్రశేఖరవాచంయమేంద్రసే,వాచారుతరబుద్ధి ◆ దేచమంత్రి
కుండలిమండలాఖండదోర్దండాసి,ఖండలాహృతవైరి ◆ కొండశౌరి
గీ. యనఁగఁ గలిగిరి సత్పుత్రు ◆ లన్నవార్యు,భార్యకృష్ణాంబకును నిత్యభాగ్యనిధికిఁ
బ్రణతభూపాలకోటీరమణిమయూఖ,రాజినీరాజితాంఘ్రినీరేజు లగుచు. 40

క. భూభాగజంభభేదను, నాభాగదిలీపతుల్యు నరవరమాన్య
శ్రీభరితు నూరపర్వతుఁ,బ్రాభవనిధిఁ బ్రస్తుతింతుఁ ◆ బటుతరఫణితిన్. 41

సీ. నిటలలోచనజటాపటలాంతరమునకు, భాగీరథీపయోభాగసార
జంభభంజనపురీకుంభివల్లభకర్ణ,సీమకు నభిరామచామరంబు
జలజాతభవసతీస్తనకుంభపాళికి, ననవద్యతరహృద్యహారయష్టి
సంపూర్ణపూర్ణిమాచంద్రబింబమునకు, విస్ఫురచ్చంద్రికావిలసనంబు
గీ. నగుచు జగముల విహరించు ◆ నమరహంబు, నిర్నిరోధవిహారమానితవిభూతి
వార్తి యూరయ్యనప్రధానోత్తమప్రి,యస్తనుస్నిగ్ధనసయశోవిశదకాంతి. 42

ఉ. యాచనకామరద్రుమ మపగ్రితరాంతరరాతిప్రక్రియా
మోచనకారణం బఖిలభూజనసంతతసత్కృపాలస
ల్లోచనపద్మపత్రుఁ డతిలోకగుణాఢ్యుఁడు నైవసుంధరన్
దేచనమంత్రి యొప్పు జగతీధరకార్ముకదత్తచిత్తుఁడై. 43

క. ఖండపరశుపదసేవా,ఖండలనందనుఁడు కీర్తిగర్భీకృతది
ఙ్మండలుఁ డూరన్నయవిభు,కొండన ధైర్యమునఁ బసిఁడికొండన వెలయున్.

వ. వారిలోన. 45

మ. ప్రణుతప్రాభవుఁ డూరదేచవిభుఁ డభ్యర్చించు హస్తాగ్రకం
కణఝంకారము లంకురింప విరులన్ ◆ గంధంబునన్ బత్తిరిన్
మణిహారంబులఁ గాంచనాక్షతల శుంభద్వర్ణపంచాక్షరిన్
బ్రణవాత్మున్ బరమప్రకాశు గిరిజాప్రాణేశు నశ్రాంతమున్. 46

షష్ఠ్యంతములు.

క. ఏతాదృశకులమణికిని, మాతాపితృభక్తియుక్తిమహిమాఢ్యునకున్
కాతరజనసురశాఖికి, వాతాశనసార్వభౌమవాగ్వైఖరికిన్. 47

క. శ్రీకరనిజగుణమణి, క్ష్మాకీర్ణపయోజసంభవాండకరండా
స్తోకాచ్ఛాదనసితపట, శ్రీకృతసత్కీర్తినిధికి ధీసన్నిధికిన్. 48

క. గీష్పతినిభమతికిని వాస్తోష్పతివిభవునకు నాత్మదోఃఖడ్గలతా
ర్చిష్పతివిపులజ్వాలా, నిష్పిడితనిఖిలవిమతనృపసచివునకున్. 49

క. అలఘుతరహారిద్రంతా, పశకశ్లోకోద్భూతగంధవాహాభరప్ర
జ్వలితచటులప్రతాపానలునకు ననసమాన (ప్రైర్య)నయధుర్యునకున్. 50

క. శ్రీచంద్రశేఖరామ్నాయ, వాచంయమచంద్రపాదవనరుహసేవా
శ్రీచతురాత్మునకున్నయ, దేవామాత్యునకు సత్యధీనిత్యునకున్. 51

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా నాయొనర్పంబూనినయీమహాప్రబంధంబునకుం
గథాక్రమం బెట్టిదనిన. 52

కథాప్రారంభము.

ఉ. గణ్యవసుంధకప్రముఖకాననకోటులయందు పర్వసై
గుణ్యనివారణక్షమమహత్కుంతితపైభవశోభితంబు ప
త్పుణ్యఫలాదికారణము భూనుతిపాత్రము నైననైమిశా
రణ్యము (తేజరిల్లు) మునిరాజనికేతనభాసమానమై. 53

సీ. అచలనుతాభక్తి కర్పించి మతికాని, మృగములు లేఁబూరి మేయ వచట
అసమలోచనునకు నర్పించి మతికాని, యళులు క్రొవ్విరితేనె లాన వచట
అంధకధ్వంసికి నర్పించి మతికాని, కోయిల లిగురాకుఁ గొఱుక వచట
అంగజారాతికి నర్పించి మతికాని, చిలుకలు పండ్లు భుజింప వచట

గీ. తక్కఁగల జంతువులు శంభుఁ దలఁచికాని
యుచితవర్తనములఁ గోరియుండ వచట
పవనములు వేయుఁ గలయంత వానికైన
నాయరణ్యంబుఁ గొనియాడ నలవి యగునె. 54

మ. హరిణంబుల్ బులి వెంట సింగ మొగి సయ్యాటంబు లాడున్ గిరిన్
బురినీడన్ ఫణిడింభజాలముల నిల్వం గేకి చిట్టెల్కలం
గరుణన్ బిల్లులజాలముల్ పెనుచుఁ గాకంబుల్ నిశావేళ ఘూ
కరమ్యూకంబులపొంతఁ గన్మొగుచుచున్ గాంక్షించి తద్భూములన్. 55

గీ. తడిసి తెముత్తంబు శేషాద్రి శాపనూతి
దిగ్గియలచేయపలను (బూరుగయ లలందు)
కాలమునఁ బల్కుచును నదిమయంబకం యజావు
పేర, యటంచును జలపక్షి యెల్లరోయపల. 56

ఉ. సామగుణంబుఁ గొల్చుఁ బికశాబకపంక్తులు శైవధర్మముల్
పేర్మి నుపన్యసించు శుకబృందము లీశ్వరయోగశాస్త్రముల్
కోమలరీతి శారికలు గూడి పఠించు వినోదలీలలన్
గామవిరోధిఁ గాడు నధికంబుగ ముచ్చట భృంగపోతముల్. 57

ఉ. పూచినకొమ్ములం దొరయఁగుప్పపాడిఁ జెల్వగుమావులం దగన్
గాచినమావులన్ శుకనికాయసమప్రభ మించుజావులన్
వాచవియైనఁ బంచజనవాంఛలు తీర్చునవంట్లపొత్రులన్
జూచి ముదంబునన్ నిలువఁజూతురు తద్వననీథి దేవతల్. 58

ఉ. నాలుగువేదముల్ గడచనంగఁ బఠించి సమస్తశాస్త్రముల్
మూలము ముట్టఁగాఁ దెలిసి మోహముఖాహితులం జయించి పం
శీలితశైవధర్మగతిచేఁ దనరారుచు నద్భుతస్థితిన్
గాలముఁ ద్రోచియుండుదురు కశ్యపతపోనిధు లవ్వనంబునన్. 59

క. ద్వాదశవార్షిక మగుకర్మ, వాదరమునఁ జేయుచున్నయవసాన్ములసం
పాదితపుణ్యఫలము ద్వైతైనికఘటన నూతుఁ డట కేతెంచెన్. 60

క. ఏతెంచిననూతుం గని, యాతాపసముఖ్యు లెల్ల సకనికి వినయా
పేతమతి నుక్తవిధిచే, నాతిథ్యముచేసి రప్పు డధికప్రీతిన్. 61

సీ. అంతట నర్హాసనాసీనుఁ డైయున్న, నూతు సద్వినయసమేతుఁ జూచి
యప్పుణ్యకుశలంబు నడిగి యాయన దమ్మ, నడిగినఁ దమసేమ మర్థిఁ జెప్పి
యుచితభాషణముల నొక్కింతవడి కాల, యాపనం బొనరించి యనఘచరిత
యఖిలపురాణరహస్యంబు గరతలామలకమై యుండు నీమదికి నెపుడు
గీ. శైవధర్మసదాచారసరణి మిగుల, వినఁ బ్రియం బగుఁ జెప్పవే విశదఫణితి
ననుచుఁ దన్నట్లు ప్రార్థించి యడుగు శౌన, కాదిమౌనుల కిట్లను నతఁడు ప్రీతి.

చ. అనఘవిచారులార! వినుఁ డాగమతత్త్వమునందు మీరెఱుం
గనియది లేదు నన్నుఁ ద్రిజగద్వినుతోదయుఁ జేయఁగాఁ దలం
చినపని కాదె యే నొకటి చెప్పఁగ నిందు మటంచు నిట్లు మీ
యునికి భవత్కృతాగరిమ నొందితిఁ జెందితి భాగ్యసంపదన్. 63

ఉ. వాలుక లెన్నవచ్చు నుడుసంఘము లెన్నఁగవచ్చు భూరజో
జాలము లెన్నవచ్చు నతిచంచలవార్ధివికీర్ణశీకరా
మాలిక లెన్నవచ్చు బుధమండలకీర్తితటాన్యపుంబు తా
ఫాలశశాంకశేఖరునిభవ్యచరిత్రము లెన్నవచ్చునే? 64

ఉ. అంబరగాంగసిద్ధికిఁ బ్రియాసముఁ బొందఁగ నేల సంధ్యయా
ర్ధం గడు ముంపుచున్నబహుభిన్నపథంబులఁ బోవ నేల భ
క్తిం గనఁజాల   ను బ్రస్తుతి సేయుచుండినన్
పంగెటిజున్న గాదె హిమధామకిరీటుఁడు భక్తకోటికిన్. 65

ఉ. ఆకులఁ గందమూలముల నంబుఫలంబులఁ గాయగాయలం
జేకొని ప్రాణరక్షణముఁ జేసి మహాటవిలోనఁ దీవ్రని
ష్ఠాకలనన్ శరీరము కృశంబుగ నుండిన ముక్తి గల్గునే
ప్రాకటమైనభక్తిఁ బురభంజనుఁ బూజ యొనర్పకుండినన్. 66

సీ. మొక్కు నెవ్వాఁ డష్టమూర్తికి నలవోక, బాఁ డాతఁ డమరులప్రణతి యందుఁ
జల్లు నెవ్వాఁడు ధూర్జటిమీఁదఁ బుడిసెడు,జలము లాతఁడు సుధాజలధిఁ దేలు
నుతియించు నెవ్వాఁడు శితికంఠు నేకవారం బాతఁ డలవచోరమణి నేలు
నిలుపు నెవ్వాఁ డీశు నిమిషమాత్రము మనంబున నాతఁ డామీఁద శివపదంబుఁ దెలియఁ
గీ. గాన మొక్కఁగ నభిషిక్తుఁగా నొనర్ప,నుతి నేయంగఁ దవిలి భావింప నెందుఁ
బగిన దేవాదిదేవుఁ డాతండు సూవె, భుక్తిముక్తు లపేక్షించుభక్తులకును. 67

ఉ. వాసన లేనిపూవు రసవత్వన లేనికవిత్వరేఖ య
భ్యాసము లేనివిద్య జలజాప్తుఁడు లేనిదినంబు చంద్రికో
ల్లాసము లేనిరాత్రి కమలస్థితి లేనికొలంకు చూవె కై
లాసనివాసు నాత్మలఁ దలంపనిమూఢులజన్మ మారయన్. 68

గీ. చూడఁదగదే వివేకించి సుజనులకును, జందిరేఖావతంసునిచరణయుగళి
యొంటచక్కనిదో రమాకాంతుఁడంత,వాఁడు నందును పనకన్ను వైచె మున్ను.

గీ. శైవు లగువారు చెప్పినజాడయందు, నడవ నేరదు మూఢులగడుసుబుద్ధి
వానపై వానగురిసిన నాననొక్కొ, సహజకాఠిన్య ముడిగి పాషాణకులము. 70

సీ. శివపదాంభోరుహప్రణమలోదకపాన,సిద్ధి నాలుకచవిఁ జెలఁగదేని
శంభుదాసాంఘ్రైకసంస్పర్శనంబున, నెమ్మేను పులకల నిలువదేని
శ్రీఘనానవచ్చరివ్యలింగమూర్తి, కన్నులారఁగఁ జూడఁ గలుగదేని
దర్పకధ్వంసిదాసదనిష్ఠపూజ్యలు,శాపపై నాసిక దవ్వలదేని

గీ. కాలకంథరుసత్కథాకర్ణనంబు, కర్ణపుటవిధి వందంద కదియ దేని
వానిజన్మంబు జన్మమే వాని బ్రతుకు, బ్రతుకె పరదూషుఁడగువాఁడు పశువు దెలియ.

క. శివలింగపర్శనంబును, శివపూజాసంభవంబు శివసద్గుణసం
శ్రవణంబును మానవులకు, భవనీరధిపటలఘటులపవమానంబుల్. 73

సీ. ఏవేల్పుపదముల కిందిరావల్లభుఁ, డలకమ్మ పూజనావారిజాత
మేవేల్పుకటిసీమ కభ్రద్విపనాయకు, బలితంపుఁ జర్మంబు పట్టుచేల
మేవేల్పుమేనున కిక్షుబాణాసను, గరువంపుఁబెన్మేను కమ్మబూది
యేవేల్పుపెంజాయ నేపారుజడలకు, విధికపాలశ్రేణి విరులబంతి

గీ. యట్టిభువనాధినాథున కాదిదేవు, నకును మానసపుత్త్రుఁడై ప్రకటమహిమ
వెలయు నుద్భటగురుమూర్తి గలఁ డొకండు, సకలభవపాశలుంఠకచతురబుద్ధి.

గీ. అతులధర్మప్రకరదీపాంచనుండు, నిఖిలశైవాగమజ్ఞానసఖునినీషుఁ
డాశ్రితేప్సితదానదక్షద్రుమంబు, నసమయోద్భటుచరిత నెయ్యమున వినుఁడు. 74

వ. మహాత్ములారా! ఇది మీ యడిగినప్రశ్నంబునకు సదుత్తరంబై యుండు నీచరిత్రంబు భవలతాలవిత్రంబు, నిశ్శ్రేయసక్షేత్రంబును నై వెలయు నని యక్కథ యందు కథాకథనోన్ముఖుండై మహర్షుల కిట్లనియె. 75

చ. విలసదుదారనాగకులవిశ్రుత మాశ్రితసర్వమంగళం
బలఘుగణేశ్వరంబు హరిడంబరసంకలితంబు నై మహో
జ్జ్వలము మృగాంకశేఖరము సాంద్రసితద్యుతిభాసురంబునై
పొలుపు వహించు తారగిరి భూతపతిం దనభర్తఁ బోలుచున్. 76

ఉ. వాలికకన్నులన్ బలుచపట్టువచన్నులఁ దీయమోవులన్
నీలపురంగులం దగడ చేర్చినకొప్పులు నిందుచందురుం
బోలినముద్దుమోములును బుత్తడిబొమ్మల గెల్చుపూని కిం
జాలినమేనులన్ గలుగుసాధ్యసుమధ్యలు పొల్తు రగ్గిరిన్. 77

చ. సమములు గానిపాదములజాడలు వామపదంబుచొప్పునం
దమరినక్రొత్తలత్తుకలయంకములుం గలుగన్ నగేంద్రకూ
టములఁ బ్రియాంగనం గని కదంక నుతింతురు సిద్ధదంపతుల్
ప్రమథవిభుండు శాంకరియుఁ బాయక యొక్కటి యున్నచందముల్. 78

ఉ. కిన్నరకామినుల్ పసిఁడికిన్నెర లంది యభిన్నరీతులన్
భిన్నవిపాటిఁ గూర్చి జగతీధరకార్ముకపాణిఁ బాడఁగా

మిన్నక యాలకింపుచు నమేయగతిం బులకించియున్నరే
ఖ స్సగ మొప్ప వజ్రకలికాకలితాఖిలసానుభాగ మై. 79

సీ. చిగురుజొంపంబుల నిగుడినకెంజాయ, రుచిరజటాచ్ఛటారోచి గాఁగ
కలయంగఁ గప్పినకమ్రపుష్పాడిదుమ్ము, పొలుపొందుభసితంపుఁబూఁత గాఁగ
సోలుచుఁ బూఁదేనెఁ గ్రోలురోలంబబాలిక లంచితాక్షమాలికలు గాఁగ
తలచుకొమ్మలవెంటఁ దగిలి ప్రాఁకినవల్లులత లహిభూషణతతులు గాఁగ
గీ. ఇనుక చల్లిన రాలక పవరుడాలు, నాకు దళసరిహస్తిచర్మాంబరముగ
నలరి సాక్షాత్కరించినవారునిఁ బోలె,పొదుకొనియుండునక్కొండఁబాదపములు.

సీ. పరయోగశక్తి శంకరు మనఃపద్మంబుపై జేర్చి మోదించుపాశుపతులు
వాసనమారాధనాయత్తులై సందడిగా విహారము సల్పు దేశముఖ్య
లఖిలదర్శనములయందు నిందుధరుండె, పరతత్త్వ మని చూచువరమునులు
నిటలలోచనునితోఁ గ్రీడసల్పుజయాంకంబు, లమరఁ బాడుచు నాడుప్రమథవరులు
గీ. పాషండంబులు గెల్చి ప్రాభవము చాల్చి, భవునిసారూప్యమున నుండుభక్తజనులు
గలిగి జగదేకకల్యాణకరవిభూతి,లక్షణంబుల మించుఁ గైలాసశిఖరి. 81

చ. సుపర్ణగణమాల్యకావలులు కుంజరవక్త్రుఁడు భృంగియుఁ జా మహా
మహిమయుతుండు నందియు సమంచితభక్తిసమృద్ధిఁ గొల్వ న
య్యహివలయుండు శంభుఁడు హిమాద్రిసుతారమణుండు తద్గిరిఁ జా
కాన శ్రీకాశికాపురిఁ గాపురీశయ, సార్వభౌముండు నుతియింపఁ జాలఁ డధప!
సీ. కేర్చుకెంజడముడి బిగించి నడుసు, జాహ్నవీసలిలము జాలువార
అతిప్రకాశ త్రనబాలకంబు నాఁదాలి, గంతమాలికఁ జంద్రికల నటింప
భుజగేంద్రహారంబుఁ గనకకేయుర కీకఁ, బృహలన కటిపీఠిఁ బెనఁగొనంగ
తోరంపుఁ గటిసీమ గునికిరి పనిగింపి, గలుప మోలికిఁ దెప్పెమనంగ
గీ, అన్నపూర్ణామహాదేవి యంగనిల్చి, పెంపుఁ జనుదేఁ బ్రమథులు వెలుఁగుపడఁగ
విశ్వనాథుండు శివకరంబు వెలసినద్ది, కాశి శ్రీనగరఁ జేరి కాంచుఁ డ్రేసు. 77
మ. అదె గంగాజలరేఖ యల్లదె శశాంకగ్రావము ఘాలాంచమ
ల్లదె కాల్లోలమహోరనల్లి యదె భద్రాసనస్తగ్ర
సపలంకాగదిపేష మల్లదె మహాశాక్తిప్రతాపూర్ణ
బదె యంచుల్ మంగలంచు (గెచ్చట మృగం డా) చిహ్నాదేశంబునన్. 78
సీ. పక్షీకగండైన పక్షీకరముఁ బట్టు, మృగమైనఁ గెంగేల మృగముఁ బట్టు
శార్దూలపతియైన శార్దూలపటిఁ జీఱుఁ, గరియైనఁ గరితోలుఁ గట్టి మీఱు
... ...నె మోచు, నెట్టైన వెన్నాయయెద్దుఁ బూన్చు
బోయవాఁడైనను బోయవానిరాడు, నటుడైన గానించు నవినపీడు
గీ, మనుకయైనను విధిఁ గొట్టుఁ బనుకడల్ల, నెముకయైనను మెడఁదాల్చు నెముకనేసు
(గాశికాపురిఁ బ్రవహిం)చుగగనగంగ, నీటఁ దోఁగినమాత్రనె నృపవరేణ్య! 79
మ. కకుబంతంబులవెంట గాసిసమునకై కాలీచవో సారెసా
రెకుఁ గష్టాశఁ జరింపుమన్ ఫలముఁ దూలింపన్ బ్రథాయాసమై
... ... పరిగళద్విజ్ఞానమై తూలి కా
శికిఁ బోఁగాననివారిజన్మములు వీక్షింపన్ మృతిప్రాయముల్. 80
మ. సుతు లంచున్ సతు లంచు గాంచనము లంచున్ దేవు లంచున్ బురో
హితు లంచున్ బో ... ...
సత్యమంచు మది నమ్మి మూఢుఁడు దురాశాపాశబద్ధాత్ముఁడై
శితికంఠున్ భజియింప లేఁ డహహా! కాశీపుణ్యక్షేత్రంబునన్. 81

సీ. పవమానపుఁబొదరింట బాలహంసముపోలె, జడముడి శశిరేఖ సడలుకొనఁగ
(నాకాశమండలి) నంగారకుఁడువోలె, నిటలపట్టిక నగ్నినేత్ర మమర
వలుదశంఖములోనఁ బొలుచుఏలకువోలెఁ, గంధగమున మచ్చ గానుపింప
అమృతాంబురాశి నీరానుమేఘముపోలె, నెమ్మేనఁ గరిచర్మ మెమ్మె మీఱ
గీ, వలనుమిగిలినభాగ్యదేవతయపోలె, (విశాలాక్షి చెంగటఁ జెలువుమిగులఁ
గాశికాపురిఁ బట్టంబు గట్టుకొన్న, విశ్వపతిఁ గొల్వ సౌఖ్యంబు శాశ్వతంబు
క. ప్రియము మేనుచ్ఛాయా, ప్రియకు విద్యున్నికాయధంగుర మరయన్
గాయము కాశికిఁ బోవుట, న్యాయము దేహులకు ధరణినాయక! వింటే!. 85
సీ. పంచేంద్రియస్ఫూర్తి పాయబట్టినఁ గాని, చిత్తంబు నిల్కడ హత్తుకొనదు
చిత్తంబునిలుకడ హత్తియుండినఁగాని, బుధసంగమునకు బుద్ధి చొరదు
బుధసంగమంబునఁ బ్రొద్దుఁ ద్రోచినఁగాని, విధ్యుక్తమార్గంబు వినఁగఁబడదు
విధ్యుక్తమార్గప్రవేశమైనఁ గాని, సత్త్వగుణంబు నిశ్చలము గాదు
గీ, సత్త్వగుణమునఁగాని ధూర్జటియను దైవ, మనువిబోధంబు సమకూడ దందుఁగాని
యొందుదన ముక్తి గనుపట్టదుర్విఁ దేలు, నగరికడ నీఁగుమాత్రనె తగులు ముక్తి.
సీ. కన్నులారఁగఁ గాశిఁ గననివానిజన్మంబు, సలిలంబులేని కాసారమట్లు
కాశి పేరఁ బ్రియంబు గలుగకుండినవాని, భావంబు దలపోయఁ బాడుకొంప
కలమ తీర్థము కాశికకుఁ దుల్యమనువాని, కెందుఁ బ్రాయశ్చిత్త మింతలేదు
కాశికాపురముఁ బ్రాఁక గడచియుండొకచోటి, కేఁగునెవ్వఁడు భాగ్యహీనుఁడతఁడు
గీ, యాగములు వేయు చేయంగ నైనఫలము, కోటిగోదానముల నొసగూడుఫలము
పెక్కునాళ్లిండ్లునిలుపుటఁ జేయుఫలము, కాశినొకపూఁట వసియింపఁగలుగు నధిప.
క. గోసతిగమనునిపురి గంగాపగలోఁ గ్రుంకువెట్టునతిపుణ్యులకున్
జాపత్రయం బుడిగి యొక, తాపము బాలమున నెపుడుఁ దగులకయుండున్. 86
సీ. అభ్రిగంగాప్రవాహంబు లెన్నియొ కాని, (తలనరియింతు) రందఱును నదులు
పదినూఱుపడగలపాము లెన్నియొ కాని, యందఱు నురగేంద్రహారయుతులు
డాలొందుచంద్రఖండంబు లెన్నియొకాని, యందఱు ధరియింతు (రమృతకరుని
(విషరాశి.) బుట్టినవిషము లెన్నియొకాని, యందఱు హాలాహలాంకగళులు
గీ, గిరినగజకైత్య లెందఱో కాని యంద, అతులకరిచర్మపటధారు లైనవారు
కర్మబంధంబు ... , (గాలు కొనకుండ నిద్రింపఁజాలుఘనులు. 87
సీ. ప్రతిదినంబును మదభ్రాంతుఁడై సింధువు, పానంబు సేయనీ వైసిమాలి
యోరంతప్రొద్దు నోరుముపక కొండెంబు, పలుకనీ లేనివి గల్పి గూర్చి)

... రహింపఁగయే నిత్యకృత్యంబు, గానుండనీ క్రూరకర్మపరత
కాయికంబుగ సదాకాలంబు హేమంబు, లాగించనీ దొంగభాగుతోడ
గీ, కవయనీ రౌతింగియుఁ ... గానివావి, తోడుకనీ ... ...
గగనగంగాతరంగశీకరము సోఁకఁ, బావనుండగుఁ గాశిలోఁ బంచజనుఁడు. 88

క. ఇలఁగలతీర్థము లాడినఁ, గలుగను హరరూపలబ్ధి గాశికలోనన్
నెల గంగ నాడ నొడల, నెల(ప్రూఁపధరించు నరుఁడు నిక్కము) వింటే. 89

ఉ. పుట్టవు సర్వసౌఖ్యములపుట్టినయిల్లని పుట్టకుండ రా
దట్టివివేకికైన నది యెట్లనినన్ పమపూర్వకర్మముల్
తిట్టలు జన్మహేతువులు తీరదు వానిజయింపఁ గర్మఖం
... ... (డింపఁగ వచ్చును గాశి కేఁగినన్. 90

ఉ. లోకముఁ నూటికైన యొకనిఁ గొల్చి తదీరితవాక్యపద్ధతిన్
జేకొని యూడిగంపుఁబని సేయుచుఁ (బాయము సత్తుగా మఱిం
గై ... ... కుసుమీకృతశి ...
... ... 91

[ఇచ్చట మూఁడునాల్గుపద్యములు లోపించినవి]

గీ. ... ...
... ... , దొంటిభవమునఁ బుణ్యంబుఁ దొడికినాడు. 95

సీ. ఆనందవనమున కరిగెద నని తలంచినఁ దీర్థములకెల్లఁ జనినయట్లు
వారాణసికిఁ బోయినచ్చెద నని పల్క, సకలాగమంబులు (చదివినట్లు)
(ఇదె కాశిపురికిఁ) జేరెదనంచు నొకపదం, బిడ భూమి వలగొనఁ దొడఁగి నట్లు
అవిముక్త మిదె యదె యని డాయఁ జనెనేని, చిరపాపములకడ చేరినట్లు
ఆ, ఆమహాశ్మశానభూమి ... ... నేని తేటతెల్ల
గాఁగ ముక్తికాంతఁ గలయుంగఁ జూచుట, యనుచుఁ జాటిచెప్పు మునికులంబు.

ఉ. చాఁచఁడటే పదాంబుజము చక్కఁగఁ గాశికి నేఁగుత్రోవకున్
దోఁచఁడటే నిలింప ... ... పాపముల్
గ్రిఁచఁడటే వివేకశిఖికాఁక... ...చె మానవుండు తం
పీఁచము లెత్తకుండుదుర పేర్చినకిన్కఁ గృతాంతకింకరుల్. 97

ఉ. ఆడుదు రెండుతీర్థముల నాడినఁ బాపము ... ...
... ... జను ల్పదము లాడినకాలమునందె బుద్ధిఁబో
నాడక కాశి కేఁగి యమరాపగలోపలఁ జల్లఁగా జలం

బాడుట పుట్టువుల్ విరుగనాడుట ముక్తిని బెండ్లియాడుటల్. 98

స్రగ్ధర. ... ... స్థిత)మణికళికోద్దీప్తసంపూర్ణకర్ణిం
శుచిశేపశ్రీవిలాసస్ఫురితపదసరోజాంచు ఖండేందుజూటుం
డవధానం బొప్ప గంగాంబుప్రహృతకలుషపాణికిం గాశిలోనన్
జెవి నోంకారాక్షరంబున్ సురుకరణిఁ బ్రోగ జేర్చుఁ బ్రాణాంతవేళన్. 99

సీ. పడపుకాలమువోలెఁ బ్లిగర్భంబున, వణఁగియుండినవిగ్రహంబు వాయ
జననంబుఁ గాంచి యజ్ఞానంబుచేసైన, స్తన్యపానాది ...
ఒదిగి గార్హస్థ్యమై యుక్తిని సేవింపఁ బ్రాప్తమైనమహాసంకటంబు వాయ
ఘనవయోవశమునఁ గన్నుగానక త్రిమ్మరంగ సంభవిల్లినగట్టు వాయు

గీ. ఆమయంబులచేసైన యాలఁతి వాయు, కర్మపాశంబు చుట్టనకట్టు వాయ
చేసి కన్నుల కతిథిగాఁ జేయవలయు,ఘనములోచనుతలపూవు నభ్రగంగ. 100

చ. జ్వరము వయోనగాహమున వరలు మానఁగ నేర దందు రి
ద్ధరపయి వైద్యులెల్ల వసుధాతలనాయక! కాశిలోన నం
బరతటినీజలస్ఫురణఁ బాపమహోజ్జ్వరమాయఁ గొప్ప శ్రీ
కరహరదైవ్యపుంగవశ్రీకాశియమోఘమహాజనౌషధంబనన్. 101

సీ. మెట్టనీ ధరయెట్టు మెట్టుచుండినవాఁడు, మృడునిపట్టణవీథి మెట్టఁడేని
ఆడనీ శ్రాద్ధంబు లాడుచుండినవాఁడు, యభ్రధునీసానిఁ దీర్థమాడఁడేని
చూడనీ యఖిలంబుఁ జూడుచుండినవాఁడు, గాశిస్థితులఁ జూడఁగలుగఁడేని
కొలువనీ వేల్పులఁ గొలుచుచుండినవాఁడు గోరాజవాహనుఁ గొలువఁడేని

గీ. చదువనీ వేదములు నాల్గు చదువుకున్న,వాఁడు శివకథ చదువనివాఁడయేని
వేయు చెప్పంగనేల వృత్రిక్షితీంద్ర! కాశికేఁగినఁ గాని మోక్షంబు లేదు. 102

ఉ. తేనియఁ బోన్నయూపమయి దేహమువోలినయాజవంజవ
శ్రీలఘుభోగసిద్ధిఁ బడి చిక్కినఁ జిక్కు మహాపదంబుధిం
గూలి నరుండు గాక యొనగూడినభక్తిని గాశి కేఁగినన్
గాలముఁ ద్రోచి కాలకరికిఁ గాదని)కాలను బొమ్మగట్టఁడే. 103

క. ధాత్రీశ! వినుము కాశీ,క్షేత్రంబునఁ జక్రమైన జీవం బతి త
న్మిత్రేందుచక్రరథము వి,చిత్రంబుగ నెక్కియుండుఁ జెన్నెసలారన్. 104

సీ. తక్కినయెడఁ దత్త్వ......నోజ్జ్వలు... ... మందబుద్ధిఁ బోలఁ
డొకచోట యోగియై యుండినవాఁ డిందు,భోగియై చరియించుపురుషుఁ బోలఁ
డన్యస్థలమున సధ్యయనతత్పరుఁడైన, వాఁ డిందుఁ జమపరివానిఁ బోలఁ

డెం ... ...ను)దారుc, డిందు లోభముc బూనుహీనుc బోలc

గీ, డఖిలతీర్థంబు లాడినయట్టిమేటి, బోలc డిందులయస్నానశీలు లైన
ననుచు సంతోషమూనలై యనిసి చూచి, నడ... ... ...కి. 105

సీ. అమితపవిత్ర క్షేత్రకమణంబు గమనంబు, మంత్రింబు లాడినమాట లరయ
నాహారము లెల్ల నిర్మలాన్నపానాదులు, దేరాగ్రసంస్కారంబు భోగమహిమ
అఖిలస్థ ఁ డనియాడు వర ... ...(సకలతీర్థ)స్నానంబు జలకమాట
వస్తుపరంపరాత్మజ్ఞానము చాలియె క్షమి, సచ్ఛాస్త్రములకన్న జాడ వినుట

గీ, జీవ పరమాత్మసంపర్కసిద్ధి యైన, చౌక్య నిద్రావిహారంబు సోమధయని
మూర్ఖసంవీక్షణము బంధమోక్షణంబు, కాశిc గాcపురముననున్న శాస్త్రజ్ఞులకైన.

మ. ధరణీవల్లభ! భక్తితో డ నవిముక్తక్షేత్రమున్ జేరను
త్తమపుణ్యాత్ములు ముక్తిc గౌరు నటయేచిత్రంబు ము న్నొక్కభూ
సురపుత్రుండు (మచూలసుండు...)శూన్యుండు దురాత్ముcసం
చరణోపద్రవుడు గాcచె నందు మృతుcడై రంభుస్వయానోన్నతిన్. 107

మ. అనిన న్నేత్రసరోజపత్రములలో నానందబాష్పంబు లన్
దనుసీమన్ బులకాంకురచ్ఛటలు ... ...
ప్ప నరేంద్రుండు మునీంద్రుc బల్కె విను మోహవ్యాత్మ! నీవిట్లు చె
ప్పినయానcదవసత్క్రియ నకతన్ క్షేపించితిన్ బాపమున్. 108

గీ. పుత్రసంపత్తి లేc గాశిx సారలు నాపుc, గలిగె c గా ...
గాజు బుoస సవీక్షి cc గడcగువాని, కరయ నవపద్మరాగంబు దొరకు నాcగ.

క. వినcబడి మెc గాశిమహిమయు, నని ముఖగంగాపయోభవాధిక్యము శం
భురికి(...)ను బువి;)ములుc, గనుcగొంటిన్ బ్రిసుకcగంటిc గౌండిన్యమునీ!

వ మీర లిప్పుడు చెప్పినమదాలసుండనువాcడెవ్వం డెద్దేశంబువాc డేపురంబునకు
గాcపురంబుండుc దిగ్దుశ్చరితుcం బుత్రుండుcగాc గాంచిన తండ్రియుc దల్లి
యు నెవ్వ రేమి నెపంబున వాcడు కులాచారదూరుం డయ్యెc గడపట నెట్లు
కాశిలోన మేను దొఱcగి గంగాధరుకారుణ్యంబునc గృతార్థుcడయ్యె నీయర్థం
బుc జేటతెల్లంబు సేసి నన్నుc గృతార్థుc జేయవే యనుడుc దపోధనాగ్రణి
యశోధనాగ్రణిం గూర్చి కూర్చినసెయ్యంబున ని ట్లనియె. 111

మ. ఇలకుం గుంతలపుష్పదామమన శ్రీ నింపారి సొంపొందుకుం
తలదేశంబున రత్నగర్భపురికిన్ నాథుండు గంభీరని
శ్చలతేజోనిధి చంద్రకేతుc డవనీక్షాఘాముకేతుcడు త

మ్మలచుట్టంబగువేల్పువంగడమునన్ బుట్టెన్ మహీవల్లభా! 112

ఉ. ఆదిమశిల్లి మంచమలయల్లుఁ బయోరుహనాభభల్లుఁ గా
కోదరరాజకుండలసముజ్జ్వలగల్లు భజించి మించునా
భూదయితావతంసమణిపాలిల మహీసురుఁ డొక్కఁ డొప్ప వి
ద్యాదివిషద్గురుండు మహిమాఢ్యుఁడు ధీనిధినామధేయుఁడై. 113

సీ. చతురాగమంబులు సకలశాస్త్రంబులు, నామూలచూడ మూనట్లు తెలిసి
భక్తిసంపదయు నాసక్తియుఁ గ్గలిన, శిష్యుల కవియెల్లఁ జెప్ప నేర్చి
యరయ జ్యోతిష్టోమ మాదిగాఁ గలసత్త్రతంతువు లన్నియుఁ దగ నొనర్చి
వేదాంతవిద్యావివేకం ... ...కులసోమయాజులుగఁ జేసి

గీ, తగినవారికి దానంబు దా నొసర్చి, సత్క్రతుగ్రహాశక్తిపై వేడ్క గలిగి
బ్రాహ్మణాకృతిఁ జూపట్టుబ్రహ్మవోలె, నతని ధీనిధి ధీనిధిగ్గా తలిర్చె. 114

చ. (వ్రతములు చేసి) పెక్కు లుపవాసములన్ మఱిపెక్కు లుప్పిఁడుల్
ధృతి నొనరించి కూర్మిఁ బరదేసులఁ దల్లియపోలెఁ బ్రోచి మా
నితగతి నింటివయ్యముల నేలకుఁ దెచ్చి కుమారుఁ గాంచెఁ ద
త్సతి... ... నగుచాము పతివ్రత సంతసంబునన్. 115

ఆ. అవనినాథ! భూసురాగ్రిణి తనపుత్త్రికుని మదాలసాఖ్యఁ గూర్చెఁ బ్రీతి
నతిమదాలసాత్మ్యఁ దగు నీతఁ దని మీఁదఁ, దలఁపు జనులకెల్లఁ దెలుపు (రీతి.)

క. ... ...చ్చుబాలకు, నొకపూఁటనె పెంచుచుండె నుర్వీసురధీ
తకురంగనేత్ర శభకి, త్రిగుణభక్తి మోహదీపిత యగచున్. 117

వ. ఇట్లు దనదిన ప్రవర్ధమానుం డగు సూనునకు వి ... దజ్జనకుం డన్నప్రా
శనచౌలోపనయనాదికృత్యంబులు యథాశాస్త్రంబును యథాకాలంబును నగున
ట్లుగఁ బరికల్పితంబులు సేయించి వేదాదికంబులగు విద్యావిశేషంబులఁ బాండి
త్యంబు ... థుఁడగు ధరామరకుమారి సుకుమారాంగిఁ జంద్రవద
నం జంద్రకళ యనుదానిం బెండ్లియొనర్చి సంతసిల్లుచుఁ దామరతంపరలగు సంప
ద్విలాసంబునం బెంపువహించి కతిపయసంవత్స ... ... మ్మహీబృందారక
నందనుండు. 118

సీ. కన్నుకన్నున మౌక్తికంబు లద్దాలించుఁ, జెలకుసింగిణి చేతఁ జెప్పకున్నఁ
ద్రొక్కనిచోటులు త్రొక్కుచు మిన్నఁదు, కెక్కలుగల తేజి నెక్కకున్న
... ... దిక్కులుప్పుప్వఁగట్టించు, నలుఁగులు పొదిలోన నిలుపకున్న
మిసమిసమనుగండమీను టెక్కెముతోడఁ, జిగురెల్లి నీడలఁ దగులకున్న

గీ. మానినీమానినీజనమానహరణ, ... సౌభాగ్యశంబరారి
యనఁగఁ జూపట్టె భూమిదేవాత్మజుండు, నాలుగించుల నవయౌవనంబునందు.

చ. చతురామ్నాయవిహారముల్ మఱచె శాస్త్రక్రీడ చాలించె మా
నితపౌరాణికవాక్యసంశ్రవణమున్ నిర్ఘాతముం జేసె శ్రీ
నుతవాత్స్యాయనకూచిమారమతముల్ చూచెన్ గులాచారసం
గతికిన్ దూరముచేసె నెమ్మనము దుష్కర్ముండు పాఱుం డొగిన్. 120

సీ. నెఱనెండ్రుకలు దువ్వి నిలువుకొప్పు ఘటించి, కుసుమదామము మీఁదఁ గుస్తరించి
నుదుట గంధపుఁజుక్క నూల్కొల్పి నీలాల, పోగంట్లు చెవిదోయిఁ బొందుపఱిచి
తరలమై బంగారుతాయెత్తుగలముత్తె, ములపేరు పేరురంబున ధరించి
కటిఁ దాళిగోణాము కడచుంగుదరఁజీర, ఘట్టుదట్టీ దిండుగట్టి వడుమ

గీ. కేల డాఁపలిచిటికెనవ్రేలియందు, వలఁతిపగడాలయుంగర మునువుకొలిపి
గారసంగీనికలికిసింగార మొదవ, నాగజంబుగఁ జరియించు నతఁడు మఱియు.

ఉ. బోఁడికెమూఁపుపైఁ గరము పొందఁగఁజేసి కరంబుమ్రోయునం
బాడిగ లోలి మెట్టె కరపద్మము క్రొవ్విరిచెండు మాటికిన్
వేడుకబారమీటుచు నవీననఖాంకవిలాసలక్ష్మితోఁ
గూడినమేను పమ్మకొనఁ గ్రుమ్మరుచుండు నతండు వీథులన్. 122

శా. క్రాలుంగన్నులనిక్క.క్రొమ్మెఱుఁగుబింకంబుల్ దువాళింప నీ
లాలోలాలకకాంతి తుమ్మెదలఛాయం జాయనం బూర్ణిమా
ప్రాలేయాంశునిఁ బోలుమోము.........వారులం
గేలింబెట్టుమదేభగామినులతోఁ గ్రీడించువాఁ డిమ్ములన్. 123

గీ. జూద మన్నను మదియందుఁ బాదుకొల్పుఁ, బరధనం బన్న నపహరింపంగఁ గోరు
నజ్జముఖి ... ందజేయు, బ్రహ్మవిద్యావిదూరుఁడై బ్రాహ్మణుండు. 124

గీ. గమియఁబూచినతంగేటికరణి సకల, భూషణాంచితగాత్రియై పాఱుపుమిగులు
చంద్రికలఁ గూడి సంసారవ......డతఁడు దుర్బుద్ధి యగుట. 125

సీ. మూసినముత్తెంబు లౌసరోజాక్షులఁ, గలికికటారికత్తెలుగఁ జేసి
కలలోనఁ బరపూరుషులపొం దెఱుంగని, సతులపాతివ్రత్యసరణిఁ జెఱచి
గరివోనివయసున ... ...రుకంబు గట్టిపెట్టి
తల్లి కూఁతురు మఱఁదలు నాక చిట్టంటు, వలల నందఱి కొక్కవావి చూపి

గీ. అర్థ్య లెఱిఁగిన గాసంగు రసక విధిని, షేనములయందుఁ గలిగినబోధ మెడలి
లజ్జచ ... ..., పరమకాముకముఖ్యుఁడు ధరణిసురుఁడు.

సీ. కానక కన్నసంతానంబు గావున, నాఁ గా దనఁగ నోడు నంబ తనయు
పలదని వారింపఁ జల మెక్కు నను శంకఁ, దా నెఱుంగనియట్ల తండ్రి యుండు
... ... యుఁగాన, నిల్లాలు పతిచేఁత కెదుర వెఱచు
రెక్కడిపే ...మితని దిద్దుద మంచుఁ, గోరి మిత్రులు బుద్ధిఁ గూర్ప రతని
గీ, బంధువు లీవలి నిర్బంధపఱుప మనకు, నేమికారణ మని చెప్ప రింత యుత్తి
అన్నిశావుల ...,(నంతకం)తకుఁ బరచయ్యె నవనిసురుఁడు. 127

ఉ. అల్లది మేలదయ్యె మఱి యల్లది కానుక యుంపె నాకు నే
నొల్లను దానివిత్తమును నొక్కటి మాపటినివ్వ వీటిలో
మెల్లన పోవఁ గంటి న ... న్నఁ దాఁ
బల్లిదుఁడై చరించుఁ జెనుపాఱుఁడు మన్మథగోచరాత్ముఁడై. 128

సీ. పాటచరించినవీటివిటులయాల్కలు దీర్చుఁ, బోరించుఁ దమలోన వారసకల
పఱమాఱుఁ గోడిపుంజాల(ను బోరాడించు), గామశాస్త్రప్రసంగములు చేయు
నడిగించు మగనాండ్రనష్టంబు వెడచల్లి, కలవారిగృహములు గన్నపెట్టి
సాముసేయుమ బోటుచందంబు గనుకొర్క, కలికిబాగులు మీఱి నిలుపు ...
గీ, సంధ్యవార్పఁడు వేల్వఁడు చర్చసేయఁ, డాగమంబులఁ దీక్షంబులాడఁ డుచిత
తిథుల నుపవాస ముండఁడు తీర్పకాయ చందములు దక్క భూసురనందనుండు.

క. ఈచందంబునఁ బరిచై, నీచుం తిం దిరుగుచతని నిఖిలజనంబుల్
ఛీ ఛీ! యనఁ దొడఁగిరి యహహ,హా! చెడ నీ యశము కామియగు మూషునకున్.

ఉ భక్ష్యుఁడు తద్గురుండు నృపాలగృహంబున మాన్యుఁడై నుధీ
సేవ్యగతిం దలిర్చుటఁ బ్రసిద్ధుఁడు కావున "బ్రాహ్మణో వహం
తవ్య,, యటన్న నీతియు నకొంబరయి చెల్లుట నద్దురాత్ముఁ బా
పవ్యవసాయుఁ జంపుటకుఁ బౌరులు లోగుదు రేమిసేసినన్. 131

సీ. తగవు గాదని చెప్పెఁ దల్లి సద్బుద్ధులు, హేతుదృష్టాంతంబు లేర్పరించి
ధర్మశాస్త్రములయంతర్మర్మములు దెల్పి, పలదని వారించెఁ బెలుచఁ దండ్రి
కులమును వాసియుఁ గలవాఁడ వేలన్న, యని చేరి బోధించి రనుఁగుసఖులు
"సరివారు నవ్వఁ ద్రిమ్మరి వేటి కయ్యోయు, చాలింపు,, మనిరి సజ్జనులు పెద్ద
గీ, లెట్లు తగువారు సన్మార్గ మెద్దియైన
పరముగఁ, దేటపఱిచిన వినఁ డతండు
హెచ్చి మూఁడవపురుషార్థమే యిహంబుఁ
బరము నీఁజాలునది గాఁగఁ బదిలపఱిచి. 132

గీ. పిన్నవయసునఁ గడుఁ బెంచి పెరుఁగనిచ్చి, పంపలేరైరి సుతు వాలువర్గమైన
తల్లిదండ్రులు మెలఁకైనతని బెట్టు, వంపఁబడుఁగాక హెచ్చిన వంపనగునె.

ఉ. ఆరయఁ బాలవంటికుల మాఱడిఁ బోవఁగనిచ్చి వీటిలో
నారజమై చరించు పసున్నామరనందనుఁ డిట్టివారు నె
వ్వారును జీరికిం గొనక ... ... ళుల్కఁగా
నీసన్మూర్తిఁ జూచి రతిసింహ్యుఁడు వీఁడని యేవగింపుచున్. 134

క. కోమలసుదసఁ గలుగుమచ్చిక, విడిచిరి తలిదండ్రులు లాత్మ వినుగుచు నేలా
విడువక యట్టు దినంగా, దొ ... ... సఁగు నరేంద్రా! 135

వ. ఇవ్విధంబున మదాలసుం డగుమదాలసుండు దన్నుం గానుకైనం గొననివార లగుటఁ జుట్టంబులఁ బుట్టినవారలఁ బరిత్యజించి దేశాంతరంబు వోవం జిం...136

ఉ. ఒక్కటఁ బిక్కటిల్లి యిరు లో యత్నో యనునడ్కరేయిఁ బెం
పెక్కినతెంపునం బురి మహేశ్వరధామముఁ జొచ్చి విస్ఫుర
దుర్లక్ష్యమనీయరత్నములతోఁ టి భూనక్షు విభూషణావలుల్
వె ... ... పోలరిబ్లైట్టై నెట్టునన్. 137

క. కాఁగాదు దేవధన మని, లోఁగక లాగించి యడవిలో తెరువ్రునఁ గా
రేఁగులుఁ దంగేల్లుగ నత్యఁ, డేఁగెం దనచొప్పు పౌరు లెఱుఁగకయుండన్. 138

చ. మునుకొని జన్మభూమి ... ... మలోఁ
గనియెను బాల్యమగ్రజుఁడు కాంచననిర్మితకేళిశైలమున్
దినకరచుంబికేతుమణిదీప్తివిశాలముఁ బూర్ణచంద్రిమో
పనిమయయోగ్యయౌవతసవీనముఖాబ్జముఁ గన్య(కుబ్జమున్.) 139

ఉ. ... ... వస్తువులఁ బుట్టినయిల్లగునమ్మహాపురం
బారయ నూత్నమార్గమున నల్లన చొచ్చి ధనాఢ్యు నొక్కచే
హారు వశంబుసేసికొని యాతనిచేతికి సొమ్ము దాఁపఁగాఁ
జేరకయిచ్చి సాత్త్వికులచిహ్నములతో 140

ఉ. మానితలీల సజ్జనునిమాడ్కి మహీసురుఁ డప్పురంబులో
మానవపంక్తితోఁ గలసి మచ్చికయై తలలోనివాల్కయై
ధీనిధి యాతఁడే యనఁగఁ దేఁకువఁ దేజము గాంచియుండెఁ బెం
పూనఁగఁ గొన్నివాసరము ... ... తటన్. 141

క. పాఱఁబడినపిదప మరునకు, లోఁబడియుం డిందు వారలోలాక్షులకుం
దాఁ బసిఁడిఁ బంపు విప్రుఁడు, తోఁ బుట్టినపుట్టెగుణము తొలఁగునె యఘిపా!

వ. అక్కాలంబున. 143

సీ. కానక కన్నసంతానంబు గావున, నాఁ గా దనఁగ నోడు నంబ తేనయు
వలదని వారింపఁ జాల మెక్కు నను శంకఁ, దా నెఱుంగనియట్ల యుండిరి యయుండు
... ... యుఁగాన, నిల్లాలు పతిచేఁత కెదుర వెంచు
యొక్కఁడిపే ...మితని దిద్దుద మంచుఁ, గోరి మిత్రులు బుద్ధిఁ గూర్ప రతని
గీ, బంధువు లీవ్వి నిర్బంధపఱుప మనకు, నేమికారణ మని చెప్ప రింత యొత్తి
అన్నిదావుల ...,(గంతకం)తకుఁ బరచయ్యో నవనిసురుఁడు. 127

ఉ. అల్లది మేలదయ్యో మఱి యల్లది కానుక యుంసె నాకు నే
నొల్లను దానివిత్తమును నొక్కటి మాపటినిన్న వీటిలో
మెల్లన పోవఁ గంటి న ... న్నఁ దాఁ
బ్రిల్లదుఁడై చరించుఁ జెఱుపాఱుఁడు మన్మథగోచరాత్ముఁడై. 128

సీ. పాటవరించినవీటివిటులయాల్కలు దీర్చఁ, బోరించుఁ దమలోన వారసఖల
పలుమాఱుఁ గోడిపుంజాల(ను బోరాడిఁచు),గామశాస్త్రప్రసంగములు చేయు
నడిగించు మగవాండ్రి నట్టంబు వెదచల్లి, కలవారిగృహములు గన్నవెట్టు
సాము సేయును బోటుచందంబు గనుకోర్క, కలికిబాగులు మీఱ నిలుపు ...
గీ, సంధ్యవార్చఁడు వేల్వఁడు చర్చసేయఁ, డాగమంబులఁ దీర్థంబులాడఁ డుచిత
తిథుల నుపవాస ముండఁడు తిప్పకాయ.చందములు దక్క భూసురనందనుండు.

క. ఈచందంబునఁ బరిషై, నీచగతిం దిరుగునతని నిఖిలజనంబుల్
ఛీ ఛీ! యనఁ దొడఁగిరి యహహా! చెడ దీ యశము కామియగు మూఢునకున్.

ఉ భవ్యుఁడు తగ్గురుఁడు వసాపాలగృహంబున మాన్యుఁడై సుధీ
సేవ్యగతిం దలిర్చుటఁ బ్రసిద్ధుఁడు కావున "బ్రాహ్మణో సహం
తవ్య" యటన్న నీతియు సరంబగు చెల్లుట నద్దురాత్ముఁ బా
పవ్యవసాయుఁ జంపుటకుఁ బౌరులు లోఁగుదు రేమి సేసినన్. 131

సీ. తగవు గాదని చెప్పెఁ దల్లి సద్బుద్ధులు, హేతుదృష్టాంతంబు లేర్పరించి
ధర్మశాస్త్రములయంతర్మర్మములు దెల్పి, వలదని వారించెఁ బెలుచఁ దండ్రి
కులమును వాసియుఁ గలవాఁడ వేలన్న, యని చేరి బోధించి రనుఁగుసఖులు
"సరివారు నవ్వఁ ద్రిమ్మరి వేటి కయ్యోను, చాలింపు" మనిరి సజ్జనులు పెద్ద
గీ, లిట్లు తగువారు సన్మార్గ మెద్దియైన
నుపరముగఁ దేటపఱిచిన వినఁ డతండు
హెచ్చి మూఁడవపురుషార్థమే యిహంబుఁ
బరము నీఁజాలునది గాఁగఁ బదిలపఱిచి. 132

గీ. పిన్నవయసునఁ గడుఁ బెంచి పెరుఁగనిచ్చి, వంపలేరైరి నుగు వాలువర్గమైన
తల్లిదండ్రులు మొలకైనతలని జెట్టు, వంపఁబడుఁగాక పెంచ్చిన వంపనగునె.

ఉ. ఆరయఁ బాలవంటికుల మాఱడిఁ బోవఁగనిచ్చి వీటిలో
నారజమై చరించు ఘనుగామరనందనుఁ డిట్టివారు నె
వ్వారును జీరికిం గొనక ... ... జాల్కఁగా
నీసప్తిఁ జూచి రతిరింప్సుఁడు వీఁడని యేవగింపుచున్. 134

క. కొమరుఁడనఁ గలుగుమచ్చిక, విడిచిరి తలిదండ్రులు లాత్మ విసుగుచు జేలా
విడువక యట్లు దినంగా, ద ... ... సఁగు నరేంద్రా! 135

వ. ఇవ్విధంబున మదాలసుం డగుమదాలసుండు దన్నుం గానునకైనం గొననివార
లగుటఁ జుట్టంబులఁ బుట్టినవారలఁ బరిత్యజించి దేశాంతరంబు వోవం జిం...136

ఉ. ఒక్కటఁ జిక్కఁబెల్లి యిరు లో యన నో యనునడ్కి రేయిఁ బెం
పెక్కినతెంపునం బురి మహేశ్వరగర్వముఁ జొచ్చి విస్ఫుర
దుక్కమనీయరత్నములతోటి ఘనస్థవిభూషణావలుల్
వె ... ... పోలిబైట నెట్టనన్. 137

క. కాఁగాదు దేవధన మని, లోఁగక లాగించి యడవిలో తెరువునఁ గా
రేఁగులుఁ దంగేట్లుగ నత్కఁ, డేఁగెం దనచొప్ప పొరు లెఱుఁగకయుండన్. 138

చ. మనుకొని జన్మభూమి, ... మలోఁ
గనియెను బార్హస్మత్రబున్రుఁడు కాంచనవిర్మితకేలిశైలముల్
దినకరచుంబికేతుమణిదీప్తివిశాలముఁ బూర్ణచంద్రమో
వినిమయయోగ్యయౌవతనవీనముఖాబ్జముఁ గన్య(కుబ్జముల్.) 139

ఉ. ... ... వస్తువులఁబుట్టినయిల్లు గునమ్మహాపురం
బారయ గూఢమార్గమున నల్లన చొచ్చి ధనాఢ్యు నొక్కనే
హారు వశంబుసేసికొని యాతనిచేతికి సొమ్ము దాఁపఁగాఁ
జేరికయిచ్చి సాత్త్వికులచిహ్నముతో 140

ఉ. మానితలీల సజ్జనునిమాడ్కి మహీసురుఁ డప్పురంబులో
మానవపంక్తితోఁ గలసి మచ్చికయై తలలోనివాల్కయై
ధీనిధి యాతఁడే యనఁగఁ దేఁకువఁ దేజము గాంచియుండెఁ బెం
పూనఁగఁ గొన్నివాసరము ... ... తటన్. 141

క. పాఁబడినపిదప మరునకు, లోఁబడియుం డిందు వారలోలాక్షులకుం
దాఁ బసిఁడిఁ బంపు విప్రుఁడు, తోఁ బుట్టినపుట్టిగుణము తొలఁగునె యధిపా!

వ. అక్కాలంబున. 143

చ. (అనుపమమైనయా)వ్యాగమునం దొకసానికి బిడ్డయై విహా
హానరుచిరాంగి రెండుఁదిగ్మైనసమంబుల ముద్దులాడి క్రొ
న్ననవిలుకానిరాజ్యమభినవ్యసమృద్ధిఁ బట్టఁగొమ్మునై
కనకలతావిధా ... ... చెన్నుపహించె భూవరా. 1·44

మ. చదివెం గామకళారహస్యములు శిక్షం గాంచె వీణాదులన్
బదిలంబయ్యె సమస్తనాట్యకలనాపాండిత్యహేలన్ మదిన్
గదియించెన్ గరువంబు జాణతనమున్ గాంభీర్యమున్ సిగ్గనన్
బొపలెన్ బాలిక కేళికాజితమరుత్పూర్ణాంచుబింబాస్యయై.

సీ. పానికులంబులోనఁ గలసానులకెల్ల నవావతంసమై 145
మానిని మాననీయగుణమండన కొండిక ప్రాయమొప్పఁగా
పానలఁ దేవనట్టి సురశాస్త్రిముపోలె విటాలి జాలిం
దే నెతిఁగెన్ విలాసరసదేవతయై తగ నాఁడునాఁటికిన్. 146

శా. ఆకాంతామణి యిట్లు కాముకకటాక్షానందనిర్వాహక
శ్రీకిం గూర్చినవిం(మ)శాఁబరగి రాజీవాక్షుఁడం దాను లిం
గాకారంబున నొప్పు తన్నగరరక్ష్యావాను నాగేశ్వరా
ఖ్యాకున్ శంభు భజింప నేఁగె నొకనాఁ డర్యాత్మలీలాగతిన్. 147

సీ. కుసుమగర్భంబైన కొప్పునెత్తావుల,సొబగు దిక్కులఁ జర్వ చోడుముట్టఁ
జపలకటాక్షవీక్షణవిభ్రమంబులు, కొమ్మెక్కుంగులతోఁ గుస్తరింప
మొలకచన్నులమీఁద మొలకలెత్తినకాంతి, వలిపపయ్యెదఁ బైఁడి వలువ సేయ
అడుగుఁదమ్ముల తేటజెడఁగు మార్గమునకుఁ, గొప్పగలత్తుకతాయ హత్తుకొలువ

గీ, కలికిపలుకులఁ దేనియ లొలుక నలసగతులు రాయంచనడపులఁ గలిసుటింప
పాణిసంయుక్తదర్పకబాణ మనఁగ, నాతి వేంచేసె శితికంఠునగరి కప్పుడు.148

మ. చరణాంభోరుహహంసకధ్వని నిరాశస్వాంతులం ... జే
యు రతిం బోలినమూర్తి విశ్వజనతాహ్లాదంబు హత్తింప న
...గుణీరత్నము ... ... డి యంతం దిక్కులం గెల్చి శం
...రవిశ్వేషి సముద్రశక్తిని యొప్పున్ గన్మగం జేరెనాన్. 149

... కనత్కనకకుంభ సంగతము చాయముక్తావళీ
పినద్ధమణితోరణా(... ...)తం
బనింపమిమత్యనుపమానవాద్యంబు నా
మనోజహరుధామ మమ్మహిళ చేరె హేలాగతిన్. 150

క. మెలఁకువ మెఱుఁగులు మాపులఁ, గలువలు పలుకులను వజ్రికళికలు
... ... ను నెలకొన, నలికుంతల యంతఁ గాంచె నళినదళాక్షున్. 151

శా. జ్యోతీరూపము దివ్యలింగము త్రయీచూడామణిన్ లోకవి
ఖ్యాతున్ బాలిక నీలకంఠు సరోజాస్యల్ వయస్యల్ ...
ప్రీతిన్ గన్నులు మోడ్చుచున్ విలసచ్ఛ్రీ యొప్ప నాదేవునై
గీతంబుల్ సొబగొందఁ బాడె గనము గ్లౌలోల్లసత్తానంబులన్. 152

చ. కలమృదులస్వరంబుగల కంజదళాక్షులఁ గూడి పాడున
క్కలికి యొ ... ... ధియము మెచ్చె నాత్మలో
శిలలు గరంగఁ దర్వులను జేసెనొఁ బల్లవలక్ష్మి భ్రాంతిమం
తులఁ గలబొమ్మలం గరము దూఁగొనె జీవిత మద్భుతంబుగన్. 153

ఉ. ఆసమయంబునం ... ...మదాలసుండు లీ
లాసఖులైనవారు కడలన్ బరిహాసకథాప్రసంగవి
న్యాసము చూప వచ్చి జలజాననపాట మనంబు గంజిలన్
జేసినఁ బోక నిల్చె గుడిచేరువఁ గేలికురంగశాబమై. 154

చ. నిలిచి (యొకింతసేపు గమనీమణిఁ గాంచి) ముదంబు విస్మయం
బలమి మనంబుతోఁ బెనఁగ నంగమునం బులకాంకురచ్ఛటల్
నెలకొనఁ దోన ఘర్మమును నిండఁగ నవ్యములైన చేష్టితం
బుల సపదించి చిత్రకృతమూర్తియు నాఁ గనుపట్టె నెట్టనన్. 155

శా. (కామాంధుం డయి) విప్రసూనుఁడు మహోత్కంఠాతిరేకంబుతో
రామారత్నము పాటవెంబడిని సంరంభంబుతోఁ జంద్రభృ
ద్ధామం బప్పుడు సొచ్చి కాంచె నచటన్ దారుణ్యలక్ష్మీలతా
రామంబున్ నళినాక్షిఁ బ్రేక్షణసుధారాశిన్ రసావల్లభా! 156

ఉ. తారలలోని చంద్రికళ తమ్ములలోని మరాళి మల్లికా
వారములోని గంధఫలి వట్రువముత్తెపుఁజేరులోని వి
స్ఫారమణిశ(లాక...)యాలలోపల మన్ననకన్నియన్
గోరి నుతించె భూసురుఁడు గొబ్బునఁ జిత్తము తత్తఱింపఁగన్. 157

క. పానికుమారిక యగున,మ్మానినిఁ బ్రియమాని నిశితమన్మథశరముల్
మైనాట నాటఁ జూచె మ,హానందరసాబ్ధి నోలలాడుచు నతఁడున్. 158

సీ. చీఁకటిగొనఁబోలు చికురవల్లరులతోఁ, గనుపట్టుచిమ్మచీఁకటులు వొదవ
జడనుగాఁబోలు నుజ్జ్వలచాఱువదనేందు,మండలామృతపూరమగ్న మగుచు

ఇఱుకునఁ బడఁబోలు మెఱుఁగారు పాలిండ్ల,దోయిసందు కరంబు మీఱఁబాతి
అమరఁగఁ జేరఁగఁబోలు నత్యంతగంభీర,నాభిసరస్సీమ నాడఁజొచ్చి

గీ, ఉరువింబంబు వలగొన నరుగఁబోలు
మెట్టిక్కి జారంగఁబోలు నూరువుల వెంటఁ
బరుగఁగా సేరదయ్యె భూసురకుమారు
మాడ్కి రోలనాఁగ చెలువంబు చూచినపుడు. 159

మత్తకోకిలము. అంగనింతయు నింపుసొంపున నంతకాహితుఁ గొల్చి...
సంతసంబునఁ గూడి తోడివిశాలనేత్రలు దాను ది
గ్గంతి యానము మించుయానము గల్గి యింటికి నేఁగ వి
భ్రాంతి వెంటనెపట్టి ధీనిధి పట్టి యిట్లను భూవరా. 160

ఉ. ఎవ్వతెయొక్కొ యీజలజనేత్రణ దీనికి నామ మెద్దియో
ఏ వ్వని పుణ్య(వైభవమొ) యివ్వనితామణిఁ గూడఁగల్గుటన్
శాశ్వతకాంతిబాణఁ బడి పోవఁడె నా కిజగత్ప్రభుండైనఁ దై
నిర్విశేషంబున క్రొవ్విసితేందుసుచుల్ గరువంబు చూపినన్. 161

చ. స్మరశరవిభ్రమంబు నవచంద్రికళావిభవంబుఁ బువ్వవ
ల్లరిఁ గలతేట బంగరుసలాక విశేషము క్రొవ్వెమ్మెలుంగువి
స్ఫురణము నిర్ముగాక్షి యయి పొల్చెసలారెడుఁ గాకయున్న నీ
కరణి నుదేభగామినులఁ గంటిమె యెచ్చటనైన వింటిమే. 162

క. అనుచున్ మోహాంబుధి,మునుఁగుచు మదనుఁ డేయుబాణములఁ దూలుచు నొ
చ్చినవిప్రుఁ జూచి తప్పక, దనియెన్ బనభానవేని యనువాఁ డంతన్. 163

ఉ. సానిది గాన యీ(సికచసారసలో)చన పొంద దుర్లభం
బైనది గా(దు)దెంతపని యన్నియుఁ జక్కనసేయువాఁడ లోఁ
బూనుము ధైర్య మిప్పటి యెడఁ బ్రొద్దిక నేఁటికిఁ బోయి నింటికిన్
బో నయమేమి సట్టడతెఁ బొందఁగనేటికి విప్రనందనా! 164

చ. అని పరిభావవేసి వసుధామరనందను నొక్కరీతిచే
మనము మగిడ్చి చంద్రధరుమందిరమున్ వెడలించి యింటికిన్
జను మని యీయుడం బలికి చయ్యనఁ దాను యథేచ్ఛ నేఁగునం
త నవని దేవుఁడుఁ ... మదిం దలంపుచున్. 165

గీ. ఉచితకృత్యంబులన్నియు మజ్జగించి, మృదులశీతలశయ్యపై మేను వైచి
ప్రబలమన్మథశిఖాగ్ని దహ్యమాన,మానసుం డయి పలుకు నిమ్మాడ్కి నధిప! 166

ఉ. పాటలగంధి నీకులుకు పాట నదేటికి వింటి విన్న న
ప్పాట మదీయధైర్యగుణపాటవ మేల ఘటించె నింక ని

ప్పాటఁ బ్రసూనబాణశిఖిఁ బ్రాణము నిల్పఁగ నెట్లు నేర్తు హా
త్పాటవ మేది తూలుటయ పాటిలుఁగాక యనేకభంగులన్. 167

గీ. జలజలోచన యానాఁడు చంద్రనిశిత, బహుళకరాఘాతములచేత బ్రదుకు గలిగె
నేని యర్థంబు లీరాని విచ్చిగ్గైనఁ, బొందు గొనుకొందునె స్మరవిందనయన. 168

సీ. సకియెల్లఁ జూడంగఁ గుదియించి కొనకొంగు, పట్టి కన్నులఁ (ముద్దు వెట్టనైతి)
(వారి నిలువ)రించి యిచ్చకం బొనరించి, యించుక మాట లాడించనైతి
చెలికత్తియలవైనఁ బిలిచి మీ యేలినాఁడు, తెలఁ గొట్టిరో యని తెలియనైతి
మందయానముతోడ మరలి యింటికిఁ బోవ, దిగ(దిగ వెంబడిఁ డ)గులనైతి

గీ. అకట యప్పుడు వాలెప్పి హస్తగతని, ధాన మూరక పోనాడి మానసమున
వగచుచుండినఁ గార్యంబు వచ్చునేల, యసమశరతూపులకు సగమైతిఁ గాక!

చ. మతిఁ బరభావవేది కడుమచ్చికవాఁడని నమ్మి మోసపో
యితి నతఁ డాప్తుఁడేని నను నేటికి నేఁటికి నింటి కేఁగు మీ
వెతవెత నానుమంచు నను వీడ్కొని తాఁ దనయంటె నేఁగెఁ బె
ల్లితరులబుద్ధిలోనఁ జరియించుచవిమూఢున కేటి సౌఖ్యముల్. 170

క. తెచ్చినవిత్తము వృథగాఁ, బుచ్చక యామ్రచ్చికంటిపొందికఁ గదురన్
వెచ్చపడ వారవనితలు, వచ్చుటయే యరుదె యెట్టివానికి నైనన్. 171

ఉ. అంచితలీల నొయ్యఁ గళలంటి మనం బలరించి నేర్పుతోఁ
బంచశరాహవంబునకుఁ బైకొనఁజేయుఁడుఁ బొక్కి కించిదా
కుంచితనేత్రకోణ యగుచు గుబ్బచనుంగవ నాయురంబుఁ బొం
దించి సుఖించునొక్క సుదతీతిలకం బొకనాఁడు వేడుకన్. 172

ఉ. ఏనొకవేళ గాఢరతి నేర్పుల లోపల డస్సి దూలినన్
మానితమాతృపల్లవసమానగుణాధరసంభవామృతం
బానఁగ నిచ్చుచుం గలయు నప్పది యాయెన్ మది నూలుకొల్పిన
మ్మానవతీలలామఁ దగుమచ్చిక నెన్నఁడు గారవించెదన్. 173

సీ. కొప్పొత్తనీలపురంగు గొదవచేసి చెలంగు, కమనీయకుటిలాలకములతోడ
సంపూర్ణశశితేటనాడుఁ జా యనుమాట, మొలపించు నిద్దంపుమోముతోడ
హేమకుంభవిభూతియెమ్మె డించినరీతి, తోడికొనవచన్నుదోయితోడ
చిగురుటాకులమేలు చిన్నబుచ్చఁగఁజాలు, మోహనంబగు చిన్నిమోవితోడ

గీ. పులినతలవిభ్రమము పూన్కి గెలుచునున్కి
డాలు దళుకొత్తు జఘనమండలముతోడ

వలనుమిగిలినభాగ్యదేవతయపోలె
మెలఁగుకలకంఠి యెన్నఁడు గలుగునొక్కొ! 174

సీ. వకుళపున్నాగచంపకపాటలాపనీ,యుహావాటికలఁ గలవిహరణంబు
కలహంసకులపక్షచలితవీచీఘటా,కుల సరోవరముల జలకమాట
అన్యూనవిస్యందమోహనచంద్రికాధార,మానితహర్మ్యంబులోనియునికి
కమలరాగోపలఘటితనూతనకేళి,శైలకూటములపై వ్రాలుకడఁక

గీ, విరులు సొమ్ములు పూఁత లంబరము లమిత
భక్ష్యభోజ్యాదు లోనరిన పనుల నెల్ల
నింపు సమకొల్పు తనపల్పునింపువడనఁ
గలసి వర్తింపలేకున్న నిలువ సున్న. 175

ఉ. అనసమయంబునందుఁ గమలాప్తుఁడు లోచనగోచరాత్ముఁడై
వననిధినాథుదిక్కునకు వ్రాలె సమస్తదిశాంతరంబులన్
గనకము పూసినట్లెరుపుఁ గానఁగవచ్చెఁ దదంతరక్తమున్
వనరుహలక్ష్మి పైఁగవనంబులకుం జనె)తోడుతోడుతన్. 176

సీ. ఈషద్వికుంచితాపేక్షపత్రిసరోజ,జనరనిష్యందపుష్పంధయంబు
సపదుద్రిసంన్యస్తనిర్భరవక్షగ,స్పష్టకోలాహలాక్లిష్టదిశము
భావితాగాఁతపర్తితమల్లమల్లికా, ... వాటికంబు
చక్రవాకస్వాంతిసాంద్రశోకానల,సంవర్ధనక్రియాసామిర్థ్యని

గీ, కాంతపిస్మేరముఖసరసోల్లాసంబు, నీలిమావృతసకలావనీతలంబు
(సకలసంధ్యాసమాధిముద్రాప్రహర్షంబుఁ,జాలఁజూపట్టె పశ్చిమసంధ్యయపుడు.)

సీ. కాలకాముకుఁడు దిక్కాంతలపైఁ జల్లు,వలుదకప్పురపుఁబల్కులో యనంగఁ
జనమసంధ్యానాట్యచలదీశపటుజటా,గళితగంగాశీకరణము లనఁగ
నాకాశమండలం బనుమధూకంబునఁ, బుట్టినసపకంపుఁబూవు లనఁగ
... ... మణి క్షాళగింప,నమ్మ్చపెంచినవాయసంబు లనఁగ

గీ, భావివక్షత్రిపల్లభపత్రికటబహుళ,భరితసత్కీర్తిచంద్రికాంకురము లనఁగఁ
బరగి జగదేకకళ్యాణపదవిలాస,కరములై యొప్పెఁ దారకోత్కరము లపుడు.173

సీ. ... లయుండుఁ, జిగురుఁగైదువుపొందు (చే)రఁబడియె
మాఁకలుగట్టి యిమ్ముల మృగంబులు లేతఁ,పచ్చికపట్టులఁ బవ్వడించె
వసుధమీఁదికి మిన్ను వ్రాలెనో యనఁ జెన్ను,దళుకొత్తఁజీఁకటి దట్టమయ్యె
పశదిశాంత ... ,నాని హేతిహూతులయందు విడిసె

గీ. జారుఁడగు మోహనసంపత్తి చాలఁ గోడె, చోరసంచారముల కెల్లఁ జోటు గాఁగఁ
జనము పాపోపనిధానవిశ్చలతరంగ, సంగమంబైన కినసూక్తి జాలుటయును. 179

చ. కలువలపాంసు తామరలగాము నిశాపతిజీవగఱ్ఱ నా
గలగమికాఁడు వెన్నెలకరాటము శీతకరీచ్ఛమొగ్గ చ
ల్వలగని చక్రవాకులపలాకు వియోగులపాలిజాలి వే
ల్పులకు వెల్లఁ దీర్చుటకు ... చంద్రుఁడు దోఁచెఁ దూర్పునన్. 180

చ. పరిసువముతోడ నస్తమితభానునివేషముఁ దాల్చి రాగవి
భ్రమ మొనగూడఁ జంద్రుఁడు కరంబుల నంటినఁ జల్వఁ దాఁకియో
కమలిని మోముసంచె నది గన్గొని పద్మినిఁ దాను నవ్వె లోఁ
గుముదిని దాన స్విన్నవడి గొబ్బున వెల్వెలబొయ్యె నాతఁడున్. 181

గీ. ఉదయరాగవిభూతి పయోజసూతిఁ, బిదప నొసవినవెన్నెల పసదనాను
మేనఁ దలకొత్తకప్పున దానవారిఁ, బోలి చూపట్టె నంత నంభోజవైరి. 182

చ. హరిహరిసంబుజాక్షి నిటలాంచితచందనబిందువో యనన్
గరము దలిర్చెఁ జందురుఁడు కప్పును జూడఁగ నొప్పెఁ దత్సర
త్ప్రమశిలాభలోభపరిపాకవశంబునఁ దచ్చి తన్వి తిగ్మ
తికముగ (వ్రాసి) యున్న యెలదేఁటిచాలె జగంబు మెచ్చఁగన్. 183

చ వలపులరాచవారికిని పశ్యుఁడు చల్లనిమేనివాఁడు క
ల్వలచెలికాఁడు వైనయూషుకల్లధజారుఁడు ప్రేమ యామినీ
కులట ముసుంగు గాఁగ నొసఁగూర్చిన నల్లనిచీర మేసికిన్
దొలఁగఁగఁ దీసెనాఁ బరగి తూలెఁ దమంబు దిగంతరంబులన్. 184

మ ప్రసురధ్వాంతమదేభపాకలము చక్రిస్వాంతశోకాగ్నిధా
ర్యా చకోరీకులజీవనాపథము తారాసందకందంబు ప
ద్మచరక్రీభరపశ్యతోహారము కందర్ప ... ...
పరిక్రియా పద్వె వెన్నెల నిశాచంద్రానవాహాసమై. 185

సీ. సకలదిక్కాంత లొప్పిమ్మిక వసంతము చల్లి, కొనఁ గ్రిమ్మ చందనతోడ మనఁగ
నాకాశసిద్ధుదేహంబునఁ బూసిన, నూతనస్నిగ్ధవిభూతి యనఁగ
రాజు నిశారాజ్యరతి మంగళాభిషే, కంబునఁ దొరుగు గంగాంబు వనఁగ
కాలధీవరుఁ డంధకారవిహాదంబుల, సంగ్రహింపఁగ వైచు జాల మనఁగ

గీ. కడఁక రేచామ మైనిండఁ గప్పుకొన్న, జిలుఁగు బాళెంపువలిపంపుఁ జేలయనఁగఁ
దగి చకోరంబులకు నామెతలు ఘటించి, తెల్లదివెన్నెలగలయుంగ దోలుకరించె.

వ. ఇట్లు సకలలోచనానందకరుండగు నిశాకరుండు మృగమదమకరపత్త్రాభిరామం
బగు సుత్రామదిశాకాశేశయగంధికపోలఫలకంబునుం బోలె నీలరేఖాకలితాంత
రాలుండై నభోమండలంబు నలంకరించి కలువలకుం జలువయుఁ గైరవంబులకు
వికాసంబును జకోరంబులకు నాకారంబును, నిందుకాంతంబులకు నిష్యందంబును,
రిక్కలకుఁ జక్కఁదనంబును,... ... ...పంకజంబులకు శంకయుఁ,
బాంధులకు నంధకారంబును, దనుంబునకు భ్రమంబును, జాటచ్చరులకు వెచ్చ
యు, జక్రవాకంబులకు వికిరియయుఁ నెలకొల్పి యనన్యదుర్లభంబగు విభావిభ
వంబున వెలసియుండె నప్పు డప్పురింబు విప్రయోగవ్యథాధూయమానమాన
సుండై వేఁడివెన్నెలం బొక్కి యుక్కడఁగి యొక్కరమణీయస్థలంబునఁ గనక
లతం దలంచి యంతర్గతంబునం జింతింపం దొడంగె. 187

ఉ. (ప్రేయొలనాఁగ!) నాకు నిలుపోపని తాపము నూలుకొల్పి నీ
వేయెడ నున్నదానవు? మదేకదవస్థ హరించి చక్కఁగాఁ
జేయుట నీదు పాలనె వసించుట యించు కెఱుంగనైతి న
య్యో! యిగురాకుఁబోఁడులు దయోదయ మింతయు లేనివారలే? 188

ఉ. ఈపికరాజి యీశుకము లీశశికాంతులు నీసుధాప్సుధు
శ్రీకరిపక్షపుండరికలచేవ్వము లీయలిపోతఝంకృతుల్
కోపవనంగనాత్రశరఘోరనిపాతముఁ గూడి నాకు హృ
త్తాపముఁ జేయుచుండె నిఁకఁ దాళఁగఁజాలను గావు మోయెడన్. 189

చ. జలరుహగంధి! నీవదనసన్నిధి వెన్నెధి, నీమనోహరా
త్యలసకటాక్షవీక్షణవిహారము హారము, నీసుధామిళ
త్కలమృదువాక్యవైఖరులగర్వము పర్వము, నీకపోల ని
స్తులకళ చెల్మి కల్మి, యయితోఁ చెడు నాకిఁక నెన్నిరీతులన్. 190

సీ. మదిరాక్షి! నీముద్దుమాటు లాలించిన, పారఁబట్టనె పికస్ఫారరమణి
యొలనాఁగ! నీముఖం బింత మాచినమాత్ర, వెలవెలచేయనే విధువిభూతి
హరిమధ్య! నీవదనానిలంబులు గ్రోలి, కలఁచి తూలించనే కమ్మగాడ్పు
కొమ్మ! నీకమ్మనికెమ్మోవిఁ జుంబించి, చిదిమివైవనె మావిచిగురుటాకు

గీ, మత్తగజయాన! నీమేనుపాత్తియుండి, పెలుచ నాకులపఱుపనే యలరుఁదీవ
నీయుపేక్షణ నాకింత నిబిడతాప, మానవఱసె వివేకంబు మానవలసె. 191

గీ. అనుచు ననమాకుగాకుగాహతులఁ జేసి, చిత్త మెరియంగ వెన్నెలచిచ్చుపెగలఁ
గాగ్రుగువిప్రుని కజకల్పకల్ప మగుచుఁ, గడచెనా రేయియంతట బోడిచెనిమడు.

గీ. దినముఖోచితకృత్యముల్ దీర్చి యంత
వచ్చి పరభావవేది భావజశరాగ్ని
నవశుఁడై యున్నసఖుఁ జూచి యాత్మ నులికి
యతని మెల్లనఁ దెలిపి యూరార్చి పలికె. 193

క. వాలికలగు తెలిగన్నుల,బాలికకై యింత నంత బడలఁగ నేలా?
తూలి కడు వైభవంబుల, కేలిక వీఁకఁ గమ్మ నిన్ను నింతిని గూర్తున్. 194

మ. పలుకంబారకుమీ సుధాంశురుచికిన్ భ్రాంతంబు గానీకుమీ
తలఁపు న్మందసమీరణాంబుజనకుఁ డంత న్మూర్ఛలకుం బోకుమీ
యలరుందావికి నింక నోర్వరణిదేవాపత్య! నాసత్య మా
కలకంఠిన్ నినుఁ గూర్తు నేర్తు మరలం గాలింతుఁ గామోద్ధతిన్. 195

చ. అన విని బాష్పధారలు నిజాననచంద్రునియందు మించు రా
పునఁ బొడగట్ట భూమిసురపుత్త్రుఁ డు న్నూరుమంచు వెచ్చ నూ
ర్చి నిజసఖున్ మనోభిమతసిద్ధికరున్ ఘనసారశీతలున్
గని కడుదీనుఁడై పలికె గద్గదికావిలకంఠనాళుఁడై. 196

ఉ. కామునిబారిఁ ద్రోచి నను గామినిఁ గూర్పక వోయి తక్కటా!
యేమనువాఁడ నిన్ను సఖ! యే మనువాఁడనొ? విప్రయోగదుః
ఖామితతీవ్రవేదనల నందుమదేతదవస్థ యొక్కరుం
డేమియెఱుంగు? విశ్వపతి యీశ్వరుఁ డాత్మవిదుండు దక్కఁగన్. 197

సీ. కర్ణసూచిక యయ్యెఁ గలకంఠరకుహూ,కారమహోదారకలకలంబు
సంతాపకర మయ్యెఁ జంద్రదాననాకరాంబ్జాలోలతాలవృంతానిలంబు
గ్రీష్మోద్గమం బయ్యెఁ గృతగర్వయామినీ,రమణసుధాపూర్ణవిమలకాంతి
విభ్రాంతిపద మయ్యె వికసితప్రసవాస,వామోదవారివిహారకలన

గీ. ఏమిసేయుదు? నాకింక నిందువదన,వదనపద్మావలోకనవ్యాప్తి లేమి
వామలోచనఁ గూర్చి నావంకఁ జేర్చి,యిట్టివెత మాన్పి ప్రీతిఁ జేపట్టు సఖుడ!

చ. అనవుడు నట్లు కాక మన కన్నిటికిన్ శివుఁ డున్నవాఁడు నీ
పని ఫలియించు నింతవెతఁబట్టకు భూసుర యంచు మిత్రు వీ
డ్కొని పరభావవేది యనుకూలములౌ శుభసూచకంబులన్
గని మది నుబ్బుచుం జనియె గ్రక్కునఁ దత్పురివేశ్యవాటికిన్. 199

వ. ఇట్లు చూందట. 200

మ. శతమన్యుప్రదరాననోపమవిరాజత్తోరణం బంగనా
కృతగాంధర్వవిశేషగుంభితము లక్ష్మీపుండరీకాక్షప
(ర్వతజాశంకరవాఙ్మ)రాళరథరూపవ్యాప్తచిత్రంబు పో
షితపారావతముఖ్యకేళిఖగము౯ జేటీసమాకీర్ణము౯. 201

చ. విలసద్వ్యాలీవిటము విస్ఫుటమంగళసంగతంబు ని
ర్మలశశికాంతకుడ్యము చ(మత్కృతిమత్కృతిధూర్తచేటికా)
తిలకము నైనవారసుదతీగృహ మొక్కఁడు గాంచె నాత్మలోఁ
పలఁ గడు విస్మయంబు గనుపట్ట మదాలసుచుట్ట మయ్యెడ౯. 202

క. ఆమందిరంబు కనకల,తామందిర మగుట నిలిచి తద్ద్వయము...
......దున కభిముఖుఁ, డై మెల్లన నడవఁ దొడఁగె నతఁ డిం పలర౯. 203

గీ. ఏమి సేయుచున్నవా రింటివారు, వచ్చితిమి మేము చుట్టాల మిచ్చటికిని
ననుచుఁ దరహసితాననుం డగుచుఁ జొచ్చె,నంత నాతఁడు తద్గృహాభ్యంతరంబు.

సీ. పగలు రాతిరి సేయఁ బరగంగ రాతిరి, పగలుసేయఁగ గాడ్పుఁ దగిలి పట్టి
నిప్పుక లాడిఁగట్టి నెఱసందుగలిగిన, సావడి కొట్టంబు చంకఁ బెట్ట
మాన్నీరు దిగనీఁద మన్న మిన్నను నూన్ప,(మంచును గొలువ ధూమంబు) దివియఁ
గన్నుంబెఁగా లోనిగనుపాప నెపలింప, బిట్టు శేషాహి వాకట్టు గట్ట

గీ. తాతఁ దైలంబు ఘట్టింపఁ జేతిలోన
సకలజగములు నొక్కట సవదరింపఁ
జాలి యేపార్గు విటులకు జాలి యొసఁగు
కనకలతమాత మాయాప్రకారభూత. 205

చ. పరగఁగ నెల్లవారు విటభల్లిక యాఁచుఁ దలంప వీటిలోఁ
జిరముగ నెన్నికం గనినచేడియ లంజియతల్లి యిట్లు మం
దిరమునుగూర్చి వచ్చినసుధీమణినందనమిత్రి గారనం
బరుమగ నాసనాదుల మదన్వితుఁగా నొనరించె నెండియు౯. 206

క. పాటలగంధులుఁ దగఁ బరి,సాటిం బాగేరచర్చ పై నెతి నలఁద౯
జేటిక (శివచే నొసఁగిన,వీటిక) గొని యిచ్చి యతని వినుమని పల్కె౯. 207

ఉ. మన్నన నామ ంజలగు మంజులవాణికిఁ జుట్టమైనచి
ట్టిన్న శుభట్టునందనుఁడ వల్లుఁడ వారయ వావి నాకు నీ
వెన్నఁడు మాగృహంబునకు నేటికి రావిది నీకు వింతయే
పిన్నవు గాన కూరుముల పెంపుఁ దలంపవు గాక భూసురా! 208

క. వానకునో వచ్చునకో, పూనిక నీరాక వింతపాడ మెఱ నాపై
నూనెనె యిన్నాళకు నీ, మానసమునఁ గొంతకూర్మి మసలిన యయ్యెన్. 209

చ. తరతర మెన్నిరైన మరందంబ్లకు సొమ్ములు పెట్టినోడి లో
భరతినో యిందు రావు హాయుపంపున గాసిము గల్గియుండు నె
వ్వరిమది వేరింపను భవజ్జనయిలికి నేల భీతి లోఁ
బొరయఁగ బెద్దవారికిఁ ముఁ బొం దొనరింపుము నీవు మాపయిన్. 210

గీ. ఓడగట్టినదూలమై యుండవలయు, మీకు మాకును నెన నైనమిత్రభావ
మింటికిన్ వచ్చుచుం బోవు చుంట మేలు,నీకు మే మెంతవారము నీతి దలప.

క. చేయం జేయఁగఁ బొం దగు, పాయం బాయంగ నెడలు బాంధవ మెందున్
మీయన్న గారికై వడి, మాయందులఁ బొందు నిలుపుమా విప్రవరా! 212

క. నా విని మానసమున మో,దావేశము నివ్వటిల్ల ధ... ...మిత్రుం
డానెలఁదితోడ నిట్లను, పాప్రీణ్యవిలాసస సఘటితులు చెలఁగన్. 213

క. ఇంటికి వచ్చినఁ జుట్టము, లింటికి రాకున్నఁ బరులె? యోసినదలో
నంటినమచ్చిక గల్గినఁ, గంటం గనుఁగొంటకేమి? (కమలద)ళాక్షీ! 214

చ. అది యటులుండనిమ్ము కమలానన! నీప్రియపుత్రి జవ్వనం
బొదవి విలాససంపదల నుజ్జ్వలగాత్రి విలసిల్లు రేఖ చూ
చెద నని వచ్చితిన్ బిడపఁ జెప్పెద నొక్కరహస్య మన్నియున్
(కొదువ కొఱఁత)లేక సమకూరెడు నీమదిఁ బర్వియుండిన్. 215

'క. శాతోదరి నీకూఁతుం, జూసము రప్పింపు మనుఁడు సుదతియుఁ బుత్రిన్
· దోతెచ్చి యంకపీఠికఁ, జేతో మోదమున నిల్పి చెన్నలరారన్.) 21

సీ. (కలికి)బంగరుబొమ్మ కందర్పబాణంబు, మొలకమెఱుంగు వెన్నెలలనిగ్గు
పగడంపుఁదీగె సంపంగికొప్పున్న చిన్ని,నూతెణాంకురేఖ కప్పురముసిరము
జాతిరత్నశలాక పాకారమధులక్ష్మి, (రత్ననాలజిగి తేట) అతనురాణి·
పెంచినచిల్క జీవాంచితాలేఖ్యంబు, కస్తూరినిగరంబు కళలకరువు

గీ. నన(గఁ గమనీయమహితమోహానవిలాస,భాసమానాంగి యగుకూఁతుఁ బట్టి చూపి
పలుకు బలుతియ్య మింపులు గులుకనట్లు,(వేడ్కమదిపేర్మ)పరభావవేదితోడ.

గీ. నీకు నాతోడును మ్మవనీను రేంద్రు!,మెచ్చు మిగంగఁదలంచిన మృదునియాన
నిజము చెప్పుము మత్పుత్రి నీలవేణి,సవతు పూఁబోఁడి గలదె యిజ్జగమునందు.

ఉ. చక్కనివానిఁగా వయసుచాలినవానినిగా ప్రదాతగా
తక్కనివానిఁగా విటులనగ్మ మెటింగినవానిఁగా సిరిం

బెక్కువవానిఁగా సొగసుఁ బేరును బెంపును గల్గువానిఁగా
నొక్కనిఁ జూడుమీ యరసి యుగ్మలి కన్నెటికంబు వీడ్వఁగన్. 219

ఆ. ఎదిగి పసితనంబు విడిచిన వారైన, తగవు గాదు నిల్పఁ దలిరుఁబోండ్ల
నట్లుగాన దీని కనుకూలుఁడగు నొక్క,విటశిఖామణిని వెదకు మీవు. 220

శా. సేవాశేఖరుఁడు మాళవేశ్వరుఁ డవంతిస్వామియున్ ముఖ్యగా
భూపాలోత్తము రెండవేవి ధన మింపుం బెంపు దీపింపఁ దా
రీపద్మానన కిచ్చి పొందు నొనుకో నేమేమొ యంచున్నవా
రావృత్తిపతు లిచ్చునీవిడెన నా కాకాంతఁ లే దింతయున్. 221

క. మనసును మర్మంబు నెటింగినవానికిఁ దగినవానికిని బొందుగ నీ
తనుజాతనఁ జేసెద నే, నని నాయున్నతి తలంతు నననీ దేవా! 222

వ. అనవుడు నిది యతనిచెలికానిమనోరథంబునకు ఫలకాలం బని యమ్మహీదేవుం
డావేశ్యమాతకు ని ట్లనియె. 223

గీ. మంచిపని సేసితివి నీవు మహిపసుతుల,తోడిజట్టుకుఁ జొకక యో తోయజాక్షి!
మనము సంసారులము గాన మనకుఁ దగిన,వారితోడను బొందు భావ్యంబుచేయ.

మ. ఒకఁ డున్నాఁడు మదీయ బాంధవుఁడు గణ్యుం డెల్లచోఁ బల్లవుల్
సకలానంగకళారహస్యవిదుఁ డీజాణండ యంచున్ దనున్
బ్రకటింపన్ ధనవాఙ్మజాతకుఁ డగున్ భామా యతం డీను బు
చ్చుక సామర్థ్యము గల్గఁ జేరు సమకూర్చున్ నీకు నైశ్వర్యముల్. 225

చ. అనవుడు నింతి యిట్లనియె నట్టిదయేని ధరానిలింప! నీ
తనినరసజ్ఞుతోఁ బరిపిజానఁ గూర్పుము మాకు వచ్చు వ
స్తువములనెల్ల నిచ్చి యుచితజ్ఞత నావుడు నియ్యకోలుమై
జనియె నతండు నెమ్మనము సంతసమొంద నతనిస్సుపాలికిన్. 226

క. చని తనపోయినపనుంతయు, వినిపింపఁ బ్రమోదవార్ధిమీమంలోనన్
మునిఁగి మదాలసుఁ డాలింగనమున సఖు గారవించి కడు నగ్గించెన్. 227

సీ. పొసఁగ నీగతి మదాలసుచేతఁ గూర్మి సం,భావితుం డయి పరభావవేది
తదనుమతంబునఁ దపనీయరత్నవ,స్త్రము లాదిగాఁ బదార్థము లసంఖ్య
ములు సానిజననికిఁ దలఁపుకోరిక కంటె, నినుమడిగా నిచ్చి కనకరత్న
సంబంధమును బోలె సరసులు గొనియాడ, ఘటియించెఁ జెలికానిఁ గనకలతను

గీ. గుసుమవల్లరి సలపేఁటిఁ గూర్చుమలయు,పవనుకైవడి నంత నాబ్రాహ్మణుండు
మన్మథాద్వైతసుఖవార్ధిమజ్జనమునఁ, దోఁగి పరితాపమంతయుఁ దొలఁగఁ జేసె.

చ. ఉడుగని కామతంత్రముల నూని మనోజ్ఞము పల్లవింపఁగాఁ
గడఁగి వశావశేభపతి కైవశి మత్తమరాళికాళలిం
బుడికెడు రాజహంసపతిపోల్కి మదాలసఁ దన్మృగాక్షితో
నాడఁబడియుండె స తతము నొండు తెఱంగుల నుజ్జగింపుచున్. 229

గీ. మాడ లన్నను మాడలు మణివిభూషణంబు లన్నను మణిభూషణంబు లెలమి
వలయు వస్తువులెల్లఁ గైవసముసేయు, సానితల్లికి నవ్విప్రసూనుఁ డిట్లు. 230

క. భజనచెడి దానిపాత్తున, భుజియించెను మధువుఁ దాగెఁ బోల యంటె వెసన్
ద్యజియించెఁ డగినదడవడి, కుజనుండై ధరణిసురుఁడు కుత్సితబుద్ధిన్. 231

ఉ. పాటలభంగశోభిత ధుపానకళుం దయి చొక్కి మిక్కిలిం
బాటున మేది భూసురుఁడు పాటలగంధికిఁ జిక్కి శాటికల్
హాటకముల్ మణుల్ గలపదార్థము లన్నియు నప్పగించె వే
(యేటికి మోహవార్ధి నశమే) తరియింపఁగ నెట్టివారికిన్? 232

సీ. పతితుఁడిపాఁడు పాపము చుట్టు నని కొని, పాత్రంబుగుపులెల్లఁ బాసిచనిరి
రొట్టెనిప్పులయందుఁ బట్టిమాపెఁగ లేమి, యాశగునే దొరయును బుడుకఁ దప్ప
మింతి(బందుగులెల్ల నితఁ డపాత్రుం డంచుఁ),గైకొనరై రొక్కగవ్వకైన
సత్యంబుచాలనిచపలుండు వీఁడంచు, వెచ్చంబు వెట్టంగ వెఱచె బమ్మ

గీ, వలపు గలిగియు జనయితీవలన వెఱచి,కనకలత దక్కి మాఱుమొగంబు వెట్టె
నీతెఱంగునఁ జెడెఁగాని (యింతపుణ్యా,కర్మపం)సాగ్ర మతనికిఁ గలుగదయ్యె.

సీ. మును (మచ్చిరించి తెచ్చినయర్థ మంతయు, నపహృతము వెచ్చమైనకతన
మనము నిల్పక పోయి మగువపొత్తునఁ దిన్నఁ,గని తన్ను జనులు గైకొననికతన
(తనకష్టసుఖములఁ గను)మట్ట మెప్పఁడు, మానుగ నెచ్చోట లేనికతన
నున్నతభోగంబు లశాశ్వతఁ గగ్గి బిట్టొకసారె నవిమొల్ల నుడుగుకతన

గీ, పాత్రపదమైన యెలనాఁగఁ బాయుకతన
తొంటితేజంబు నుఱవేసి (దుఃఖి యగుచుఁ)
బురముఁలోపల వసియింప వెరవుమాలి
యరిగె నెంతైన నాబ్రాహ్మణాధముండు. 234

క. ఈచందంబునఁ జని యూ,నీచాత్మకుఁ డొక్కచోట నిలిచి మనములోఁ
జూచును విత్తార్జన మెల్లైచేయుటొ యేమిభంగి నగునో యనుచున్. 235

చ. వసమరి విత్తహీనుఁడగువాఁడును బ్రాణములేనివాఁడు ధా
త్రి సములుగాఁగ నెన్నుదురు ధీనిధు లట్లగు గాన నాకు వె

క్కసముగ విత్తమేకరణిఁ గల్గెడిఁ బ్రాణమువోలె దాన నా
వసముగఁ జేయనొక్కొ ప్రియభామిని రూపమనోజకామినిన్. 236

గీ. కనక మార్జింతు నెన్నిమార్గముల నైనఁ, గనక మార్జించుకొని కొందుఁ గనకలతను
గనకలతఁ గూడ నీమాఱు గలిగెనేని, వేయు నేటికి త్రిజగతీవిభుఁడఁ గానె.

శా. ఆవింధ్యాచలపార్శ్వపట్టణము లత్యంతంబు నానాధన
శ్రీవాసంబుల వాఁగి విందుము జనశ్రేణుల్ ప్రశంసింప నే
నే వేగం జని తద్ధరాస్థలము పృథ్వీపాలకాగారముల్
ప్రావీణ్యంబునఁ గన్నపెట్టి సకలార్థవ్రాతముల్ దెచ్చెదన్. 238

క. కడియును గత్తియు నాచేఁ, బడి యుండినయేని పద్మభవునిల్లైనన్
వడిఁ జొచ్చి కన్నమున వెస, నెడలింపనె మినుకకుఁడ వేదండంబున్. 239

క. అని కృతనిశ్చయుఁ డగుచున్, జనియెన్ గహనంబు త్రోవ సాహసవృత్తిన్
మనమునఁ గొంకక దక్షిణ, మునకై ధనకాంక్ష దన్ను మునుకొని తివియన్. 240

చ. నెనరగులింతితోఁ బెరసి నీడ మెఱుంగున నున్నవాఁడు గా
వున నడవంగలేక తనువుం గలచెమటల్వాలు దూలఁ జిక్కి విం
ధ్యనగసమీపకాననమునందుఁ బథిశ్రమ మోర్వ డింపఁ ద
త్కనకలతావిటుండు వెడగాడ్పు రవిప్రభఁ గూడి వీవఁగన్. ?'1

క. పథదాఁకి దప్పిగొని యా, చెడుపాఱుఁడు పెదవు లెండఁ జెదరి పదంబుల్
వడవడ వడఁకఁగ వింధ్యపు, నడుతెరువునఁ బడియె నొక్కనగపతినీడన్. 242

శా. ఆవేళం ధరణీసురుం డొకఁడు విద్యాపారుఁ డన్వాఁడు వి
ద్యావాణీవిభుఁ డొక్కభూమిపతిచేతన్ నిష్కముల్ రత్నముల్
దేవగ్రాహ్యములైన వస్త్రములు తృప్తిన్ దానరూపంబుగా
శేవం గైకొని వచ్చెఁ బాలుఁ దనపట్టిం గూడి యాత్రోవకున్. 243

గీ. శైవయత్నంబుచే ధరాదేవుఁ డతఁడుఁ
దానుఁ దనయుండు వడదాఁకి తాపమొంది
యామ్రదాలనువసియించునట్టిచెట్టు
నీడ కేతెంచె నొక్కింత నిలుచుకొఱకు. 244

క. ఆచెట్టునీడ నప్పుడు, చూచె మహీదేవవరుఁడు క్షోణీశయనున్
వాచావిహీనముఖు గళ, గోచరజీవున్ విబోధకుంఠితు నతనిన్. 245

వ. చూచి వీఁ డెవ్వఁడొక్కొ? అగమ్యంబగు నీమార్గంబున కేమిపనంబున వచ్చిన
వాఁడో వీని కేమియైనదొక్కొ? తెలియుదుముగాక యని చేరంజని యరసి

యతని వడ(దాఁకినవాని)ఁగావివేకంబున నిశ్చయించి కృపాళుండై విద్యా పాలుండు. 246

చ. తనకరదీప్తిలోనిహిమధామసుధావిమలంబులైన తి
య్యనిసలిలంబు లొయ్యనఁ బ్రియంబునఁ బాణిసరోరుహంబునన్
... ...ల గోముఖమండలి మున్నుగాఁగ వా
తనికి నతండు గొంత పరితాపభరం బెడలించె నందునన్. 247

ఆ. ఇట్లు సేదదేఱి హీనస్వరంబున, నతని కనియె నమ్మదాలసాఖ్యుఁ
డనఘ! కొంత మానె నారాటము..., ...దగులు వాపు. 248

చ. అన విని సంభ్రమంబున దయాకరమూర్తి మహీసురుండునుం
దనమది హెచ్చరింప మను దత్తనువుం దడవంగఁ గొన్నిని
ప్పినసలిలంబులన్ రసనఁ జిల్కుచుఁ గుత్తుక డెక్క (నంతనం
తన పరిచేసికొంచును యథాస్థితి నూనఁగఁ జేసెఁ బ్రాణమున్. 249

ఆ. అట్లు సేదదేఱి యల్లన చే గాలు, గదలనిచ్చి వదనకమల మెత్తి
కనులు విచ్చి చూచి గ్రక్కున లేచి కూ, ర్చుండి మాటలాడుచుండె నంత. 250

సీ. తెలిసి యంత్రట ధరిత్రీదేవకులదీప,కుండు)విద్యాపాలుదండవినతి
చేతఁ బ్రీతునిఁ జేసి చేదోయి మొగుడించి, వినయావనమ్రుఁడై యనియె నతని
వనఘాత్మ! నీకతంబున నిప్పటికిఁ బ్రాణ,మున నుండ గంటి నీమూర్తి చూచి
సకలాంగకంబులు చల్లనయ్యెను నాకు, (నిజవృత్త మెఱిఁగింతు) నీవు వినుము

గీ. జాతివిప్రుండ వాదంబుచేత నోడి, సిగ్గువడి శాస్త్రపాఠంబు సేయఁ గోరి
పోవుచున్నాఁడ నెటకైనఁ బోయి పోయి, అగ్గిదాఁకిలి విచ్చోట నైతి నిట్లు.

ఉ. నామదిఁ దోఁచుచున్నయది నాయన! నీవు దలంప సర్వవి
ద్యామయమూర్తి వంచు ధృతి దప్పక నీపదపద్మయుగ్మమున్
బ్రేమ భజించి శాస్త్రములు పెక్కునతోఁ బఠియించి పోదనై
భూమిఁజనైకవంద్యగతిఁ జొల్చెద నిల్చెదఁ గీర్తిసంపదన్. 252

గీ. కాఁపురము నాకుఁ గడుఁబెద్ద కంచియంత
యిల్లు శ్రీధాన్యకటకమై హెచ్చు మిత్రి
అరయఁ దలపెండ్రికలయాద అచ్చికంబు
లేదు గ్రాసంబునందు నోవేదమూర్తి. 253

వ. అనిన విని యట్లకాక నీవు మాతం గుమారునిమాఱు నీ కవ్విధంబున నుండవ లయు నవ్విధంబున మాతోడం గలపి వర్తింపు మని ప్రహృష్టలోలుండై విద్యా

పాలుఁడు నాళీకబాంధవుం డస్తశైలశిఖరం బరుగుచుఁ దడయక సంధ్యాదికృ
త్యంబు లవంధ్యప్రకారంబున నొనరించి యథోచితంబుగఁ దృణాస్తరణంబగు
ధరణిశయనంబునం బవ్వళించి నిద్రించుసమయంబున. 254

గీ. ఆకృశఘ్నుండు బ్రాహ్మణునందుఁ జాల,ధనము గలుగుట వీక్షించి తత్తఱించి
అది సమస్తంబు మృచ్ఛిల నాత్మఁ దలఁచి,ప్రబలసంతమసార్ధరాత్రంబునందు.

మ. తనుఁ జూపుండఁగఁ బ్రోచినాఁ డనక వృద్ధబ్రాహ్మణుం డిన్నవాఁ
డని కొం కింతయు లేక తత్తనయునిన్ బ్రాణంబులం బిట్టు వా
పి నయం బింతయు లేక చేరి వరజెం జేల్లైనతద్విత్తమున్
ధనకాంక్షాపరుఁడైన వానికి నిషేధంబేల చూపట్టెడిన్. 256

గీ. వెతకఁబోయినతీఁగ వేవేగఁ గాలఁ, జుట్టికొనినట్లు కోరినయట్టిభాగ్య
మిట్లు దొరకిన సంతుష్టహృదయుఁ డగుచుఁ,గనకలత కిత్తు నని నిరాఘాటగతిని.

క. ఆవేళఁ గదలిచనఁగా, దైవగతిం దెరువు దప్పెఁ దనపురితోవన్
బోవిడిచి కాశినగరికి, నై వచ్చె నతండు గొన్నియహములు వోవన్. 258

సీ. ఏవీడు విలసిల్లు శ్రీవిశ్వనాథజూ,టవినద్ధముగ్ధేందువిపులకాంతిఁ
జెన్నొందు నేపురం బన్నపూర్ణాఘన,స్తనభారకాశ్మీరసౌరభముల
వెలయు నేనగరంబు విబుధకల్లోలినీ,కల్లోలవాల్లీసకములకలిమి
నేపట్టణం బొప్పు హేలామయుఁడు డుంఠి,విఘ్నేశదానాంబువిభవలబ్ధిఁ

గీ. బెరిమఁ జూపట్టు నేపుటభేదనంబు, హృద్యకైవల్యలక్ష్మికి నిక్క యగుచు
నట్టియవిముక్తమునకు దినావసాన,సమయమునఁ జేరె వాఁ డదృష్టంబుకతన. 259

ఉ. ఆదురితాత్ముఁ డిట్లు మదనాంతకుపట్టణ మప్డుఁ జొచ్చి పె
ల్లీదయు వానయుం దమము నేడ్తెఱఁ గూడి జనావరోధమున్
బ్రోదిగఁ జేయఁగాఁ గడచి పోవ వశంబటె ప్రాలుమాలి స
ర్వోదరమైనరొక్క ... ... చొచ్చి శ్రీకాకులాత్ముఁడై. 260

క. నిద్దురకుఁ గన్ను మోడ్చెను, నుద్దవిడిం దెక్కియున్న యుగ్రోరగ ము
దృగ్దహనజ్వాలావళి, నద్దినకొలఁకు వతని నాప్తునిఁ జేసెన్. 261

మ. చపలాహారవిషాగ్నిదగ్ధుఁ డయి తాపం బందుచున్నట్టిభూ
దివిజుం జేరి హరుండు విశ్వవిభుఁ డాదిస్వామి కన్యాధవుం
డవధానంబున దక్షిణశ్రవణ మొయ్యన్ దారకబ్రహ్మవి
ద్యావిశేషప్రతిభోపదిష్టముగఁ జేయం బూనుకాలంబునన్. 262

మ. అరుణాక్షుల్ గురుకుక్షులున్ వికటదంష్ట్రాభీలవక్త్రాంతరుల్
శితదాఢుల్ కరవాలహస్తులు ఖరచ్ఛాయోర్ధ్వకేశచ్ఛటుల్
భరితాహంకృతు లంతకానుచరు లాపాపాత్ముఁ బాశ స్మహో
ద్ధురవేగంబునఁ బట్టి తేరఁ జని రెంతో వింతము ల్పల్కుచున్. 263

గీ. ఒకనిఁ బట్టఁగఁ బనుగు రిట్లొత్తిపోయి, యమ్మహాలను కడ నున్నయంతకారి
దేరకొని చూచి వచ్చిన తెరువు పట్టి, రంతకునికింకరులు భయభ్రాంతు లగుచు.

చ. తమపని కాకపోవుటకు తంబున నప్పుడు విక్లబాస్యులై
యముఁ గని తద్భటుల్ పడిఁ బ్రయత్నవిఘాతముఁ దెల్పి చెప్పఁగన్
శమనుఁడు కాలుఁడుం గినిసి సైరిభరాజము నెక్కి బ్రాహ్మణా
ధముఁ గొనితేరఁగా నరిగె దట్టపుఁగింకరసేన గొల్వఁగన్. 265

మ. ఆత్మజ్ఞుండు మహానుభావుఁడు త్రిలోకారాధ్యుఁ డిట్లేల తా
వలమస్తాత్ము ననుగ్రహించు నిది దా నాశ్చర్య మూహింప విం
తలు పుట్టెన్ మతి తత్ప్రవర్తనకున్ దాఁ గూర్చునే యొగ్గుఁ డ
ట్టుల దీనం జెను నెల్లధర్మములు చోటుం దప్పి త్యక్తంబులై. 266

క. అని సందేహింపుచుఁ దాఁ, జని కాశికలోనఁ గాంచె శమనుం డసమా
త్మునిసరిగద్దియఁ గూర్చుం,డిన భూసురపుత్రి నతులనిర్మలగాత్రిన్. 267

గీ. చూచి ప్రమానుగ వీనులఁ జూచుతోడవు
వేల్పునకు మ్రొక్కి యొకవంక వినయనమ్ర
దేహుఁడై నిల్చె నమ్మహాదేవునాజ్ఞ
శిరముపైఁ జేర్చి తలవంచి తరుణినుతుఁడు. 268

గీ. ఒదిగి యత్యంతదీనుఁడై యడఁగి మడఁగి, సిగ్గుపడియున్న జము నిరీక్షించి మున్నె
యతనిరాకకుఁ గారణం బాత్మఁ గాంచి, యమ్మహాదేవుఁ డీకిరిశు ననియె నగుచు.

ఉ. వచ్చితి వేల? దండధర! వచ్చియు మూసినముత్తె మట్లు మో
మిచ్చి యొకింతయుం బలుక వేమి? మనంబున శంకఁ దక్కి నా
కిచ్చము నావుడున్ హరునకున్ వెస నంజలి యాచరించుచున్
వెచ్చన యూర్చి యిట్లనియె వెల్లదనంబున నాకృతాంతుఁడున్. 270

ఉ. ఏమని విన్నవింతుఁ బరమేశ్వర! విశ్వజనాంతరాత్మవై
ధార్మికవృత్తి జంతువులఁ బట్టి వినోదముపోలెఁ ద్రిప్పుచున్
భూమగుణప్రకాశమునఁ బొల్చినమేటివి నీవు మన్మన
స్తామరసంబు పందురువిధంబును గాన విదేమిచిత్రమో. 271

మ. విధురేఖావిలసత్కపర్ద! విను మీవిప్రుండు దుష్టాత్ముఁడై
విధికిం బాసి నిషేధమున్ దవిలి వేవే లుగ్రపాపంబులన్
బుధులెల్లన్ హసియింపఁ జేసి పిదపన్ బొందెన్ భవన్మావ మీ
యధికారంబు లేక నాకు నేమిటికి ధర్మాధర్మముల్ లేనిచోన్. 272

సీ. మొదల బ్రాహ్మణకర్మములపట్టు వదలించి, జారుఁడై కులటలఁ జంకఁ బెట్టి
తల్లిదండ్రులమాట తలమీఱి వర్తించి, కైదువ ధరియించి జూదమాడి
చోరుఁడై శంకరుసొమ్ములు దొంగిలి, హత్తి వారాంగనపొత్తు దొడఁగి
గంజాయి భక్షించి కలు త్రావి నంజుఁడు, నమలి కృతఘ్నుఁడై వట్టడవిని

గీ. శాంతు వేదాంతవిద్యావిచారనిపుణు, నిరపరాధు మహీసురవరుని నతని
పుత్త్రకుఁ జంపి తుది నిన్నుఁ బోలినాఁడు,వీఁడు నే నేమియనువాఁడ విశ్వనాథ!

ఉ. కూరలు గూళ్లుఁగాఁ గుడిచి కోరిక లేక లెత్తనీక కాం
తారములోఁ దపంబు లతిదారుణభంగి నొనర్చువారికిన్
జేర వశంబుగానినినుఁ జేరి శుభాకృతిఁ దాల్చియున్నవాఁ
డేరికి నంటరానిఖలుఁ డీతఁడు చోద్యముఁ బోవు శంకరా!. 274

క. ఇఁక నేల ధర్మసంగతి, యిఁక నేఁ? పరోపకారహేలావిభవం
బిఁక నేల విధినిషేధము, లిఁక నేల వివేక మాత్మ నెఱుఁగుతలంపుల్. 275

క. వలసినలాగులు గ్రుమ్మరి, బలహీనుల నెఱవులేక పరిమార్చి తుదిన్
జలనంబు లేనినిన్నున్, గలయుట పనిగాదె తలఁపఁగా దేహులకున్. 276

ఉ. తొల్లియుఁ శ్వేతుఁ గాచితివి తుచ్ఛుఁడు వీఁడని చూడ కాత్మ శో
భిల్లుదయారసంబు గల ప్రేమ దగం గని బ్రహ్మఘాతుకున్
గల్లరి ...నిన్నుఁ బొల్చితొని కల్మషమూరుఁగఁ జేసి తది్రజా
వల్లభ! యొల్ల నీవిషమవర్తనమైన నిజాధికారమున్. 277

ఉ. నావిని మోముపైఁ జిఱుతనవ్వుదలిర్పఁ గృతాంతుఁ బల్కె న
ద్దేవుఁ డభంగురామృతవిధేయములౌ పలుకుల్ చెలంగఁగా
నీ విఁక భానుపుత్త్ర! మది నిల్పకు మీతమకంబు నీమహీ
దేవుఁడు నేన తా నగుట తెల్లముగా వివరించి చెప్పెదన్. 278

శా. లోకు ల్గాడనుచుండఁగా నవనిలో లోలాత్ములన్ విప్రులన్
బాకానాథగవాదులన్ గడపనీ పట్టంపు ... ...
... ... పుత్త్ర! మానవుఁడు మల్లీలానివాసాగ్రహా
నీకాశినగరంబునం దెగినచో నెచ్చున్ నమ్ం బోలుచున్. 279

సీ. పౌరుషంబు కొలంతపడుట మేననెకాని, కలుగదు వానివంగడమునందు
నెద్దుచందంబెల్ల నెక్కిరింతనెకాని, తగులదు వానివర్తనమునందు
రెండునాలుకలౌట పెండారమునఁగాని, హత్తదు వానివాక్యములయందు
... ... దుష్పుడొంకనెకాని, పరగదు వానిప్రాభవమునందు
గీ. భంగపోవుట తలపూవుపైనె కాని, చాటుకొన దింత వానిమానసమునందు
నెవ్వఁడేఁ గాశికాపురి కేఁగుదెంచి, బొందె దిగఁద్రోయు భాగ్యంబుఁ బొందఁడేని.

గీ. ... శిష్టితుఁడు పుణ్యుఁ డటన్న, పాపకర్ముండు సుకృతంబుపాలఁ బోవు
కాశి కేఁగినఁ బాపంబు గడవ దన్న, పుణ్యమూర్తియు దురితంబుపొంతఁ బోవు.
గీ. తేఁటిమి క్కంటఁ బువ్వు తదీయరూప, మొందుగతి సిద్ధరసమున నూని యినుము
కాంచనం బైనకైవడిఁ గాశి నీల్గి, పాపకర్ముండు దనుఁ బోలు భానుతనయ. 282
క. ఈపుణ్యక్షేత్రంబున, నేపుణ్యుఁడు జడత వాయనిడి మల్లింగ
స్థాపనము చేయు నాతఁడు, ప్రాపించును బొందివారఁబట్టక ముక్తిన్. 283
మ. కడు నగ్రాహ్యములైన యొందుమతముల్ ఖండించి యీకాశి నే
ర్పడరన్ నన్నుఁ బ్రతిష్ఠ సేయుఘనుఁడున్ బ్రాణంబులం బాయకే
జడలంగట్టు శశాంకపోతము శిరస్స్వర్వాహినీపోతమున్
మెడలం జుట్టు భుజంగహారముఁ బ్రభానిర్ధూతనీహారమున్. 284
గీ. ఇనజ! కైవల్యలక్ష్మికి మనికి యగుచు, వెలయు నిందుల మన్మూర్తి నిలిపి నుమ్మ
వృత్రవధసంభవంబైన విషమకలుష, భరముఁ దిగఁద్రోచె దేవతాభర్త మున్ను.
క. వరపుణ్యజలజనివసే, శ్వరమగు నిట నన్ను నిలిపి చంద్రుఁడు మును త
ద్గురుకాంతాసంగమభవ, దురితం బెడలించి కీర్తిఁ దొడిగెఁ గృతాంతా!. 286
గీ. ఒనర లింగప్రతిష్ఠ చేనొండె మేను, విడిచిపెట్టుటచేనొండెఁ దొడుకవచ్చు
నిమ్మహాక్షేత్రమున ముక్తి యొట్టిపాప, కర్మునకునైన నిక్కంబు కడమ లేదు. 287
ఉ. కావున సర్వకల్మషవికారనిబర్హణ మైనయిప్పురిన్
జీవము నుజ్జగించిన విశిష్టుఁడు గావున దుష్టుఁడయ్యు భూ
దేవుఁ డితండు నేన యయి తేజముఁ గాంచెను కాక తక్కినన్
దావకదండఘాతములు దప్పునె వీనికి భానునందనా?. 288
ఉ. నీవు మదాజ్ఞ మారిపయి నిల్పి యథాస్థితి నుండు మంచు న
ద్దైవతసార్వభౌముఁడు ముదంబునఁ గాలుని వీడుకొల్పి భూ

దేవునిఁ గాంచి విశ్వేశు నుతించి నిరంతరభక్తరక్షణ
శ్రీ వెలయంగ నుండె సురసిద్ధవరాసురపూజితాంఘ్రియై.. 289

సీ. కావున శ్రీకాశికామహాత్మ్యముఁ గొని, యాడ నెంతటివాని కలవియగునె?
నీవు నాకాశవాణీమార్గమున విశ్వపతి నవిముక్తేశు భక్తవరదు
సేవింపు నీకోర్కి సిద్ధించుఁ దడయక, యంచు దీవించి పొమ్మనిన నృపతి
కౌండిన్యమునిపాదకమలంబులకు (నెల), నాఁగయుఁ దాను వినమ్రిఁ దగుచుఁ

గీ. గాంచనస్యందనం బెక్కి కతిపయాను
చరులు దనుఁ గొల్వ వేడ్క నక్షణమ గదలి
సరవిఁ బొడకట్టె ననుకూలశకునములకుఁ
గరము హర్షించి విశ్వేశుపురికి నరిగె. 290

సీ. ... నరదంబుఁ జేర్చ నొక్క పురంబు, నందు నుండఁగఁ జేసి యాత్మనంబ
తరభాగ్యవతి ప్రియభావతి ప్రేమఁ దనమేని, నీడకైవడి వెంటఁ గూడి నడుపఁ
గైవల్యలక్ష్మికిఁ గంఠహారంబైన, విశ్వేశునగరంబు వెసఁ బ్రశస్త
మగు సన్మహూర్తంబునందుఁ బ్రవేశించి, జహ్నుకన్నియలోన జలకమాడి

గీ. యగ్ర్యాకృత్యంబు లొనరించి యతుల హేమ, దానముల భూనిలింపులఁ దనిపి పూత
చిత్తుఁడై ధరణీకాంతుఁ డుగ్రముండు, గుడికి గమనించె నతిభక్తి గొనలుసాఁగ.

శా. (స్వర్గంగాలహరీపరమ్మా) హరమహాశ్చంచద్వ్యశశ్చంద్రికా
నర్గాలంకృతదిగ్వధూవదన దీపన్నతొక్కొండవీటీమహా
దుర్గాధీశ్వరగోపభూవరకృపాధూర్జటిసామ్రాజ్య స
న్మార్గాధీనమనస్క భూభరణహా ... ... గ్రణీ. 291

క. ఆశ్చర్యధుర్యధైర్య! విపశ్చిజ్జనకమలతరుణభాస్కరమూర్తీ!
నిశ్చలమానస! సత్యహరిశ్చంద్రివరేండ్ర! మతిసరీసృపపర్యా! 293

పంచచామరము. కలాకలాప! కృష్ణమాంబికాకుమార! ధీరతా
చలాచలాధినాథతుల్య! సత్ప్రితాశనిర్జితా
నలా! బలాహకప్రధాననవ్యరూపచాతురీ
నలా! హాలాయుధేందుసన్మృణాళధిగ్యశోనిధీ!. 294

గద్యము.

ఇది శ్రీమదేలేశ్వరగురువరేణ్యచరణారవిందషట్చరణసకలకళాభరణ
రామనార్యసుపుత్త్రి సుకవిజనమిత్ర కుమారభారవి(తి?)
బిరుదాభిరామ రామలింగయనామధేయ ప్రణీతంబైన
శ్రీమదుద్భటారాధ్యచరిత్రం బనుమహా
ప్రబంధంబునందు ద్వితీయా
శ్వాసము.

శ్రీ

ఉద్భటారాధ్య చరిత్రము.

తృతీయాశ్వాసము.

క. శ్రీస్తనపాళీశరధిప, దాస్తోకప్రదరదళితహరిహయరిపుశం
భుస్తుతిపరధురీణను, ధీస్తుత్యా! యన్నమంత్రిదేచామాత్యా! 1

వ. విన్నవింపుము. 2

గీ. ఇట్లు కృతకృత్యుఁడై యమ్మహీశ్వరుండు, వృషభకేతనరుద్ధదృగ్వీథి యగుచుఁ
బ్రబలువిశ్వేశ్వరునిమందిరంబు డాసి, యతులపులకాభిరాముఁడై యతివసోడ. 3

శా. స్నిగ్ధాస్తాపదకుంభదీప్తి రవి నాశ్లేషింప శుభ్రాంశుద
ప్రిగ్ధావళ్యముఁ గేలిఁ బెట్టు శిఖగప్రాంశుచ్ఛటాశోభలన్
దుగ్ధాంభోనిధి దీటుకొల్పఁగ సుధాంధోనాథకోదండస
మృగ్ధామాశ్రియతోరణద్యుతులు నేత్రానందముం జూపఁగన్. 4

సీ. ఉత్తాలతరపతాకోజ్జృంభణంబుల, జలజాప్తహయుల మే నులుకఁ జేయ
రత్నగవాక్షనిర్యత్నవిర్యన్నవా, గరుధూపము(లును) సత్కారముఁ బెనుప
నిర్దయాస్ఫాలితోన్నిద్రభేరీభూరి, భాంకారముల మిన్ను బధిరితముగ
సేవాసమాగతసిద్ధసీమంతినీ, తనుగోచి మెఱుఁగులు తళుకులాడ

గీ. సకలశాస్త్రక్రియంబులు చర్చసేయ, నాగమజ్ఞులకలకలం బమవు మిగుల
యోగవిద్యావిలాసప్రయోగపరతఁ, దగుపరివ్రాట్టు లుచితవర్తనలు నూప. 5

శా. ఆకుంబచ్చల మ్రిచ్చిలిఁచుమణికుడ్యస్ఫూర్తి దూర్వాదళ
శ్రీకిం జాలి కురంగశాబకమనఃప్రీతిం బ్రసాదింపఁగాఁ
బ్రాకట్యాంచితసంచరత్కరిముఖప్రత్యగ్రదానాంబుధా
రాకల్లోలితగంధముల్ దశదిశాప్రాతంబు వాసింపఁగన్. 6

మ. అతఁ డబ్జాక్షుఁ డతండు దా మతి నరాధ్యత్వముం డతం డంతకుం
డతఁ డంభోనిధిభర్త యాతఁ డతఁ డాయక్షేశ్వరుం డంబికా
శ్రితవామాంగ! మహేశ! విశ్వపతి! వీరిం జూడు మీ విప్రుడిం
దతిచిత్తేశ హసాద టంచు పనివెంటన్ నంది భాషింపఁగన్. 7

ఉ. ఎక్కడఁ జూచినం బ్రమథు లెక్కడఁ జూచిన యోగిమండలం
బెక్కడఁ జూచినన్ ఖచరు లెక్కడఁ జూచిన సిద్ధయావతం
బెక్కడఁ జూచినన్ సుకృతు లెక్కడఁ జూచిన మూర్తితోడఁ బెం
పెక్కిన వేదము ల్గలిగి యొల్లసమృద్ధులఁ దేజరిల్లుచున్. 8

క. దీపించు విశ్వపతిగుడి, భూపాలుఁడు చేరి చొచ్చి పొలఁతియుఁ దానుం
జూపులు విలసిల్లఁగఁ దద్గోపతిగమనునకు మ్రొక్కె గురుతరభక్తిన్. 9

వ. లేచి పులకితతనుఫలకుండై యలికతలంబున నంజలిపుటంబు ఘటియించి యిట్లనియె. 10

గీ. జయ మహాకాళ! విశ్వేశ! జయ మఘారి!
జయ మురాంతకసాయక! జయ మహేశ!
జయ విరూపాక్ష! ధూర్జటీ! జయ గణేశ!
జయ చతుర్వ్యూహ! జయ చంద్రశకలజూట!. 11

క. అలికాక్షుఁ బార్వతీధవుఁ, గలికాలవికారదూరు గణవరు మల్లీ
కలికాపక్ష్మ ధనేశ్వరు,చెలికానిని నిన్నుఁ గొల్తు శివ! ఫణివలయా! 12

గీ. నీకు మ్రొక్కు లొనర్చెద నీలకంఠ! కంఠభాగకరీశ్వరదుంఠిజనక!
జనకముఖయోగిజనగేయ! సరళభావ! భావజాంతక! హర! యీశ! పంచవదన!

సీ. కామహితుఁడ వయ్యుఁ గరుణతో నెట్లు భక్తులపాలిటికిఁ గామధుండ వైతి
వుగ్రలక్షణరేఖ నొందఁజాలియు సర్వమంగళాన్వితమూర్తి మనితి వెట్లు
భవరోగవైద్యవిభ్రమముఁ దాల్చియు నెట్లుమాననితలయేఱుఁ బూనినాఁడ
వరసిచూడఁగ దిగంబరుఁడ వయ్యును నిరంతరవిభూతిస్ఫూర్తిఁ దనరి తెట్లు

గీ. తొడరి యింతంత యనరానిపొడవు నయ్యుఁ
గుదురుకొంటివి యేరీతిఁ గొమ్మచంట
నిట్టి నీసొంపు వర్ణింప నెవ్వఁ డోపు?
హరిణలాంఛనజూట! పశ్యల్లలాట! 14

చ. అని శివుఁ బ్రస్తుతించి వసుధాధిపచంద్రుఁడు సద్గురూపది
ష్టనియమపద్ధతిం దవిలి చామయుఁ దా నుచితస్థలంబు గై
కొని బుధపూజనాదుల నకుంఠితభక్తి నొనర్చి చేసె నం
దనఫలసిద్ధికై తపము తత్పరతన్ జగదద్భుతస్థితిన్. 15

మ. బహిరుద్భాసితశంభుమూర్తిని మనఃపద్మస్థితుం జేసి భూ
మహిళాభర్త జితేంద్రియత్వమును సౌమ్యస్ఫూర్తియుం బూని లో
కహితవ్రాతముదగ్రముగ్ సడలఁజేయక్ జాగ్రి చేయుం దపం
బు హరిత్పాలురు మానులుం జనులు నద్భూతాద్భుతుల్గా మదిన్. 16

గీ. కొన్నినాళ్లు హవిష్యంబు గుడుచుఁ గొన్ని
నాళ్లు ఫలములు దినుఁ గొన్నినాళ్లు త్రావు
నారములు గాడ్పు లోఁగొన్నినాళ్లు గ్రోలు
నొల్లఁ డెవ్వియు మఱి యంతయుండి నృపుఁడు. 17

క. పతి యేక్రియ వర్తించును, పతియును వర్తించు నట్ల సన్మార్గమునన్
బతియట్ల మెలఁగవలదా, పతిదేవత లైనపుణ్యభామల కెల్లన్. 18

సీ. నిర్మేఘ మగుమింట నిర్గమించిననీరు, ధరణిపరాగంబుఁ బరిహరించుఁ
బరిమళంబును మందభావంబు గాగిన, గంధవాహము శైత్యగతుల వీచుఁ
బుష్పపచయవేళఁ బొడవులయ్యును గరాం, బురుహంబునకు నందుఁ దరులు వేగ
నన్యోన్యవైరంబు లడఁచి సత్త్వంబులు, వాత్సల్య మమరఁ బాగ్యములఁ దిరుగు
గీ. నార్తవం బగు గుణమెల్ల నవనయించి, మేరి కింపైనగతిఁ బర్వ భానురశ్మి
యతిమునీశ్వరుఁడగు నృపాలాగ్రగణ్యుఁ, డకులనిష్ఠఁ దపోలక్ష్మి నందుకొనుడు.

ఉ. వాడదు మేను నిట్టి లుపవాసములుండిన ధైర్య మింతయున్
వీడదు సారెకున్ బొడము విఘ్నములం గని యింద్రియంబులన్
గూడదు నెమ్మనంబు సమకూరిననిష్ఠఁ గురంగపాణిపై
మూడనిభక్తి గల్గి తప మొప్పఁగఁ జేయునృపాలమౌళికిన్. 20

క. పరిమితదినములలోపలఁ, జిరకాలతపఃఫలంబు క్షితిపతి గాంచెన్
హరకరుణాసంపన్నుల, కరుదారఁగ నందరానిదుట్టెద్ది గలదే? 21

సీ. మండువేసవినాఁడు మార్తాండుఁ గనుఁగొంచు, నుండునగ్నులచుట్టు మెండుకొనఁగ
బలువానకాలంబు చలన మింతయు లేక, పద్మాసనస్థుఁడై బయట నిలుచు
దుస్తరంబైన శీతుఁగందువను గంత, దఘ్ననీరంబులఁ దవిలి యకలుఁ(?)
హరుఁడు శిఖుని మునఁ బ్రీత్యర్థంబు గామిని, శంకింపఁ డాత్మ నిస్తంద్రుఁడగుట
గీ. పూర్వభోగంబుఁ దలపోసి పొరయఁ డింత, చాపలము మాని పరదృష్టపరిణియంద
వడుచుఁ దక్కిన తుచ్ఛంపునడక యుంచఁ, డీశ్వరాసక్తుఁడగు ప్రమథేశ్వరుండు.

క. శివరతుకలిమి ధరణీ, ధవుఁ డుగ్రతపంబు సేయఁ దత్తేజముచే
రవిదీప్తి గుంటువడిరొ, జవనంబులవీఁక సడలెఁ బ్రభచెడ నగ్నుల్. 28

ఉ. చెంగవిభక్తిచేఁ గొడుపనీయక ఘోరతపంబు సల్పురా
జుంగరుణింపఁగాఁ దలఁచె సోముఁడు విశ్వవిభుండు కాశికా
రంగమహానటుండు గుణరాజికిఁ బట్టిదకాద చూడఁగా
జంగమకల్పభూజము భుజంగమహారుఁడు గొల్చువారికిన్. 24

సీ. చిఱుతవెన్నెలగాయు చిన్నిచుక్కలరాజు, తలవాకకురుల నావపాలుపు నిలువ
మెడకపహ్మించు గ్రిమ్మినచేతిపై జింక, మూర్ద్వాదశభ్రాంతిఁ దొంగలింపఁ
బొడనైన తెలిమేనివుఁతదావలఁ దావు, దరలి ఫాలాక్షంబు దనుకపడఁగఁ
గటిసీమ దిరిందుగా గట్టినచేలకుఁ, గాక యొక్కనగిబ్బ కడఁఱుదొక్కఁ

గీ. బాఁపసొమ్ములు నలుమోము పాఱుకాడ
మూఁడుమోముల పెనుపోటుమట్టుఁ దాల్చి
పూనికయుఁ గన్గి కనుపట్టె భూతభర్త
పరమకారుణ్యమున మహీపాలుమోలి. 25

క. సురగరుడయక్షవిద్యాధరకిన్నరవరులు బలసి సహితవహిఁ గొలిచివచ్చి రంభో,ద్ధరరవములఁ దెగడుమతివిధాధ్వను లమరన్. 26

ఉ. లోపలఁ దోఁచుచున్నయతిలోకుఁడు విశ్వవిభుండు ముందటన్
రూపముఁ దాల్చి నిల్చిన సరోరుహనైరికులాబ్ధిచంద్రుఁ డ
బ్బాపతి దండరూపమున భోరున మ్రొక్కి ప్రముద్ధితాంగుఁడై
యాపురుషత్రియాత్మ మదనాంతకుఁ బ్రిస్తుతిసేయు నీక్రియన్. 27

దండకము. శ్రీమన్మహాదేవ! దేవస్రవంతీపయోజాతసుస్నిగ్ధరుగ్ధాకిచంచత్కటా
బృంద! బృందారకేంద్రాదిసాంద్రోరుకోటీరకోటీతటీరత్ననిర్యత్ననిర్యన్మరీచిచ్ఛ
టాటోపకిమ్మీరితాంఘ్రిద్వయా! అద్వయంబైన నీయొప్పు హృత్పద్మవీధిన్ విత
ర్కించి దుస్తర్కబంధంబులం ద్రుంచి ప్రజ్ఞాసముల్లాసము ల్గాంచి విజ్ఞానసిద్ధిం
బ్రసిద్ధాత్ములై యుండఁగా లేక యేకాలముగ్ జీకులై త్రిప్పచున్ దుర్వ్యవే
కుల్ ఖిలాచారసంచారులై చేగ లే రెన్నఁడున్ నిన్ను నున్నిదరిద్రిమాపరూ
పాతిగా! నాగకేయూర! మాయూరపింఛచ్ఛవిస్ఫూర్తిపాటచ్చరోచ్చానవానా
దిగంతౌఘుదంభూలకీరంధ్రధూమంబులన్ గీలికీలాకరాళోజ్జ్వలల్లోలపారాల
ఘుజ్వాలలం జెచ్చ కోలాహలోదగ్రమై క్రాలుహాలాహలంబున్ జగద్భీతితోఁ
గూడఁ గొంకూరి వేక్రీడయుంబోలెఁ గేల న్వడిం బట్టి బిట్టెత్తి చిత్తంబు మ
త్తిల్ల నుప్పొంగవాశ్చంబునన్ గ్రిమ్మి భక్షించి లోకంబు రక్షించి యక్షీణతేజం
బునం బొల్చుసద్రక్షకున్ నిన్ను నెన్నన్ దరంబా ధరంబాపరేణాంత యత్యం

తద్గీశాలికిన్ శూలపాణీ! గణాధ్యక్షా! దక్షుండు మాత్సర్యదీక్షాత్ముఁడై క్రొవ్వి
వీక్షావిహీనైకమాత్రావధూతాంతకు న్నిన్నుఁ గన్నాని రప్పింప నుప్పొంగి
దర్పించి క్రీఁ చుందనం బొందుచున్ మందభాగ్యోదయత్వంబునన్ బన్ని జన్నం
బు సేయంగ నంగీకృతోద్యోగియై యున్న మిన్నఁడి కందర్ప దుర్వారదోర్గర్వ
సర్వస్వసంహారవిద్యాసముద్యుక్తనేత్రింబుతోఁ జిత్రచిత్రోన్నతిం బొల్చి పె
ల్పన్ జగత్కంపశ్రేణియై తూలునుద్యజ్ఝటాశ్రేణితో నేణభృత్ఖండమల్లీప్రి
సూనోల్లలద్దండభాగంబుతో భోగపట్టాంచలోదంచదుద్దండమాణిక్యరేఖామ
యూఖావళీకీర్ణనిర్నిద్రచక్షుశ్శ్రవోహారపుంజంబుతోఁ గంజగర్భాండగర్భప్రభేద
క్రియాభీమభూమాదనిక్స్వామజోద్దామశుండాభచండోజ్జ్వలన్మండలాగ్రాదిదీప్తా
యుధస్తోమసమ్మోహితారాతిదృగ్వ్యూహబాహాసహస్రంబుతో దుస్సహంబై
మహోత్సాహమై సాహసాధిష్ఠితంబైన శ్రీవీరభద్రాకృతిం దాల్చి సన్మానముం
గన్నని న్నింతవాఁడైన నింతంతనంజాలునే కాలకంఠా! మృకండీరవోద్రేకవిద్రా
వణాముక్త్యవిద్వేట్ఛిరఃపద్మపూజావిరాజత్పదాంభోజ! యంభోజసంభూతమూ
ర్ధంబు భిక్షాటనప్రక్రియాపాత్రగా గోత్రభృత్తూర్ణకంకాళముం దాళమై
యొప్ప చేయుట్టుగా దిట్ట యాశీవిషాధీశుఁ డంఘ్రిస్థలిన్ గండపెండేరరాజంబు
గాఁ బంజముల్ గ్రమ్మ శార్దూలపుందోలు పైఁ జాలఁగాఁ గ్రాల ఫాలాస్థివారం
బుతోఁ గంపగీవన్ మహాహీనముఖ్యంబుగా విశ్వచక్షుర్ఘృణాపాదియై సాశ్మ
శానంబు ధామంబుగాఁ జేసి యొయ్యారికిం దేరిమాడంగరానట్టిదట్టంపురూపంబుఁ
బ్రాపించినాఁడన్ ముక్తసంగుండవై భక్తియుక్తాంగుఁడై కొల్పుధీశాలికిన్
సౌమ్యావిస్ఫూర్తివర్తింతు వార్తార్తహారీ! పురారీ! విరూపాక్షా! పక్షీజచక్రంబు
లన్ జారునేత్రప్రితాబ్జంబులన్ వక్త్రపద్మంబునం గుంతలోత్తాలశైవాలజా
లంబునన్ బాహువల్లీమృణాళంబులన్ బంధురోష్ఠాచ్ఛబంధూకపుష్పచ్ఛ
టన్ మందహాసామృతస్యందడిండీరసారంబునన్ నిమ్ననాభీశుభావర్తగర్తంబు
నన్ గోమలోచ్చైర్వళిచ్ఛేదవీచీసముల్లాససౌభాగ్యయోగంబునన్ నిత్యలక్ష్మీని
వాసోన్నతం బస్ఫురత్సైకతాభ్యున్నతిం బాదకూర్మస్థితిన్ బేర్మిమత్తిల్లు నీ
హార శైలాత్మజాకాసరోజాకరంబున్ మహాకేళివాంసంబనై లో రితం
సాగతుల్ గ్రోలఁ గ్రీడించువారిశం బ్రసూనేషుకోట్యర్బుదామందసౌంద
ర్యధుర్యున్ని నుం గొల్చుపుణ్యుల్ విపశ్చిద్వరేణ్యుల్ గదా చూడఁ గాఁడాం
కలన్యూర్తనీహారధామా! సుధాధామ! రామాకుచాభ్యంతరం బెట్లు నీ కుస్కుపట్టె
యొక్కనే నీకుఁగట్ట న్మదేభేంద్రచర్మంబె? శర్మప్రదా! నిర్మలాత్మా! భవా

నీమహత్త్వంబు నిర్ణీతముఁజేయ గీర్వాధురుఁడుం జాలునే? నేత్రికర్ణశతల్పాభు గా! భక్తకల్పా! సుధావిస్ఫూర్జల్పా! అద్వ్యం బచింత్యం బనింద్యం బభేద్యం బసాధ్యం బబాధ్యం బనూనం బహీనం బనంతంబునై యొప్పు నత్పుణ్యాకారం బునం జేసి యాలోకసాధ్యంబుగాఁ దోఁచె వాచంయమిధ్యేయమూర్తీ! కృపాధారకీర్తీ! నమస్తే నమస్తే నమస్తే. 28

చ. అని కొనుఁ బ్రస్తుతించుమనుజాధిపు మెచ్చి యుమాకళత్రుఁ డి ట్లనియె ధరాధినాథ వినుమా యనుమానము మాని నీవు కో రినవర మెద్దియైన వివరించి రయంబున నిత్తు సత్తుగా నను నలరించుభక్తులు గనం దగరే తమచింతితార్థముల్. 29

మ. అనినం బ్రాంజలియై నృపాలుఁడు దయాయత్తు స్మరహాదేవుఁ బ ల్కు నుమానాధ! గిరీశ! చంద్రధర! నాకున్ సద్వరం బిచ్చితే ని విరాఘూటశరప్రతాపుని హిమానీశుభ్రకీర్తిప్రియుం జనతారక్షణదక్షు నిమ్ము తనయున్ సత్యాకరున్ శ్రీకరున్. 30

క. అనియనుకు శివుఁడు నీమనమునఁ గలకోరిక ఫలించు భూవర! కో నీ వనితకు నిమ్మని కల్పక,జనితంబగుఫల మొకంటు జనపతి కొసఁగెన్. 31

చ. ఒసఁగినఁ దత్ఫలంబు మనుజోద్వహుఁ డాదరమొప్ప నది వె క్కసముగభక్తి మ్రొక్కిఁ గఱకంఠునకున్ సతితోడ నంత స ద్వ్యసమవిలోచనుండును సురాసురయక్షసమన్వితంబుగా విసవిస నక్షిపద్ధతికి విందగుచందము మానె వర్యోమవీథిన్. 32

మ హరదత్తంబగు కల్పవృక్షఫల మార్యస్తుత్య! విశ్వంభరే శ్వరుకాంతామణి ప్రాణవల్లభునిజాజ్ఞాసంగతిన్ నేమ మొ ప్ప రుచిన్ లోఁగొనియెన్ సదాశివు మనఃపద్మంబునం జేర్చి శ్రీ కరమై యొప్పినఁబుడ్ దనయాకాంక్షాయుక్తి మత్తిల్లుచున్. 33

వ. ఇట్లు సఫలమనోరథుండై యమ్మహారథుఁడు నిజనగరోన్ముఖుండై యొక్కనాఁడు. 34

సీ. భక్తవత్సల! విశ్వభర్త! శంకర! నాదు,కోర్కి యీడేర్పుమీ కొంకులేక అన్నపూర్ణాదేవి! యంబ! సైకతనితంబిని! నన్ను రక్షించుమీ ప్రియముగ డుంఠివిఘ్నేశ! యేతక్కెత నున్ముఖవృత్తి, నొందుమీ ననుఁ బ్రోచునోరిమ గలిగి యఖిలలోకనమస్య! యాకాశగంగ! నిర్మలమూర్తి! యొసఁగుమీ మహిమ నాకు

గీ. రమ్యమతులార! యీపరివార్తలార!, యీరిమసంకల్పసిద్ధి చేయుండు మిమ్ముఁ
వ పిలిచి యున్నాళ్లు చల్లఁగా నిలిచినాఁడ, నరుగుచున్నాఁడ మీయాజ్ఞ నాత్మపురికి.

గీ. అనుచు నాబాలగోపాల మవనిభర్త, యరుగు కాశికలో నున్న యందఱికిని
బెద్దపిన్నతరంబునఁ బేరుగ్రుచ్చి, చెప్పి గమియించెఁ దానేలుసీమఁగుఱిచి. 36

సీ. నలినాక్షితోఁ గాంచనస్యందనం బెక్కి, పెంపెక్కి భూజాభభేదనుండు
వారణరథహయవరభటాత్మకమైన, బలము పార్శ్వంబుల బలసి కొలువఁ
గౌండిన్యమునిలోకమండలాధిపుఁడు, తనదువృత్తాంతంబుఁ దగినయట్లు
తేటతెల్లఁగఁ జెప్పి దీవించి యమ్మహామహుఁడు పొమ్మన సంభ్రమమునఁ గదలి
గీ. చని మనోహరరత్నకాంచనవిచిత్ర,బహుపతాకాభిరామంబుఁ బటువినోద
పూరితము నైన తనపురంబునకు వచ్చి, మరల వహియించె గహ్వారి గురుభుజమున.

ఉ. సాగరసప్తకీవ్యతరసాసరసీరుహలోచనం గృపా
సాగరుఁ డానుధాంశుకులచంద్రుఁడు క్రమ్మఱ నేలుచుండె నా
నాగజదంతకాంతుల సారెకు నాత్మవిశుద్ధకీర్తి నా
నాగతులన్ విలాసవశనాట్యము చూపుచునుండ నంతటన్. 38

క. గిరిజావల్లభకరుణా,పరిణామసమగ్ర యగుచుఁ బతిదేవత భూ
వరురాణి గర్భవైభవ,పరిశీలిత యయ్యె సకలబంధులు నలరన్. 39

మ. పలుకం బారెఁ గపోలపాళికలు పైపైఁ దోఁచె జాడ్యంబు చ
న్నులఁ జొంకంబు ఘటిల్లె సోగలగుకన్నుల్ వెల్లగాఁ జొచ్చె నా
గ్గులు విచ్చెన్ వళిభంగముల్ నరులపైఁ గోర్కుల్ దమింబాసె న
గ్గలమై చిట్టము లుట్టఁగాఁ దొడఁగె రాకాచంద్రబింబాస్యకున్. 40

మ. కలగాంచుం దమయంతి శూలధరుఁడై కన్పట్టు బాలుండు పొ
త్తుల నున్నాఁ డని యాలకించు బయలం దోతెంచు గంధర్వగీ
తులు కైలాసవసుంధరాస్థలమునందున్ గొల్వ గూర్చుండఁగాఁ
దలఁచుం బాలిక చంద్రశేఖరకళాదర్పస్ఫురద్గర్భయై. 41

మ. సరి నంభోనిధివేష్టితాఖిలధరాచక్రాభిరక్షావిధా
చరణుం బుత్త్రకుఁ గానఁగాఁ గలవరో నా తాస్యకుం దోఁచు ని
ర్భరతన్ జిత్తమునందు శత్రువనితాఫాలస్థలీకుంకుమో
త్కరముద్రాహరణప్రవీణఖరఖడ్గప్రాప్తిపైఁ గోరికల్. 42

చ. తలుచరిసొమ్ములన్ వెలుకఁ జారుముఖాబ్జముఁ గ్రమ్మ నూర్పులన్
దొలకుల నిండుకుక్షియును దుమ్మెరబోదలతో డితమ్మెమై

గ్గల వగునీలమాచుకయుగంబునఁ బొల్చుపయోధరంబు ల
త్యలసకటాక్షము ల్గలిగి యంగన చూ పలరించు భర్తకున్.

సీ. అమృతాంశుకళలవనాయతవసంతాగమం, బరిపీరజయుగర్వహరణముద్రి
నిఖిలబంధుసరోజనీరజా ప్తమరీచి, శాంభవతేజఃప్రచారవీధి
అహిరాజభారనిగ్రహము క్తికారణం, బాశాధిపతినిజాశావ్రతంబు
ప్రియసఖీవీక్షణోచ్ఛ్రయనవసంపల్లక్ష్మి, కల్పకల్పితలతాపల్లవంబు
గీ, వనఁగఁ బాపట్టి పొదలె నొయ్యన దినంబు
దినమునకు వృద్ధిఁ బొందుచు గొనబు మిగిలి
సాధుసంస్కారసంతతిసంస్కృతంబు
వనితగర్భంబు సౌభాగ్యవర్ధకంబు. 44

ఉ. ఐదు శుభగ్రహంబు లరుహాంశుని గూడుక యుచ్చగంబులై
పొ్రిది వహింప సొంపుగలపుణ్యదినంబున రాజురాణి శా
తోదరి గాంచెఁ బుత్త్రి నతులోజ్జ్వలదీధితిమిత్త్రు విశ్వర
క్షాదితకారిమూర్తి ప్రభుశక్తిసమాశ్రితభాను కై వడిన్. 45

వ. అంత. 46

సీ. వినుతిపావనజలంబున మజ్జనము చేసి, కమనీయపట్టవస్త్రములు గట్టి
మాహూర్తికులచేత మార్తాండముఖశుభగ్రహములయునవద్యగతులు దెలిసి
తరతమభావంబుఁ బరికించి పుడమివేల్పులకు సువర్ణంబు భూరిపెట్టి
పంజరంబుల నున్నపక్షుల బందీలహస్తుల విడిపించి యాగ్రభంగి
గీ, వినుతదానంబు లొనరించి యనుఁగుఁజెలుల, యట్ల నట్టింటఁ బగవారి నాదరించి
నగరదైవముల నర్చనాసమృద్ధిఁ, దనిపె సుతజన్మదినమున ధరణివిభుఁడు. 47

ఉ. సంచితపుణ్యశాలి నృపచంద్రకళాధరణుండు దా విశే
షించియు శేషహారునకుఁ జిత్రమణీకృతతోరణంబులున్
గాంచనదీపశాలికలు గ్రామములున్ బహువస్త్రపేటికల్
చంచలనేత్రలున్ దనయుజన్మదినంబున నిచ్చె వేడుకన్ 48

సీ. ఘుమఘుమనురుము నంకురితమా నూతన,మణి వహించువిదూరమహివిసమునఁ
జిటులతపాత్రియము తోడి శీతాంశుపునిసొంపు,దలుకొత్తునపరదిక్తటి తెఱఁగునఁ
గొదమరాయంచ సమ్మదమున విహరించు,చెలువంబుఁ దలమోచుకొలనికరణి
నవకమై తలుకొత్తునఁ కట్టలంబుచే, వఱలుమోహనకల్పవల్లిపగిది

గీ. భానుకోంకారమును గూడి ప్రజ్వరిల్లు, విపులకుంచాకరీమంత్రవిద్యరీతి
భర్గకళ పూని దీపించు బాలుఁ బొదివి, మూర్తిఁ దనరారె నృపురాణి కువలయాక్షి.

చ. జగతి వరిష్ఠమూర్తిఁ దలఁగఁ జాలి భుజాభుజగాధినాథుపై
నిగుడుప: గల్గుపుణ్యగుణనిర్మలమూర్తి కరిష్ఠ మింతయున్
దగులు నె పాయఁగా కనువిధంబున వీడె నరిష్టసంగమం
బగణితభాగ్యలక్షణవిహారికి భూపతిముద్దుపట్టికిన్. 50

మ. పురుడుం బుణ్యముఁ దీర్చి శంకరపదాంభోజాతసంగంబు భూ
వరచూడామణి వల్లకీపతి నభోవాణీవశస్వాంతుఁడై
సురధాత్రీసురులం భజించి పిదపన్ సూనున్ ప్రభాభాను వే
దరవం బొప్పఁగ గుంజభోజుఁ డని యంతం బెట్టెఁ బే రున్నతిన్. 51

శా. గీర్వాణాహతమర్దలధ్వనులు గ్రైన్ సర్వదిగ్వీధి గం
ధర్వీగానము తానమానములతోఁ దాఁ స్థితిం దోఁచె స
ప్తార్వావ్యోతము నిర్మలంబగుచుఁ గాయం జొచ్చెఁ బాథోధియం
తర్వైశ్వావరతాపమున్ వదలెఁ దశ్నామోక్తికాలంబునన్. 52

సీ. ఆపాదమస్తకం బంగసంధులవెంట, దుసికిల నూనియ దోఁగ నంటి
ప్రత్యగ్రబింబికాపత్రిచుంబితమూగాఁ, బలుచగా నెమ్మేన నలుగువెట్టి
గాజుఁగొప్పెరలలోఁ గమ్మనీరున నూరు, తలములపైఁ జేర్చి జలకమార్చి
శివరక్ష యంచు మద్భిక జలంబులు గొన్ని, చుబుకమాత్ర మొగంబుమట్టుఁ ద్రిప్పి

గీ. యొయ్యనొయ్యనఁ గడియొత్తి యుగ్గుమాపి
తిరుగఁ దలయంటి చనుబాలఁ దేవిగొలిపి
నేత్రముల నంజనము నించి నిదురవోవఁ,
బాడుఁ బొత్తుల నవరించి బాలు ధాత్రి. 53

శా. నీలస్తంభవిజృంభితోజ్జ్వలహిమానీశుభ్రసౌధంబులో
నాలోలంబగుతొట్టిమంచమున నొయ్యంజేర్చి జోకొట్టి యా
య్యాలో జోంపల యంచు నాఁపుదురు శుద్ధాంతాబ్జపత్రాక్షు లా
బాలుం బాలశశాంకశేఖరకృపాపారీణు గారామునన్. 54

చ. తగినవిభుండు గల్గె నవి నాగుణిశాఖ మునిందెఁ గల్వపూ
మొగడలవిందువంగడము మంచటికిన్ మొనసాఁగె శ్రీనికిన్
బెగడుపిశాచభావమునఁ జేరుట మానెఁ గృపావిలాసవ
న్నిగమమహాప్రభావసునిశ్చితుఁడై నృపసూతి యొప్పఁటన్. 55

ఉ. ఉగ్గవనిట్టువల్కు విమలోష్ఠపుటంబులు విచ్చి సారెకుం
బుగ్గనవ్వు రెప్పకప పొందఁగఁజేయక చూచు దిక్కులన్
దగ్గతి జోలవాడెడుపదంతులపాటలు నాలకించు స
మ్యగ్గుణశాలి యైనమనుజాగ్రణిపుత్త్రుఁడు బాల్యసంపదన్. 56

మ. జడలై తూలెడుపుట్టవెండ్రుకలు రక్షామాలికాబంధముల్
మెడ శార్దూలనఖంబు ముద్రికలచే మేకొన్నహస్తాంగుళుల్
కడుఁ జూపట్టినమద్దికాయలును గల్గల్లుమఁ బాదంబులన్
నడుమం బల్కెడుగజ్జెలుం గలిగి కన్పట్టున్ గుమారుం డిలన్. 57

సీ. అలికపట్టికమీఁద నతులముక్తాఫలశ్రీకరంబగు రావిరేక మెఱయఁ
బాలబుగ్గలకాంతి మేలంబులాడుచు, మద్దికాయలతళ్కు ముద్దుగురియ
మణిబంధములయందు మాంసంబగుచేఁతఁ, గనుపట్టుహస్తకంకణము లమర
సిగ్గెఱుఁగని కటిసీమ నద్దిగలు గ్రుచ్చినగట్టిసాగు కాంచి జిగిదొలంక

గీ. తొక్కుఁబల్కుల నమృతంబు పిక్కటిల్ల, మాఱిపమంతయు లావణ్యగరిమ గాఁగ
నద్గులకు మస్తగోత్రంగ నల్లనడుమఁ, బడుచునవకంబు మీఱినపాయమునను.

సీ. ఇంతవైభవ మెద్ది హిమశైలనందనా, ప్రముఖనాథులు గన్నకొమరుసామి
కిమ్మహాసౌభాగ్య మెద్ది పులోమజా, హరిహయు లన్నజయంతమూర్తి
కీపాటిసిరి యెద్ది యిందిరామధుకైట, భారులు గన్నపుష్పాయుధునకు
నీలాగుగారవం బెద్ది కౌసల్యాద, శరథేశ్వరులు గన్నఖరవిరోధి

గీ. కిట్టిగోమున నుల్లసిల్లెట్టు దేవ
కియును వసుదేవుఁడును గన్న కేళిమనుజ
విగ్రహుఁడగు త్రైలోక్యవిభుని కవఁగఁ
బెరుఁగుఁ బుత్త్రుండు జనమనఃప్రియ మెలర్ప. 59

గీ. అరఁటిపండన నడుగెత్తు ననఘమూర్తి, చెఱకుఁగోలనఁ జేసాఁచుఁ జిన్నితండ్రి
యనుచు శుద్ధాంతకామినీజనులు చెలఁగి, నడపు దిద్దంగ నడుచు భూనాథసుతుఁడు.

గీ. నడుచుధర్మంబు పుడమిపై నడుపవేని, తొలుకుఁబలుకువిరోధులబలము లొలుకఁ
బ్రోది సేయక కొమ్మన బాడఁబొమ్మ, ననివివర్ధిల్లెఁ బ్రమథేశ్వరునినుతుండు. 61

గీ. జలధరమునకు సురధనుర్విలసనంబు, కుంభిరాజంబునకు మదోజ్జృంభణంబు
చంద్రునకు శారదారంభసౌష్ఠవంబుఁ, బోలె జవ్వన మారాజపుత్త్రుఁ బొడిచె.

సీ. మాంసలాంసద్వయీమహిమ ముక్కంటిసం, దెనమూఁపురమునకు నసుఁ గనంగ

దిగిభశుండాదండదీర్ఘహస్తంబులు, భూమిజయస్తంభములో యనంగ
శాస్త్రదృష్టికృతార్థచారులోచనములు, సిరికిఁ బద్మంపుఁబుటోవరులో యనఁగ
సాలమానమున నుత్తాలోచ్ఛ్రయంబైన, రూపు పౌరుషకులపోత్రి వనంగ

గీ. క్షత్రధర్మంబు దాన సాక్షాత్కరించి, యుజ్జ్వలాకారసంపద నొందె ననఁగ
సర్వజనతావిలోచనపర్వ మయ్యె, రాకుమారుండు యౌవనారంభవేళ. 63

సీ. లబ్ధవర్ణశ్రీవోలంకారశేఖరమై, భాసిల్లు నాడినభాషణంబు
హరిణలాంఛనజూటచరణాంబుజములకు, రోలంబపాకమై వ్రాలు మనను
హరికంఠకరిదంతపరిఘాతరములకు, బలువెండితోడవులై వెలయుఁ గీర్తి
దర్పితాహితరాజదావానలమునకు, ఘనవర్షధారయౌ ఖడ్గధార

గీ. పరిమరయాచకలోచనోత్పలములకును, విమలచంద్రాతపంబగు వితరణంబు
గండుమీఱుచు నారాజగంధకరటి, భాగ్యసౌభాగ్యవైభవోద్భాసి యగుట. 64

చ. చదువక వేదశాస్త్రములు సర్వము దెల్పఁగఁ జేసె సాధువం
గదియఁగ వెచ్చి వచ్చె ననికార్ముకచర్మముఖాస్త్రశాలలం
బొదవ నొకప్పుడుం దడవకుండినఁ గానకళావిలాసమున్
గొదువ యొకింత లేక ఘణికుండుపంపున రాజసూతికిన్. 65

సీ. ఎట్టిపల్కులనైన నింతశంకరకథా, సౌరభం బుండిన సమ్మతించు
నేచందమునసైనఁ గాచి చక్కనచేయు, శితికంఠుధర్మంబు శిథిలపడినఁ
బనుబిడ్డనికినైనఁ బట్టి తత్త్వముఁ దెల్పు, హరుఁడె దైవంబని తెరవు ద్రొక్కు
శివభక్తుఁడు కోరి యీరాని యీగికఁ, ద్రోయు కిచ్చును దృణప్రాయముగను

గీ. వారిధిఁ దోఁచు బుద్బుదప్రాయమట్లు, త్రిజగములు భర్గతేజోబ్ధిఁ దేల నెఱుఁగు
గర్భశైవుండు కలిదోషగర్వహరణ, భూరిసత్కీర్తి శ్రీమంజభోజమూర్తి. 66

శా. మత్తారాతినృపాలకంధరలు దున్మింపం బుట్టి క్రొన్నెత్తురున్
హత్తన్ జిప్పిలుచెమ్మఁగ్రమ్ము నసిధారాధ్వంబులే మెట్టి యా
ద్వృత్తిన్ వమ్మును జిక్కవాఁడ సమిద్వీథిం జయశ్రీతదా
యత్తత్వంబు వహించి చిత్రఘటనావ్యాపారపారీణుఁడై. 67

సీ. తడవిండ్లవగ మాని తడవిండ్లవగ బూని. మందోదయుండయ్యె మగధభర్త
కదమంచు నడవంగఁ బదమంచు లవియంగఁ, గుసుకభ్యసి మనాకురువిభుండు
ఆలము తెత్తుటడించి యాలములొప్పఁగఁ బొంచి, వనవాటికటు నేఁగె వత్సరాజు
కలను సేయుచునింబు కలనులేక బలంబు, నెతిఁదప్పి దిటదప్పె నిషధనాథుఁ

గీ. అహహా! ఫాలాక్షకీలాధారాగ్రకాంత, సుభగమహోఖడ్గవల్లరీసఖభుజాహి
సార్వభౌముండు ధైర్యసుపర్వకాద్రి, రాజకంఠీరవుఁడు ముంజభోజు కలిమి 68

శా. మెట్టం డెన్నఁడు నుగ్రధాటి రణకుంభిస్యగ్రభాగంబులన్
బట్టం డెన్నఁడుఁ గేలఁ జాపలతటిత్ప్రఖ్యోగ్రబాణంబుతో
ముట్టం డెన్నఁడు మండలాగ్రము జయాంభోరాశి భూభర్త దా
వట్టిం గొట్టము సేయుచుండుదురు నిర్వీర్యాత్ములై శాత్రవుల్. 69

గీ. స్ఫటికశిలయందుఁ గలయంగఁ బ్రతిఫలించు
దానవధ్రుఁబూవకెంజాయతగుకుపోలెఁ
దండిగుణసాగరమూర్తి తనయునందు
నాఁడునాఁటికిఁ బర్వికొనంగ వచ్చు. 70

చ. భసితము వామునేరుకులుఁ బచ్చికరీశ్వరకృత్తి వేఁడిబ
ల్వసముఁ గరోటిపాత్రికయు వృద్ధవరంబగు నుక్షరాజమున్
నొసటివిలోచనంబు విడనాకి శుభోజ్జ్వలలక్షణంబులన్
బసనటియించుశంకరునిభాతి మనోహరమూర్తి పొల్పుగన్. 71

సీ. పరమపావనమనఃపంకేరుహమునకు, హాళగాధ పరిమళవ్యాప్తి గాఁగఁ
గమనీయసత్కీర్తికల్పవల్లికిఁ బ్రసవ, విభుఁడు పెన్మొగకటి పేరుగాఁగ
మానితనిజభుజామందారశాఖకు, దానోదకము పూవుఁజేనె గాఁగఁ
బ్రబలితనానానూత్నగుణరత్నముల కీశ, భక్తసన్నములు నిక్షేపమ్ముగాఁగ
గీ. మండలాగ్రవలమునకు మత్తవైరి, గేహినీబాష్పధారలాజ్యాహుతులుగ
వసుమతీశ్వరకోటీరవజ్రకళిక, రాజనందనుఁ డొప్పు మహాంశముగను. 72

శా. ఆరాజన్యకులావతంసము భుజాయత్తాసికాలాహిచేఁ
గ్రూరారాతులప్రాణవాయువు భరముల్ గ్రోలించుచో నెక్కుఁడ
న్నారీలోచనపద్మపత్త్రములలోనం బల్విషం బిట్టిచి
తారంభం బతఁ డందెకాఁక మతి యొండైనం (గవం) బోలునే. 73

గీ. జలజవదనలు మీనలోచనలు చక్ర, వాకవక్షోరుహలు నైనవసుమతీశ
కన్యకాసింధువులు పేర్మి గడలుకొనఁగఁ, జెట్టపట్టెరి లక్షణశ్రేష్ఠ వరుని 74

చ. వినయమునన్ వివేకమున విక్రమసంపద సాధులక్షణం
బునఁ గొదయింతలేక ఫణిభూషణు సత్కృప గల్గి విశ్వభూ

జననుతిపాత్రునిం బలర సాగరకాంచికి నాథుఁ జేసెఁ ద
జ్జనకుఁడు శైలదంతికిటిసర్పవిభుల్ ప్రమదంబు నొందఁగాన్. 75

క. ప్రియమునఁ గొంచెమయినన్, న్యాయము భుజశక్తి నరవరార్యుఁడు మిగులన్
గాయు దవానలకీలా,ప్రియపరిబలప్రతాపబహుళాతపముల్. 76

గీ. ముదితయౌవటభూజమునందున మూలబలము
పదిలముగ నూడ లోయన్యత: గది యారీతి
జరఠనృపుఁ బాసి తత్పుత్త్రిఁ జరణుఁ బొడవ
మూకప్రియయి యొందంద మిట్టి కొలువ. 77

క. తల్లిగల పిల్లలకైవడి, బల్లిదుఁడగు నతనిబాహుబలమున ధరలో
నెల్లజనులు మోదించిరి, చల్లనయౌ రామరాజ్యసౌఖ్యముఁ గనుచున్. 78

క. నగవరుఁ డేల "శతాయుః,పురుష" యనెడువేదవాక్యమునఁ బ్రజ బ్రదుకున్
ధరఁ గొఁద్రవేయుఁ బండుచు, దొరఁకున్ వర్షంబు సావితో నెయ్యేడలన్. 79

క. వ్యాత్ప్రథమేచక యాచూర్యను, దత్వార్థివృద్ధయాష్టి ధవళయశ్రీ
సుత్ప్రదించున్ బ్రిధరి,పూర్ణలగంధిస్మితంబు నాగిరి నమ్మకొనన్. 80

క. వారుఁడు జగంబుల నుండఁగ, వారునందు జగంబు లుండ నాత్మ నెఱిఁగి భా
సురవిజ్ఞానాంబుధి యా,పురందరుఁడో యనఁగ మొంజభోగుఁడు వెలయున్. 81

క. సుతనుగుణశాలి యగుతన,సుతునంతు ధరిత్రి నిలిపి సొబగొందుచు వా
ర్ధతిఁ గనుఁగొని వరమఖేశ్వరుఁ, డతివయుఁ దాఁ గాశికను నరిగెదు నెడలన్.

క. భవసంభవసౌఖ్యంబుల, చవు లొల్లక కుబుస మూడ్చుపాముపోలెన్
దవు లూడిచి వరమఖేశుఁడు, సవినయనుతుఁ బల్కె స్వచ్ఛందమూలోడన్. 83

చ. చదివితి నాల్గువేదములు శాస్త్రము లాఱుఁ దదన్యవిద్యలన్
సదభిమతోక్తదక్షిణల జన్నములన్నియు నాచరించితిన్
దుది నిను గూర్చి బంధుజనతో యజనూర్యనిఁ గంటిఁ బుత్త్రిఁగాఁ
గొదువ యొకింత లేక కనుఁగొంటి నిహంబునఁ గల్గుసౌఖ్యముల్. 84

గీ. చాలఁ దనిసితి నిందుల సౌఖ్యలబ్ధి
గరిమతోఁ గాలుకే లాడుకాలమునను
విశ్వపతి నీకుఁ గాశికాఖ్య భజించి
యుల్లమునను నున్న యందు కాతి యుండవలయు. 85

గీ. శైశవంబునఁ జదువును జవ్వనమున
భోగసక్తియు వార్ధకమున మునీంద్ర

వృత్తి నిలుపుటయును మీఁద విపులరోగ
కలన మై ద్రోచుటయును మనకులముసడక. 86

ఉ. కావున రేను గాశిఁ గలకంఠు భజించి సమస్తపాపవి
ద్రావణజాహ్నవీసలిలధారలఁ గ్రోఁగెదఁ బుట్టువుం దిగం
ద్రావుటకై మదుద్యమము దప్పదు నిక్కము మామకాజ్ఞ నీ
భూవలయంబు తొంటినృపపుంగవులట్టులఁ బ్రోవు నందనా!. 87

క. ద్రోహకు నిరంతరపుణ్యము, పరోపకారమునఁ గరము పాపము వచ్చున్
బరపీడనంబుచే నని, పరువడి నయశాస్త్రవిదులు పలికిరి వత్సా!. 88

క. కావున పరోపకారమె, జీవితములఁ జేయుబుద్ధి విడువకు పాపై
కావాసము పరపీడన, మా వీడుము తత్ప్రసక్తి యార్యస్తుత్యా!. 89

మ. నయకావ్యున్ మతిగీష్పతిన్ బ్రబలసేనాపోపసేనాని న
వ్యయగాంభీర్యపయోనిధాను శుచితావ్యాసక్తగాంగేయు స
త్యాయమపోద్భవు ధైర్యహేమగిరి సంఘాజామదగ్న్యుం దయో
దయరామున్ సచివాగ్రణిన్ బెనుపు తత్తత్కార్యసంసిద్ధికిన్. 90

గీ. గోపకుం డావు నల్లనఁ గ్రుచ్చరించి, యొయ్య నొయ్యన దుగ్ధంబు లొడుచుకరణిఁ
బ్రజలచిత్తంబు గందనిపగిది నడచి, ధర్మవర్తనమునఁ గాంచు ధనము లనఘ! 91

గీ. ఎంతయపరాధ మంతయు నెగ్గుసేయు, విధివిధం బెట్టులట్లనె వేల్పు లగ్ని
ఫలము చేకొను నందాఁకఁ బట్టినట్టి,పని విసర్జింపఁ గార్యసంభావ్యబుద్ధి 92

వ. అని ప్రమథేశ్వరుం డనేకప్రకారంబులఁ దనకుమారునికి నీతివిద్యాప్రకారం బెఱింగించి తనయుద్యోగంబునకుఁ బరితపించువతని నుచితవచనంబుల నూఱడం బలికి ధర్మపత్నితో నవిముక్తంబునకు నవిముక్తప్రయత్నంబునం జనియె నంత.

ఉ. తండ్రి విరక్తుఁడై మునిమతంబునఁ గాశికిఁ జన్నపిమ్మటన్
దండ్రియుఁ దల్లియుం గురుఁడు దాతయు దైవము నై మహిప్రజన్
దీండ్రపహింపఁ బ్రోచు నరదేవశిఖామణి వైరిమండలం
బాండ్రిను బిడ్డలన్ విడిచి యద్రిమహాగృహముల్ భజింపఁగాన్ 94

ఉ. ఆదిమశైవలక్షణసమాచరణాత్ముఁడు ముంజభోజభూ
మీఁదయితుండు వాదుల మేరగ మర్త్యములోక మేలుచున్
వాదులఁ బేదలన్ విభవసాంద్రులఁ జేయుచు నుండె యొక్కనాఁ
డాదివిపన్నదీమకుటు నాత్మఁ దలంచుచుఁ బల్కె నీక్రియన్. 95

క. ఈకాంతలు నీతనయులు, నీకాంతవరాను లెల్ల నెన్నఁడు ధ్రువముల్
గాకుండు టెఱిఁగి బుధులకుఁ, గాకోదరరాజహారుఁ గని మనవలదే? 96

క. చదివియు వివేక మెఱుఁగక, మదముఁ బారకథలు చదువ మఱచినమూఢుల్
గుడియింపవె యమకింకర,పదభిదురకఠోరఘోరపాతకములు తుదిన్. 97

క. శ్రీకంధరపదజలజా,లోకనవిముఖాత్మ లైనలోకులమొగ మా
లోకించినపాపజ్ఞుల కా,లోకింపఁగవలదె లోకలోచనమూర్తిన్. 98

క. అని తోఁపుమన్నయది నా,మనమున నల్లయ్య మమత మానదు సుతదా
రనికాయంబులమీఁదట, మునుకొని మున్నట్టికర్మములు సేసితినో. 99

క. ఈవిషయానుభవంబులు, పోవిడుమని తెలిపి చెప్పి పురహరుఁ గొలువన్
ద్రోవ కనుపించుపుణ్యుని, దేవుం గాఁ జూతునొక్క ధీమార్గమునన్ 100

క. సద్గురునాథకటాక్ష స,ముద్గతకారుణ్యలాభమునఁ గాక తగన్
హృద్గోచర లెట్లగు దివి,షద్గంగాధరపదాంబుజద్వయి నాకున్. 101

క. అహికంకణుపాదాంభో,రుహములు గనువాఁడ సద్గురునికృపకతనన్
విహాయింపఁగ నోపనిదు,స్సహసంసృతి యిదియు నొక్కసౌఖ్యముకొఱకే! 102

గీ. అరసి యెంతటి వారికి నందరాని,నీలలోహితపదమహానిధిఁ గనంగఁ
దత్త్వవిమలమైన దేశికోత్తంసుసదయమగు కటాక్షాంచలంబు దివ్యాంజనంబు.

గీ. చేవ సంసారభవముఖక్షితిజమునకు,పాపకలుషాంబునిధితారణంబునకును
ద్రోవ దుర్లభతరము త్రిదుర్గమునకు, శ్రీమదారాధ్యపాదరాజీవసేవ. 104

ఉ. కాయము శారదాంబుదనికాయముపోలెఁ దలంప నధ్రువం
బాయువు భిన్నకుంభగతమైనజలంబుగతిన్ వసించు నీ
ప్రాయము సత్త్వ నాఁ దగదు పంచమ(?)వాసగభోగ్య మింక నా
కాయజవైరిఁ జేరుటయె కర్జము నాకు గురూక్తిపద్ధతిన్. 105

క. ముక్కంటిమూర్తి యిదియని, యక్కజముగఁ దెలిపి చూపనేర్చుగురుఁడు నా
కెక్కడఁ గలిగెడి దైవము!, అక్కట నాప్రార్థనంబు నాలింపఁగదే! 106

గీ. అనువిచారంబుతోడ నన్యములు నెవ్వి,యును సమీక్షింప నొల్లక మనసులోనఁ
దగినదేశికు వరయు నద్ధరణినాథుఁ, డొక్కరే యిట్లు కలగాంచె నక్కజముగ.

గీ. అక్షమాలావిభూషితుం డమలజటుఁడు
సాంద్రభసితాంగరాగుండు శైవుఁ డొకఁడు
తెరువుఁ జూపంగ నరిగి భూవరుఁడు నడిచె
ఖండపరశునినగరంబు వెండికొండ. 108

వ. ఇట్లఖిలజగన్మండనంబగు నక్కొండలకెల్ల నధిరోహణంబు చేసి తదీయాంబులగు బహువిశేషంబులకుఁ బ్రతోషంబుఁ బొందుచుఁ గ్రోచి చని యథోచితవృ త్తాంతంబున నందికేశ్వరానుగ్రహంబు వడసి జ్యోతిర్మయంబగు వేతోజదమను దివ్యభవనంబున సొచ్చి సకలకళ్యాంతరంబులు గడచి యగ్రభాగంబున. 109

క. ఖరకరహిమకరవైశ్వా,నరదీప్తుల ధిక్కరించి నానాదిశలన్
బోరిఁబోరిఁ బొదివె శివునకు భీకరతేజము గాంచి ధరణీకాంతుం డంతన్. 110

గీ. అధికతరసంభ్రమంబున నంగకములఁ, బులకజాలంబు చెమటయు నెలకొనంగఁ
బొగడ దగ్గఱలోఁగి యబ్బూమివరుఁడు,చిత్రరూపంబువోలె నిశ్చేష్టుఁ డయ్యెఁ

గీ. ఇట్లు నిశ్చింతగంధియై నెట్టకేల,కు నరనాథుఁ డచలభక్తినతుఁడు గాఁగ
నవ్యహారోదారతేజంబు నక్షిమార్గ,మునకుఁ గొంచెముగఁ జేసి యనుపదంబు.

సీ. చందనోజ్జ్వలశివాసనమండలముఁ బోలు,వెలిగుబ్బమూపురం బలమువాని
కొండకుబ్బగు చక్కి నుండి కను నఖిలంబుఁ, దాఁగి యున్నచందంబువానిఁ
జెనుబాముదెగ్గఱంబున మించియయాచలావృతక్షితివోలె నమరువాని
ధవళితవర్ణసమ్ములసితుఁడై చంద్రకాంతహిమాచలమూర్తి హెచ్చువాని

గీ. జడలఁ దుఱిమిన కేతకీనిరయుడల యడితాను
నమృతసేకంబుచేతఁ బ్రకాశములు వడయు
విధుశిరోమాలికలు చేయుచు వేసపాత
మునకు మోదించువేల్పుఁ గన్గొనియె నృపుఁడు. 113

ఉ. అమునిమానసాంబుజహవీరమరాళు నశేషదక్షకా
స్వామిఁ ద్రియామయామరమాతృఁ బురుపతిప్రియమిత్రు జగన్నివాసు నా
కామునిపసరదబ్రహ్మళపాండురశరీరమహాస్వయాంతహు ఫా
లామృతభానుఁ గాంచి యాడె మహీరమణుండు మ్రొక్కుచున్. 114

క తనుఁ బ్రస్తుతించుభూవిభుఁ, గని కరుణారసము దొలఁక గౌరీవిభుఁ డ
ల్లనఁ జేరఁ బిలిచి యిట్లని, యె నిబిడదశనాంశువులు ముఖేందునిఁ బొదువన్.

క ఇటు ర మ్మర్భక! నీమది, ఘటియిల్లిన చింత విడువు కలిగాదు నీకున్
గుటిలభవబంధపాశ,త్రుటనసమర్థుండు సద్గురుఁడు వెదవనమా! 116

క. నాచేతఁ బనుపువడ్డై,వాచార్యవతంసుఁ డుద్భటాహ్వయుఁ డిపుడీ
భూచక్రంబున నున్నాఁ, డాచతురాత్మకుఁడు నీకు నగు గురుఁ డధిపా. 117

క. అనువృత్తాంతంబుం గలి,గినకలఁ గని మేలుకాంచి క్షితిపతి చిత్తం
బున నానందాద్భుతములు, కనుపట్టఁగ నుండె నంతఁ గడచని నిశియున్.

శా. ప్రాగర్వేళ సమస్తకృత్యములు నిర్వర్తించి ధాత్రీవిభుం
డాతారాధిపమౌళి రాత్రి కలయం దాయాయుఖండంబులం
బ్రీతిం బల్కినపల్కు లార్యులకుఁ జేపన్ జెప్పినన్ వారలున్
జేనోవీధుల విస్మయిల్లి నృపునాశీర్వాదముల్ మున్నుగాన్. 119

చ. పలుకుము రిట్లు వింటివె నృపాలశిఖామణి! నిశ్చలంబుగాఁ
దెలిసినవాఁడ వీవు భవదీయమనోరథముల్ ఫలించుటల్
తలఁప విచిత్రమే గిరిసుతాహృదయేశుఁడు భక్తులైనవా
రల కరచేరిలోనిసురరత్నము గొంగుపసిండి యారయన్. 120

క. కలలోనఁ గంటిఁ జందురి,కలభూషణు ననుట యొక్కకడిఁది యె నీకుం
గలదంభుభక్తి యేరికిఁ, గల దిప్పటికాలమున జగన్నుతచరితా! 121

వ. ఈవు కృతపుణ్యుండ వీవుతలంచినసంకల్పంబు నిర్వికల్పంబుగా ఫలియించు సం
శయంబు వలవదని ధరాబృందారకులు భూపురందరుచేత సంభావితులై యథే
చ్ఛంబుగా జని రంత మంజభోజుండు దాఁగన్నసుస్వప్నంబునకు నచ్చెరువందు
చు నిది నిక్కంబగునో కాదో యనుచు శంకరుండు నాపాలం గృపాలుం డగునో
కాదో యనుచు ననేకప్రకారంబుల మనోరథపరంపరాపరతంత్రుండై యుండె
నక్కాలంబున నొక్కనాఁడు ముక్కంటిమూసలిఁ దలమోచి. 122

సీ. పుట్టె నేగురుభర్త భువనాద్భుతము గాఁగ, నాగేంద్రహారుమానసమువలన
నుండె నేయాచార్యమండలేశ్వరుఁడు భూ,మండనంబగు ముదిగొండయందుఁ
గట్టె నేదేశికాగ్రణి చేతఁ గంకణం, బలఖేచరులదైన్య మడఁగయింపఁ
గాంచె నేయారాధ్యపంచాననుం డన్య,మతవిభేదనక్రియాచతురబుద్ధి

గీ. గరిమ నెలకొల్పె నేమహాయోగి యీఁడు
తగలకుండంగ ధర శైవధర్మస్థితి
యట్టి శ్రీయుద్భటస్వామి యరుగుదెంచె
రాజకుంజరుఁడగు మంజభోజుఁ గదిసి. 123

మ. భసితోద్ధూళితదేహకాంతులు శరత్ప్రాలేయభానుప్రభం
బస చేయన్ బహుశైవలక్షణములన్ భాసిల్లుట న్మూర్తి కాం
తిసముల్లాసము నాఁ దలిర్చి యట ధాత్రీనాథునాస్థానరం
గసమీపంబున నిల్చె నుద్భటుఁడు శ్రీకంఠాపరాకారుఁడై. 124

క. చట్టలుఁ దా నరకభవిం, బుట్టినకిరియఁ దేజరిల్లుపుణ్యుని గురురా
ట్పట్టాభిషిక్తుఁ గన్నుల,పుట్టువునకు ఫలము గాఁగ భూపతి గాంచెన్. 125

గీ. పాయకుండినవాఁడొ ప్రాగ్భవమునందు
వలపురారాతి సేవఁ దెలిసినాఁడొ
అట్లు వచ్చిన గురుమూర్తి నతఁడ యుద్భ
టాహ్వయుఁడు గాఁగఁ దలఁచె నయ్యవనివిభుఁడు. 126

మ. మన మానందరసామృతైకకలనన్ మత్తిల్లఁ గంఠీరవా
సనముం బూర్వనగంబుడిగ్గురవియోజం డిగ్గి సౌపౌఘమ
ర్దనమున్ దగ్గురుసార్వభౌమునిపదద్వంద్వంబుఁ గోటీరర
త్నవికారోల్లలదంశుమంజరులచేతన్ గప్పె రా జిమ్ములన్. 127

గీ. పరితోషుఁడై యిట్లు మాం పాహి పాహి పాహి
యనుచుఁ బాలకాంచితాంగుఁడై పలుకునృపతి
లేవ నియమించి యాగురులింగమూర్తి
పెట్టె శివరక్ష యంచు సంప్రీతి భూతి. 128

క. అహితాంతకుఁడగు ధరణీమహిళారమణుఁడు శంభుమానసపుత్త్రిన్
విహితసపర్యారచనాప్రహృష్టుఁ గావించె వినయభాసురుఁ డగుచున్. 129

సీ. శరదిందుచంద్రికాచారుపరిశాలబ్ధి, యఖిలదిక్కులు నిండ నమరువాని
దివ్యప్రసాదమానితదేహసంపత్తి, మించి చూపరుల బొంకించువాని
అతిశాంతనిజకటాక్షాంచలసామగ్రి, దలఁపులోపలిశుద్ధిఁ దెలుపువాని
అమృతధారార్ద్రవాక్యశ్రేణిఁ బశువుల, నైనఁ దక్షులఁ జేయఁ బూనువాని

గీ. పాపపుంజంబు హరియింప నోపువానిఁ, బుణ్యములప్రోవైనిల్లనఁ బొల్చువాని
సకలశైవాగమార్గలక్షణధురీణు, నలఘువిజ్ఞాను నుద్భటుఁ బలికె నృపుఁడు. 130

క. వింటి నటుకున్న యాముక్కంటికృప నిన్ను నేఁడు కౌతుక మొదవన్
గంటి భవాంబుధి గుప్పము,బంటి సుమీ నాకు నింకఁ బరతత్త్వనిధీ! 131

శా. ఆదిబ్రహ్మకపాలభూషణుఁ ద్రిమూర్త్యాత్మున్ శివున్ వహ్నిచం
ద్రాదిత్యానిలభూమయత్వభవయోమాయజ్వస్వరూపున్ జిదా
మోదున్ శంభు భజించి యోగిజనతాముఖ్యుఁడవై యున్ననీ
పాదాబ్జంబులు గంటిఁ బాశములచేఁ బట్టూడి శైవాగ్రణీ! 132

క. అజతుల్యాపారమహత్త్వము, నిజముగఁ దెలియంగనోపు నేర్పును గనమిన్
గుజగుజయగు నాచిత్తం,బు జనస్తుత! బుద్ధి చెప్పి బ్రోవవె నన్నున్. 133

క. అఖిలాత్మకేది యింద్రియ,సుఖమారుఁడ వాదిశైవచూడామణి వు
న్ముఖమంత్రిఫలుఁడ వాగమ,సఖబుద్ధివి దేవ! నీవు సామాన్యుఁడవే?. 134

ఉ. ఏమితపంబు చేసి పరమేశ్వరు నెక్కొయఁ గొల్చినాఁడనో
యే మునుపంటిపుట్టువున నిట్టిగురూత్తము నిన్నుఁ గంటి మ
త్కామిత మబ్బెఁ బాపములు గ్రాఁచితి ముక్తికురంగలోచనా
కోమలదృగ్విలాసములు గొల్లలు పట్టుదు నింకమీఁదటన్. 135

క. శివలింగము ధరియింపని, యవివేకికి నిహముఁ బరము నంద దనుచు వే
దవిదులు చెప్పఁగ విని విని, తపులుదుఁ జింతాభరంబు తత్త్వార్థనిధీ! 136

వ. కావున లింగధారణప్రకారంబును గురుశిష్యవర్తనంబును శివార్చనావిధానం
బును సవిశేషంబుగాఁ జెప్పి నన్నుఁ గృతార్థుఁ జేయవే యనుచుఁ బునఃపునః
ప్రణామంబులు గావించునృపసార్వభౌమునకు గురుసార్వభౌముం డిట్లనియె.

క. క్షితివర! నీయత్నము మెచ్చితి మల్ల తలంపు వలయు శ్రీకంధరుపైఁ
గృతపుణ్యుఁడ వీవు మహామతిగణ్యుఁడ వీశుభక్తి మరగినకతనన్. 138

క. ఈయంగన లీయాత్మజు, లీయర్థము లీదళంబు లిన్నియును దృణ
ప్రాయములు నేసి మదిలో, నాయిందూత్తంసు నిలిపి తద్ధృత మధిపా! 139

ఉ. భూరిసువర్ణపుష్పములఁ బూజ యొనర్చినవాఁడ వీవు కా
మారి మురారిబాణుఁ ద్రిపురారి మఖారి గజారిఁ జాపసం
హారి ననేకజన్మముల నష్టవిఘ్నం బొనగూడకుండినన్
వారిజసూతికైనఁ గనవచ్చునె శంకరుభక్తి భూవరా! 140

సీ. హరునకర్పింపనియన్నంబుఁ గుడుచుట, కుక్కలోచ్చిష్టంబుఁ గుడిచినట్లు
భవునకర్పింపనిపానీయము మానుట, మానక యాసవం బానినట్లు
శివునకర్పింపనిపుష్పదామ గ్రోలుట, కుణపధూపం బోలిఁ గ్రోలినట్లు
శంభుభక్తుఁడు గానిజడబుద్ధి నంటుట, గంటక చండాలు నంటినట్లు
గీ. పశుపతికిఁ గానిపుణ్యంబు పట్టుటయును, బాపములు సేయుయత్నంబు పట్టినట్లు
లనుచుఁ బ్రాజ్ఞులు విజ్ఞానమతిశయిల్ల, నన్ని తెఱఁగులఁ బూజింతు రష్టమూర్తిఁ.

క. ఉత్తమకులజుండై గుణసత్తముఁడై వేదశాస్త్రవరశబ్దార్థా
యత్తమతి నిజముగల లోకోత్తముఁ గురుఁ జేరవలయు నుర్వీనాథా! 142

క. శ్రద్ధాభక్తిసమృద్ధిఁ బ్రసిద్ధుండై చెప్పినట్లు చేయుచు నెందున్
క్రుద్ధుండుగాక శాంతియు, సిద్ధాంతము నేయువాఁడు శిష్యతకుఁ దగున్. 143

క. శివదీక్ష లేక మోక్షముఁ, దవులఁడు జనుఁ డెంతవాఁడుఁ దనయంతనె యు
ట్లవుఁగాన భక్తిగలిగిన, భవదూరుఁడు లింగదీక్ష ధరియింపఁ దగున్. 144

సీ. ధరణీశ! విను లింగధారణంబునకును, వివరింతుఁ గాలంబు విశదఫణితిఁ
గడుయోగ్యములు శరత్కాలవైశాఖముల్, జ్యేష్ఠఫాల్గునమార్గశీర్షసంజ్ఞి
తంబులు నెలలు మధ్యమములు మాఘంబు, నాషాఢమాసంబు నగుఁ గనిష్ఠ
ములు చైత్రమును బుష్యమును భాద్రపదమును, శ్రావణంబును నవరంబు లయ్యె
గీ. నుత్తమంబగు సూర్యచంద్రోపరాగ
కాలముల నిందిరంబగుకాలమైన
ధవళపక్షంబు బహుళపక్షవశమైనఁ
బంచమియును గ్రాహ్యములు సుమ్ము భవునిఁ బూన. 145

గీ. చవితి నవమిని షష్ఠి సప్తమిని బున్నమను జతుర్దశి దీక్షకు ననువు గాదు
కడమతిథు లుత్తమములు శంకరు భజింప, నింకనక్షత్రసౌభాగ్యత నేర్పరింతు.

సీ. మంచిది రోహిణి మఖ లెస్సయది యుత్తమము పునర్వసువు పుష్య మగుహితంబు
మృగశీర్షమును గ్రాహ్య మగు హస్త పరిస్తుత్య పథితంబును మ్మనూరాధ యుత్త
రోత్తరాఫల్గును లుత్తరాషాఢయు, శాస్త్రోక్తములు సాధుసమ్మతములు
రేవతి ముఖ్యంబు భావింప మూలయు, నస్వాంబు హరదీక్ష కవనినాథ
గీ. తానులందునఁ జరమైనరాశి విడిచి, మానితంబగు నచలితంబైనయదియ
గురుబుధోదయకాలంబు లురగహార,ధారణమునకుఁ దగఁ బాపదూరగతుల. 147

చ. ధరణిప! ఇట్లు దోషరహితంబగుకాలమునందు నంబికే
శ్వరు ధరియించుపుణ్యుఁడు రసాస్థలిఁ జేరెఁడుబంటి డొల్పి పెం
పరయఁగఁ బూర్వశాంనువున నానుషిరాస్యముఁ బూడ్చి యందుపై
నిరవుగ నొక్కవేది రచియింపఁదగుఁ నలుమూల లేర్పడన్. 148

క. ఆయరుఁగుమీఁద వాఁకిళ్లాయతముగ నాలు గమర నతిరమ్యముగాఁ
జేయందగు శృంగారా,ధేయంబగు మంటపంబు ధీరవిచారా! 149

క. విలసితగోమయజలముల, నలికిన సన్మంటపమున నైదగునగ్గం
బుల దియ్యముచే స్థండిల, ములఁ బఱపఁగవలయు నుజ్జ్వలాలంక్రియతోన్. 150
గీ. మహితపుష్పోపచారసామగ్రిచేత, నిగ్గుదేరెడి ముత్యాలముగ్గుచేత
ధూపదీపాక్షతాదిబహూపచార,రచనచే నొప్పునందు సంరంభ మెసఁగ. 151

ఆ. కనకకృతములొండెఁ గాక వెండివయొండెఁ, గాక రాగివొండెఁ గాక మృణ్మ
యంబులొండెఁ గల్గినవి పంచకలశంబు, లమరమూర్తి నిలుపనగు నరేంద్ర! 152

ఉ. అలఘునవాంశుకాకృతములై తగుతత్కలశంబు లన్నిటిం
గొలఁకునఁ జేర్వనం గలయఁకుత్సితతోయములందు వేళకుం
గలయవి మంత్రపూర్వకముగాఁ గొని నిండఁగఁ బోసి వానిలో
పల మణు లెవ్వియైన నిడి పై నవతంతుగవాక్షముద్రికల్. 153

క. సవరించి చూతపల్లవ,నవదూర్వాంకురకనత్కనకవారదళా
దివిశేషభద్రవస్తువు, లవిరళముగ నిలుపవలయు నందులలోనన్. 154

వ. ఇట్లు తీర్థాంబుపూరితంబుగాఁ దక్సమంచితకలశపంచకంబున «ఓం హంసస్సర్వ»
యనువేదమంత్రం బావహించి సకలమంత్రసారంబును మునిజనమనఃకమలకర్ణికా
పుష్పంధయంబు నగుపంచాక్షరం బుష్మ్రుఖంబుగావించి యీశానతత్పురుషాఘోర
వామదేవసద్యోజాతంబు లనంబరఁగువామదేవువదనంబులకు నలంకరణంబులై
యొప్పను నాలుగు నెనిమిదియుఁ బదుమూఁడు నెనిమిదియు ననఁగలుగుసంఖ్యాం
ప్రఖ్యాతంబులై విశిష్టంబులగునయ్యష్టాత్రింశత్కళాసంస్మరణంబు సేయుచుఁ
బూర్వోక్తంబగుతండులస్థండిలంబున నుత్తరాభిముఖుండై గురూత్తముండు కృ
తహోముండును, స్వస్తికపరిశస్తుండును, విభూతిపట్టభాసురుండును నగుశిష్యు
నకు నంగన్యాసకరన్యాసంబు లాచరించి త్రివారంబు తత్కలశవారి నతనియుత్త
మాంగంబు ప్రోక్షించి యక్షణంబ. 155

సీ. ఆపంచకలశంబులందు నొక్కటి శివకుంభంబుగాఁ బూని కోరి తీర్థ
సలిలధారలు చల్లి తొలఁచి గంధాక్షతంబులచేతఁ బూజించి నలువెలఁగుల
నాల్గుకుండలు నించి నడిమికుంభంబున, క్షీరంబు పోసి ప్రాచీస్థితంబు
దక్షిణస్థితము నుత్తరసంస్థితంబును, బశ్చిమస్థితమునై పరగువాని

గీ. తోన బెరుఁగును నెయ్యిని తేనియయును,బలచదారయుఁ గ్రమమునఁ జాదుకొల్పి
హెచ్చు యష్టాంగధూపంబు లిచ్చి శంఖ,కాహళాదికములు మ్రోఁతగడలుకొనఁగ.

వ. స్వస్తికవిస్తృతంబగు కూర్మాసనంబు నిర్మించి ప్రాణప్రతిష్ఠాగరిష్ఠంబులగు మం
త్రంబులు తంత్రపూర్వకముగా నుపన్యసించుచు శంఖముద్రాముద్రితకరాంబు
జుండై తచ్ఛిష్యు నుద్దేశించి «అవయో స్ప్రిద్ధిర» స్త్వమచుఁ డస్మస్తంబు హ
స్తంబునం గు స్తరింపుచు «నయమ్మే హస్తో భగవా» ననువేదమంత్రంబులోడ
నిరంధ్రతేజోవిరాజితంబును అశేషపాశతుత్రటనాకర్తృణిమూర్తియును, విజ్ఞా
నపరిజ్ఞాపరిదర్శనదీపాంకురంబును, గంధపుష్పాద్యుపచారపూజితంబును హృద్య

నైవేద్యప్రవహ్నష్టంబులను జ్యోతిర్లింగంబును "నకారాదివ్యయోజరయే" త్రమునం బుష్పాంజలిపూర్వకంబుగా వినయైకధురీణుండగు నతనికి సద్గురుండు ప్రాణలింగంబు చేయుచుల్లయును నిజ లింగధారణ ప్రకారంబు. 157

క. అన విని హర్షప్రఫుల్ల కనంగొనలం దళుకొత్త రాజు గురురాజునకుం బునరభివాదనములు ధృతి, నొనరిచి యిట్లనియె వినయ యుతమానసుండై. 158

చ. తెలిసితి లింగధారణవిధిం గురువల్లభ! గుర్వనుజ్ఞకుం దొలంగక శిష్యుం డెల్లపుడు ధూర్జటిలింగము గట్టి తావులం దెలకొనం జేయంగావలయు నీమది నర్గణించి యాదరం బొలయంగం జెప్పవే యనుడు నుద్భటుండుం నృపుం బల్కె నీ క్రియన్. 159

సీ. పాక్కలందున్నైన భుజమధ్యమునన్నైనం, గేలుదమ్మినైన మౌళినైనం గంఠసీమనైనం గట్టకొంతు ధరియింపంగ దగు నృపాల! వాళ్ళదిగువం దక్క. 160

క. నావుడుం దద్గురుమణితో, భూవిభుం డిట్లనియె భోగిభూషణ యమృత ప్లావిత యగునీవచన, శ్రీ వీనులంబోరసెం గంటిం జిరసౌఖ్యంబుల్. 161

గీ. భక్తులకువారియెడం గల్పపాదపంబు, పాదపగనియున్నని నొప్పియుడంగ వెలవ భవితరు హారిత్వధారణపారిప్రమైన, పుణ్యమై కథ్యారి వివరించి ప్రోవు మనుడు.

క. సర్వాంగ స్థలయందునను, సర్వేశుని లింగమూర్తి సౌభాగ్యకళా నిర్వాహకు ధరియించిన, సర్వజ్ఞుల కెందు నరుదు సౌఖ్యము దొరసక. 163

సీ. హరకంఠమునకుఖ్యాతి సంయమ్ములును మనువులు, నెలకొల్పి రీతాన్న గళమునందు బ్రిహ్మవిష్ణు సురేశపావకాదులు దాల్చి, రుత్తమాంగంబుల నూర్ధ్వరేతు నక్షపాదశిలాదహరదత్తముఖ్యులు, వహియించిరి నుదుళ్ల వామదేవ శక్తులు నందికేశపరిభృత్యాత్మవేనులు పూని భరముల నలికనయను

ఆ. కొమరుపాఖి భృంగి కుంజరాస్యుండు మొద, లైనభక్తవరులు హారు ధరించి రధికభక్తియుక్తి వాల్మీయుకరసరస్వపుటములందు శ్వామి భువనవాథ! 164

ఉ. అన్నప్పుడుతోడ వి ట్లనియె నాగమతత్త్వవిదుండు దేశికుం డెన్నడు సేర్పినాండవు మహీవర! శివరహస్యముల్ గనక మెన్నటివాండ వింతియు విమూఢుల కీసమయంబు దుర్లభం బెన్న మహావివేకనిధి వీవు కృతార్థుండ వన్నిరీతులన్. 165

గీ. కపిలవర్ణము గృష్ణవర్ణయుం గంబునిభయు ధూమ్రవర్ణము జాతిపల్లవతామ్రరుచియు

నైసగోవులు గడివెట్టి నందితెచ్చి
భూతి చేయంగవలయుఁ బ్రభూతవహ్ని. 166

సీ. సంతతైశ్వర్యముల్ సమకూర్చుటను దానె, హేతువై యునికి విభూతి యనఁగఁ
గవిసి పాతకములఁ గదిసి మెసఁగఁ జాలి, ప్రఖ్యాతి గలుగుట భస్మ మనఁగ
శరదిందుచంద్రికాసారకాంతులు మీఱి, భాసనంబొందుట భసిత మనఁగ
శాకినీడాకినీసర్పాదిభయము చేరఁగనీక రక్షింప రక్ష యనఁగ

గీ. నాపదలనెల్ల క్షరణంబు నందఁజేయుఁ, జాలుమహిమఁ బ్రకాశించి క్షార మనఁగ
బూది యాహ్వయపంచకంబునఁ దలిర్చు, ఫాలలోచనఫాలనేపథ్యకళలఁ. 167

వ. వెండియుఁ గపిలకృష్ణధవళరక్తధూమ్రవర్ణంబులఁ దగుపూర్వోక్తధేనువులు నందయు సుభద్రయు సురభియు సుమనయు సుశీలయు ననంబరగు వీనిగర్భంబుల నావిర్భవించి ప్రఖ్యాతయగుట విభూతి. భూతనాథుండు సద్యోజాతంబున నవతరింపుట విభూతి యనియును, వామదేవంబున ధరియింపుట భసితం బనియును, నఘోరంబున భరియింపుట భస్మం బనియును, దత్పురుషంబున నవధరింపుట క్షారం బనియును, నీశానంబున నెలకొలుపుట రక్ష యనియును బేరువడియై వర్తిల్లుచు నిటాక్షుల తుష్టికరపరిహాసితసుధానిష్యందంబు నానందం బగు వినుము 168

సీ. కైకొనఁదగు సర్వకాలంబుల విభూతి, నైమిత్తికములఁ బూనఁగవలయు
భసితంబు రక్ష దాల్పఁగ యోగ్య మ్మాశ్రమాల, యాగకృత్యంబులయందు భస్మ
మనువగుఁ బూయఁ బ్రాయశ్చిత్తముల మోక్షవిధుల సంభావ్యమై చెలఁగు క్షార
మిది భూతినిర్ణయం బీశ వినుము రుద్రాక్షమహిమ వర్ణింతు నిర్మలగుణాఢ్య!

గీ. అలికనయనుండు మున్ను పురారిపురము
లోగదృష్టికిరాఁ జూచుచుండ నతని
నయనముల రాలుబాష్పసంతతులు ధరణి
వ్రాలి రుద్రాక్షములుగాఁ బ్రబలె నధిప!. 169

సీ. శిఖ నొక్కటియు మూఁడు శిరమున మూఁడుపది, యాఱు మస్తముచుట్టునందుఁ గంఠ
పీఠి ముప్పదిరెండుఁ బృథులవక్షోవీథి, నేఁబది చదునొండు నేను బాహు
శాఖల పద్ధ్వయసంఖ్యలఁ జేతుల, నొండొండు నాటాఱు నొందుచెవుల
నవతియుం బదియును నాల్గు రెండుతో మున, నీతసూత్రంబున విధిసముక్త

గీ. మార్గమున రుద్రమణులు ధీమంతులైన, వారలకుఁ దాల్పవలయు భూవలయనాథ
యెన్ని దాల్చినఁ దత్ఫలం బెన్నఁ దరమె?, ... 170

ఉ. తలఁచినఁ గన్న విన్నఁ గరతామరసంబుల నంటినం దనూ
ఫలకమునందుఁ దాల్చిన నభంగురముక్తికురంగలోచనా
చలదలసప్రసాదితలసద్వలమానకటాక్షవీక్షణం
బులఁ బరితుష్టుఁ జేయుఁ దుదిఁ బూరుషు రుద్రమణుల్ నృపాగ్రణీ! 171

క. అన విని చరితార్థుండై, జననాథుఁడు గురుకులాబ్ధిశశి నుద్భటు న
ర్చనలఁ దనియించి దీక్షకు, ననుకూలుం డగుచునుండె నక్కాలమునన్. 172

చ. కుసుమితశాలి మంబుధరగోచనదూరనభస్సకాశ మా
ల్లసితమరాళి సస్యఫలలాభవిజృంభితపామరాళి శ్రీ
కసృమరసారసంబు హృతవిభ్రమసింధురసారసంబు నై
యసమ్మశలీలఁ బొల్చె శరదాగమ మాగమసావ్గమార్గమై. 173

గీ. కలువపూఁగోల యలదేఁటికలికినారి, నెనయుపుండ్రేక్షుధనువుతో నెక్కుద్రోచి
దర్పకుం డేచి విరహిచిత్తములు గలఁచి, గారవెట్టుచునుండెఁ దక్కాలమునను.

గీ తొల్లి కలఁగినకొలఁకులనెల్లఁ దేర్చి, తనరుకుంభజునున్నతి ధార్తరాష్ట్ర
వినుతమై యొప్పెఁ గుంభజవిలసనంబు, ధార్తరాష్ట్రులచేఁ బ్రస్తుతంబుగాదె.

చ. కలువఁకమ్రదావి నాడికంబుగఁ గైకొని పద్మకాననం
బులకడ గుంపుగట్టి కనుమోడ్చినయంచల చెక్కుమొత్తముల్
జలితములయ్యెఁ గావునఁ బ్రచారముఁ జూపి పరిభ్రమించి శా
త్రిల శరదాగమంబున మరుచ్ఛిశువుల్ విహరిశ్చుఁ దోఁగుచున్. 176

క. కురిసెన్ గరిమద మంచులు, మెరసెన్ రాజనము దొండముక్కుపడియె వే
విరిసెం జలదంబులు దివి, నెరసెన్ యామినులఁ జంద్రనిర్మలరోచుల్. 177

గీ. హెచ్చి పగరలమీఁద దండెత్తునృపుల
సైన్యహయముల ఖురరజశ్చయము దమకుఁ
బ్రాణవిభుఁడైన వారాశి నలుగఁ జేయఁ
గాంచి చిక్కనగతి నదుల్ కార్శ్యమొందె. 178

చ. మెఱుఁగులు దీట్కొల్పు చనుమిట్టలఁ గమ్మజవాదితావులన్
చిలిఁదికిఁ ద్రోము వాసనల బేడిసమీలహసించుకన్నులన్
పలుకృషీవలాత్మజలవారణఁ గాదురు రిందువంశజాత్
చెఱకును రాజనంబుఁ గలచేలకడన్ శరదాగమంబునన్. 179

గీ. సకలజనులకు లోచనోత్సవము సేయఁ, జాలుతక్కలమున రాజచంద్రమూర్తి
ముంజభోజుండు శివలింగమును ధరింప, యత్నమొనరించె నుద్భటుననుమతమున.

శా. పాటింపందగు సాధువిస్మయము హృత్పద్మంబులం జాహ్నవీ
జూటుం దార్చెద శుద్ధపంచమి మహీశు ల్వేగ మీ ర్వచ్చి నా
కోటన్ సత్కృప సేయఁగావలయు నంచున్ విశ్వవిశ్వంభరన్
జాటంబంచె నతండు గాలరులచే శైవోత్తమశ్రేణికిన్. 181

ఉ. అన్నృపువిన్నపంబు హృదయంబుల మిక్కిలిఁ బూని ప్రాప్తపం
చాననసన్నిభుల్ శమదమాఢ్యులు దేశికపుంగవుల్ దృఢ
జ్ఞానులు నేలయీనినపరిచారములన్ జనుదెంచి రాత్మ తే
జోవిహతంబులై నొరిగి సూర్యమరీచులు విన్నవోవఁగాన్. 182

ఉ. మిక్కిలికన్న చేత నొకమేటిత్రిశూలము పాఁపసొమ్ములున్
జక్కగవింటిజోదునుముసానరాచినచందనంబు తో
నిక్కవగాఁగ నుందునొకయింతియుఁ గల్గినవేల్పు దామయై
యక్కమనీయమూర్తులు ప్రియంబున పల్లకి కేఁగి రయ్యెడన్. 183

క. ఈయందమ్మల వచ్చిన, యాయయ్యలపదసరోరుహములు గడిగి భూ
నాయకుఁడు పూజచేసె ము, దాయత్తస్వాంతుఁ డగుచు సంచితభక్తిన్. 184

గీ. ఇట్లు భయభక్తు లమర విధీరితార్చ, నములఁ దను సంతసిలఁ జేయనలినవైరి
కులశిఖామణిమహేశునికొడుకు సకల, దేశికులు దీవనలఁ బ్రస్తుతింతు రిట్లు. 185

సీ. సింధుబల్లహురీతి శ్రీపతిపండితు, మరియాద భూపదమాచిదేవు
నట్లు మహాకాళునవువన వల్లక, ల్కడబ్రహ్మశేవఁ గక్కయవిధమున
శూలదబ్రహ్మయ్యచొప్పున బిబ్బబా, చవలీల వీరనాచాఁకుపోల్కి
కదిరెరెమ్మయగారికై వడిఁ దెలుఁగేశు, మహాణయ్యచందాన మాచిరాజు
గీ. కరణి మాళిగమారయ్యగతిఁ దెలుంగు
జొమ్మనార్యునివడువున నురియచౌడు
పగిది బసవేశ్వరునిమాడ్కి భక్తియుక్తి
శంభుఁ బూజించి బ్రదుకు రాజన్యచంద్ర! 186

గీ. అనుచు దీవించి భూపాలు సాదరించి
మహిమ నిల కేఁగి రగ్గురుమండలేశు
లమ్మహీభర్త తమ కిచ్చునమితవస్తు
సముదయమునకు మదిఁ బ్రహ్లంబు నిండ. 187

క. అంతట సాగరకాంచీ,కాంతుఁడు శ్రీకంఠుఁ బూనఁ గల్యాణవిధా
కారితమగుదినము చనుదే, నంతయు వార్తించి పురి సమిద్ధవిభూతిన్. 188

వ. అలంకరింపుటకు ఫణిహారులచేతం జాటింపించిన. 189

క. కట్టిరి మణితోరణములు, పెట్టిరి ముత్యాలముగ్గు పృథులధ్వజముల్
చుట్టిరి సౌధంబులఁ దత్పట్టణమునఁ బౌరులెల్లఁ దమతమయిండ్లన్. 190

క. ఆవేళ బహుళశంఖంగా, రావాసములై చెలంగె నద్భుతభూతిం
దేవాలయములు సద్గురు,దేవాలయములును భక్తిదేవాలయముల్. 191

సీ. ఆపుణ్యదివసంబునందుఁ బ్రభాతవేళ,నంభవుం డవితథారంభుఁ డగుచుఁ
గమనీయతీర్థోదకములఁ దానంబాడి, వెన్నెలనునుఁగుల విన్నఁబుచ్చు
రమణీయశుభ్రవస్త్రములు మెచ్చుగఁ గట్టి, భసితాక్షమాలికోద్భాసి యగుచు
ఘనమానసప్రతిపచ్చు నతులమూర్తుల శైవ,లాంఛనధరుల నల్లన భజించి
గీ. శంభులింగంబులకుఁ బ్రజపూజలు ఘటించి
తనగురూత్తమునిచేఁ బ్రసాదంబు వడసి
యరిగె బహుతూర్యరవము లంబరము నిండ
భర్గదీక్షకుఁ దగుమంటపంబు గుఱిచి. 192

వ. అట్లు చనిచని యాఖండలకోదండదండంబునం దొరఁగుపరిభామండలంబు గండడంచునగణితతోరణంబులవలనను శాతమన్యవశిలాశకలకీలితంబులై యకాలతమోజాలంబు విశాలంబుగాఁ గలిగించు నలఘుపలభులవలనను, మధ్యందినమార్తాండమండలంబుం గోడగించి విజృంభించు తతకుంభకుంభంబులవలనను, నాశావకాశంబులు వాసించు కాలాగరుధూపమాలికలవలనను, ఘనసుమిగిలి విశుద్ధకామధ్వజాంచలగంధాభిషిక్తమధాంధస్సింధుపయోభరంబును, చతుర్ద్వారభాసురంబును, చతురస్రవిస్తృతవేదికంబును, సమస్తప్రశస్తతీర్థోదకపరిపూరితకలశపంచకంబును, గాంగేయకరార్పితకర్పూరనీరాజనాదివిరాజితంబును, గమాగ్రముపల్లవపరిమాలనిఖిలభద్రపదార్థసాంద్రపేక్షణీయంబును నగుదీక్షామంటపంబుఁ బ్రవేశించి యథాకాలంబును యథాశాస్త్రంబును నగునట్లు విభూతిపట్టహోమాదికృత్యంబులు సర్వజ్ఞ నఖర్వభక్తి నొనరించి వినిద్రస్వాంతుండై ధరణీకాంతుండు మహితమంత్రతారాపారంబుఁ గన్నప్రతీకుటుంబిగా నాకాంక్షించునవసరంబున. 193

క. పాశౌదలికాత్ముం డగు,నతఁ డపుణ్యాత్ముఁడైన యాగురునాథుం
డక్షునమంత్రవిద్యా,దక్షితుఁ జేయం దలఁచి రాజోత్తమునిన్. 194

సీ. వామాంకవిన్యస్తవామేతరకరాంబుజయు నవరక్తోత్పలయుతవామ
హస్తయు...నగుకనత్ప్రియకాంత, మెలుఁగారుపాలిండ్లమీఁదిచాయ
డాకేలు తామెడ(?)పైకొల్పి చొక్కుచుఁ, బరశువు మృగమును వరము నితర
కరముల ధరియించి సాంద్రరసర్వాకల్ప,భాసమానాంగుఁడై పరిఢవిల్లి
గీ. లలితసాక్షాత్కరణాంకులు తొలుకరించు, మేనఁ బుష్పాస్త్రవిలసనోన్మేష మమర
హరివరాసనాసీనుఁడైన పార్వతీశుఁ బ్రసాదపంచాక్షరీశుఁ గొనెడి. 195

చ. పరశువు ఖడ్గముఁ జిశితశాణము శూలము దక్షిణస్ఫుర
త్కరములపైఁ దనర్ప హితఖండనఖేటధనుష్కపాలముల్
బరువడి వామహస్తములపైఁ జెలఁగన్ నలువారు మేను శ్రీ
కరవదనంబుఁ ద్ర్యక్షములు గాంచనవర్ణజటల్ తలిర్పఁగన్. 196

చ. కరయుగళంబునన్ భుజయుగంబునఁ గర్ణయుగంబునం బదాం
బురుహయుగంబునం గటిని బొల్చుగళంబునఁ బార్శ్వసీమలన్
శిరమునఁ గుక్షి వాల్గువది జిహ్వఁ గరాబ్జములన్ వహించుశ్రీ
భరితు నఘోరమూర్తి మనుభర్త నఘాంతకుఁ బ్రస్తుతింపుచున్. 197

వ. వెండియుఁ దక్కనశివమంత్రంబులం గలసారంబుఁ బరిగ్రహించి గురుండు
శిష్యునకు నుపదేశించిన. 198

చ. ఒనర విశావసానసమయోదితభాస్కరునందు నుండి చ
య్యన దిగి దీప్తి పుల్లజలజాంతరమున దగఁ జొచ్చునట్లు పు
ణ్యావిధి యనంగ నొప్పు గురునాథుమొగంబున నుండి మంత్రవి
ద్య నృపుమొగంబుఁ జొచ్చె విమలాకృతి నగ్నికణావదాతమై. 199

క. గురుమంత్రవిద్యచే నృపు, కరస్థలాధీనకాలకంధరలింగో
దరముఁ బ్రవేశించె మనో,హరమగు నొకదివ్యతేజ మద్భుతభంగిన్. 200

వ. ఇట్లు కృతలింగధారణుండై ధరణీరమణుం డజగవబాణాసనపూజాపరా
యణుండై. 201

క. త్రిణయన! భక్తసులభ! న,శ్వరవిలింపాత్మక! దయావివర్ధన! నాపై
నమరాగం బొదవఁగఁ జ,య్యన నీలింగంబునందు హత్తుము చేడ్కన్. 202

క. అలధరణీధరశరవర,నిలయా! మహైశ్వర్యధుర్య! నిటలాక్ష! విని
ర్మలతేజ! పార్వతీప్రియ!, నెలకొను మీయాననమున నెయ్యముతోడన్. 203

క. గానప్రియ! విషుకళ్యతా! నిరుపమ! నిత్యా! రాజరాజసఖ! హరా!
నూనాహిగహార! గౌరీశ, భానుశశాంకాగ్నినేత్ర! పాద్యము దీనిన్. 204

క. మధుమథనదృగర్చితపద, విధిశీర్షసరోజభేదవిధిచణహస్తా!
విధుకాంతవర్ణ! శివ! జగదధినాథ! పరిగ్రహింపు మర్ఘ్యము దీనిన్. 205

క. అణిమాదిగుణాన్విత! భవ!, ఫణివల్లభహార! దివిజభర్తృనమస్యా!
గణనాథ! నీలలోహిత!, ప్రణుతాచమనీయకంబుఁ శాటింపు దయన్. 206

క. తుహినగిరిసుహితృపాణి,గ్రహణప్రీతాత్మ! భూతగణవృతరాజ
వహితశతకోటితేజో,మహిత మదిం బొడము విహితమజ్జనలబ్ధిన్. 207

క. అజ్ఞానతిమిరభాస్కర!, విజ్ఞానవిలాసజనక! విశ్వేశ్వర! స
ర్వజ్ఞ! నిజభక్తవత్సల!, పరిజ్ఞాధిక! కొమ్ము వస్త్రరాజము దీనిన్. 208

క. విపరీతవికృతఫణివర!, ఉపనిషదర్థస్వరూప! యోగిజనధ్యే
యపద! సువర్ణకృతం బగు,నుపవీతముఁ దాల్పు మిదె సముజ్జ్వలమూర్తీ!. 209

క. జన్మజరామృత్యురహిత!,చిన్మయ! లోకేశ! యీశ! శీతాంశుకళా
భృన్మకుట! గంధ మిదె ప్రే,మ న్నము మన్నించి కొనుము మఖవిధ్వంసీ!. 210

క. పవనశిఖితరణిశశిజల,సతనకృదాకాశభూమిసంభృతమూర్తీ
భవభూధరభిదుర! సదా,శివ! యీయక్షతలమీఁదఁ జిత్తం బిడవే. 211

క. పంచానన! రుచిధిక్కృత,పంచానన! విజిత! దేవపతిసంస్తుత్యా!
పంచాననావతర! హర!, పంచప్రపేతేశ! పువ్వు లుంచెదఁ గొనుమా!. 212

క. శ్రీకంఠ! దివ్యవైభవ!, పాకట... మనూత్తరనివేశరతా!
లోకాధీశ్వర! సురసిం,ధ్వాకల్ప! పరిధూప మిది ప్రియంబునఁ గొనవే!. 213

క. పాపహర! దేవదేవ! విరూపాక్ష! కృపాకటాక్ష! రుద్ర! మహేశా!
తాపత్రయ సంహారక!, దీపము లర్పింతు దయ మదిం గనుఁగొనుమా!. 214

క. నండభరమథన! కుండలి,కుండల! దివిషన్మహీధ్రకోదండ! సుధీ
మండలనీరజవనమా,ర్తాండా! నైవేద్య మిది ముదంబునఁ గొనవే. 215

క. లంబోదరజనక! బుధా,లంబ! విరూపాక్ష! మోక్షలక్ష్మీప్రద! చ
ర్మాంబర! యంబరకుంతల!, తాంబూలము మీకు నర్పితంబగు మాచేన్. 216

క. అక్షీణపుణ్య! పవనా,ధ్యక్ష!మహోక్షేంద్రవాహ! ధరణీరథ! ప
ద్మాక్షాశుగ! నేఁ జేయు ప్రదక్షిణములు చిత్తగింపు దయ నిగమహయా!. 217

క. శ్రీకంధర! మునివల్లభ!, మాకాంతవనీవసంత! మలహర! రమణీ
యాకార! వచోవాక్యము, చేకొను నే నీకొనర్తుఁ జిరతరభక్తిన్. 218

క. అని షోడశోపచారములఁ నిటలనేత్రుని భజించి లాలితపుణ్యాం
బునిధి యగుమంజభోజుఁడు, గనుఁగొనియెన్ దత్ఫలంబు కల్యాణంబుల్.

క. జితపాశదేశికోత్తమ,కృతదీక్షుం డగుచు నిట్లు కృతకృత్యుండై
క్షితివల్లభుండు రేడన,శితికంఠుఁడు పోలె నఖిలసేవితుఁ డయ్యెన్. 220

గీ. ఉక్తదక్షిణ నారాధ్యు భక్తిఁ దలఁచి, సకలజంగమగురురాజశైవసముద
యముల నర్హసపర్యల నలరఁజేసి, నిత్యసౌభాగ్యమయమూర్తి నెగడె నృపుఁడు.

ఉ. మానితమూర్తి భూపతి యుమాపతి నీగతిఁ బ్రాణలింగముం
గా నొనరించి పుణ్యములకందువఁ గాంచి దయార్ద్రచిత్తుఁడై
మానుషలోకముం బెనుచు మంజులకీర్తులు మిన్నుముట్ట వి
ద్యానిధి నుద్భటుం గురుకులాగ్రణి రాజ్యధురీణుఁ జేయుచున్. 222

క. పులు దుది విధాత యాదిగఁ, గలవిశ్వమునందుఁ గాలకంఠుఁడు గౌరీ
లలనామనోహరుని మదిఁ, దెలిసి యతం డేలు వసుమతీవలయంబున్. 223

సీ. భూరివివేకంబు పుట్టినప్పుడె పుట్టెఁ, గాకున్న నొరులకుఁ గలదె యిట్లు
బుధపోషకేలియుఁ బుట్టినప్పుడె పుట్టెఁ, గాకున్న నొరులకుఁ గలదె యిట్లు
పుణ్యంబుఁ దెలివియుఁ బుట్టినప్పుడె పుట్టెఁ, గాకున్న నొరులకుఁ గలదె యిట్లు
భూతదయాప్తియుఁ బుట్టినప్పుడె పుట్టెఁ, గాకున్న నొరులకుఁ గలదె యిట్లు

గీ. బుద్ధియును బుట్టినప్పుడె పుట్టె నెనరుఁ, గలసి కాకున్న నొరులకుఁ గలదె యిట్లు
అనుచు నఖిలంబుఁ దనుఁ గొనియాడుచుండ, బల్లహోదులరీతిఁ బ్రాభవముఁ దాల్చె.

శా. కామక్రోధములం ద్యజించి మమతన్ ఖండించి శైవాగమ
ప్రామాణ్యంబు పరిగ్రహించి ధరణీ భక్తాళిసంరక్షణన్
సామర్థ్యంబున రాగివర్తనమునన్ సంపూర్ణవిజ్ఞానసం
ధామాన్యస్థితి మించె భూపతి సమస్తంబున్ మదిన్ మెచ్చఁగాన్. 225

మ. అరిసంహారము శైవనిర్ణయకథావ్యాసక్తియున్ సద్గుణ
స్ఫురదత్యద్భుతధర్మసంగతియు నేపారిద్ధున్ వేరెన్ లోన ని
ర్భరతన్ బెంపువహింప రాజసమునన్ భాసిల్లునావల్లకీ
ప్రకరం బింపొందఁగ మంజభోజుఁడు బుధాంభోజాతహంసాకృతిన్. 226

క. నలినీపత్రము వంటని, నలిలకణంబట్లు తగులు చాలించి ధరా
స్థలి నిట్లు ప్రోచుహిమకర, కులసంభవుఁ డైనరాజగురుఁ డీకరణిన్. 227

క. సుక్షేత్రంబునఁ బదనున, నిక్షిప్తంబైనవిత్తు పెటి నీరొండ నా
యక్షీణమంత్రవిద్య మ, హాక్షణకరలీలఁ బొదలె నవనీశ్వరుఁడున్. 228

వ. ఇట్టి శిష్యునిం జూచి గురుం డిట్లనియె. 229

చ. సమసుఖమోదిరై వినయసంగతుఁడై శుచితాభిరాముఁడై
యమరిననీ తెలుంగు సుగుణాఢ్యువశం బగు మాద్యశేరితా
గ్రామమువు మీఁదనుం బ్రబలినట్టి తెలుంగుమ గూర్చు నాకికే
శమునకుఁ బోసినట్టి సలిలంబు విధంబున భూపురందరా. 230

సీ. సమరక్షపాతనిశ్చలభక్తియుక్తిధ, ర్మార్థకామంబుల నాదరించి
దుష్టనిగ్రహమును శిష్టరక్షణమును, నిత్యకృత్యములుగా నిర్వహించి
సత్క్రందనాదిశారవిదూరభోగంబు, లోలని యుల్లమిగాఁగ నొందఁ జాలి
అపరిమత్తత్వంబు నంది బాహ్యాభ్యంత, రములశాత్రవులగర్వం బడంచి

గీ, జలధివలయితవసుమతీస్థలము నొక్క, పురముఁ బోచుతెలుఁగునఁ బ్రోవ నేర్చి
యొప్పు నినుఁ బోల నేర్చునే యొక్కరుండు, భూరిరుచిరాజ! శ్రీముంజభోజరాజ!

క. నీవంటిశిష్యుకతమున, నావంటిగురుండు నిత్యనవ్యయశశ్రీ
శ్రీవంటియఘపయోనిధి,నావంటినకరణిఁ గడుచు నరనాథమణీ! 232

క. శిష్యుఁడు పాపము చేసిన, దూష్యస్థితి గురుఁడు జెందుఁ దోరపుబీఁకన్
శిష్యుఁడు పుణ్యము సేయ న,దూష్యస్థితి గురుఁడు జెందుఁ దోరపుబీఁకన్. 233

వ. కావున శిష్యునిపుణ్యపాపంబులు గురునితలయవియు కాన యుత్తమశిష్యుండు
గలుగుట గురునిభాగ్యంబు శిష్యుం డనుత్తముం డగుట గురునిదౌర్భాగ్యంబు
యని వేదవిదులు చెప్పుదు రీవు సచ్ఛిష్యుండ వగుటం జేసి మా కదృష్టంబరుగ్గ
నడెయుమంగాక. 234

ఉ. ఏలరె? మున్ను భూపతుల లనేకులు రామయయాతిముఖ్యు లీ
నేలయ నీవు పోషమనది నేలను యిట్టియశంబు నిట్టిగా
త్తాలతరపరిభావమును దన్నుఁ బొందిరె నీక్రియన్ మహీ
పాలలలామ! నీకయినభాగ్యము వర్ణనసేయ శక్యమే?. 235

శా. నీవున్ శేరమభూనరాదులగరిన్ నేత్రక్రియోద్భాసిలో
కావాసుం గరిచర్మవాసు భవునైకారాధ్యు నిమ్మైనితో

క. భవబంధ... ప్రసన్నుఁ జేసి దిశలఁ శ్రీపూర్ణకీర్తి
...లద్ధకీర్తి ...యున నిల్పఁగాఁ గలవు తథ్యం బిందువంశాగ్రణీ. 236

చ. అనుచుఁ గృతప్రణాముఁ డయి యగ్గురు నిట్లని పల్కె మంజుభా
జన్నృపతి యిట్లనం దగునె శైవగురూత్తమ! నీకృపారసం
బునఁ దగఁ జెట్టుగట్టి నను వొందుట చిత్రమె మంగళంబు తె
ల్లమ సుకృతాధిపుం గొలుచులాభము గల్గదె కీర్తి గల్గదే?. 237

ఆ. తెలిఁగి పుత్త్రనిర్విశేషంబుగా నన్నుఁ, బ్రోచునీపరిభావమునన కాదె
ఇట్టివైభవంబు నిట్టిసౌభాగ్యంబు, దొరకె నాకు నఖిలగురువరేణ్య. 238

ఉ. వారక వేల్పులు నాకి యుపవాసఫలం బెడలించునట్లు వి
స్సారము లైన యిజ్జగతిసౌఖ్యములన్ మది దూర్వ్యయమొంది వి
స్తారసుఖంబు దూరమని శంక వహించియు మీయనుజ్ఞకుం
దారక పూనినాఁడ వసుధాభరమున్ గురుచంద్రశేఖరా! 239

ఉ. సేవకలోకముం బొదలఁజేటయుకై చరకల్పభూరుహా
శ్రీ వహించునీపదముఁ జేరినవాఁడఁ గృతార్థుఁ జేసి సం
భావనఁ బ్రోవు నన్ను భవబంధముపైఁ దగు లూడ్చి నావుడున్
భూవరుఁ గ్రమ్మఱం బలుకు భూసుతుఁ డుద్భటమూర్తి యాక్రియన్. 240

గీ. అన్న! విశ్వాస మొసరించు మస్మదీయ,వాక్యమున సంశయము మాని వసుధఁ బెద్ద
కాల మభిరక్షణము చేసి కడు భజింపఁ,గలవు కైలాసనాథు శ్రీకంఠు నభవు.

వ. అని యుద్భటారాధ్యుండు ప్రియశిష్యుం డగు ప్రభావతీతనయు వైరాగ్యంబునకుఁ
బరిహారంబు గఱపి రాజయోగిలక్షణంబులం బ్రేక్షణీయుండ వగు మని నియమిం
పుడు నప్పుడమిఱేఁడును "గురో రాజ్ఞాం విలంఘనీయా" యనున్యాయంబున నశేష
భుజాభుజగాధినాథుండై ధరావలయం విశ్రమితం జేసి ప్రజాపాలనసమర్థుం
డయ్యె నిట్లు. 242

సీ. ఇందుశేఖరము చే నేమూర్తి దీపించు, నామూర్తి దానయ్యె [illegible] జెల్లి
ఇభచర్మపటమున నేమూర్తి [illegible]మతాఱు, నామూర్తి దానయ్యె బాఱవు చూపి
యిల రథంబుగఁ బన్ని యేమూర్తి జయమొందు, నామూర్తి దా[illegible] యనువుమిగిలి
యిక్షుధనుర్మూర్తి నేమూర్తి [illegible]బూయు, నామూర్తి దానయ్యె [illegible] గ
గీ. యన్నయుద్భటగురునాథుఁ గ్రమ్మఱంప
కరటికంఠీరవస్వామిచరణయుగళి

తనకు నిహపరఫలసిద్ధి జనని గాఁగ
భూమిఁ బాలించు శ్రీముంజభోజభూర్తి.

క. పరహృదయకమలకర్ణిక, గురుచరణద్వయము నిలిపి కువలయరక్షా
శరణమునఁ బొదలుఁ బ్రమథేశ్వరతనయుఁడు ముంజభోజజనకభుఁ డెలమిన్. 244

క. చరలింగమూర్తియగు నా, గురుదేవుని సింహపీఠిఁ గోరిక నిడి త
చ్చరణాంభోరుహములకును, బరిచర్య యొనర్చు పవనిపతి యనుదినమున్. 245

ఉ. అంత మనంబులోనఁ బ్రియమారఁ దలంచు మహాత్ముఁ డుద్భటుం
డంతకవైరి తన్బిలిచి యాత్మఁ గఠోరతరోక్తి శప్తుఁడై
చింతఁ గలంగు ఖేచరులఁ జేర్చు మదాకృతి నంచుఁ దొల్లి యు
గ్యంతదయార్ద్రచిత్తుఁడయి యాగతి నాడినమాట లెక్కియున్. 246

మ. నిలిచెం ధారుణి శైవధర్మము సమున్మేషంబుతో దుర్మతం
బులు బౌద్ధాగమముఖ్యముల్ పడలె శ్రీపూర్ణాత్ముఁడై శంభుప
ద్మలసత్పద్వయభృంగ మీతఁ డన నోజన్ ముంజభోజక్షమా
లలనాధీశుఁడు నాదుశిష్యుఁ డంబు యుల్లాసంబు నొందెం ధృతిన్. 247

క. మఱియుం దక్షిణపవను లర,తుల యొకయింతయును లేక మలహరునాజ్ఞన్
వెలి ఫలియించె ధరాస్థలి, నుఱక వసింపంగ నాకు నుచితం బగునే? 248

మ. కలదా యింక లలాటనేత్రపటుతీవ్రక్రూరకాపానలా
ర్చులచేఁ బ్రేలుచు నాశిమిత్రమున దూరూపంబులం బాయఁగాఁ
గల మంచుం గడుఁ గాంక్షలన్ బొదలుతద్గంధర్వులన్ బ్రోవ వా
రలు నోలిన్ సమయాబ్దముల్ గడపి రోర్వంజాలి నీచత్వమున్. 249

చ. అని కృతనిశ్చయుండగుచు సద్గురుకుంజరుఁ డొక్కనాఁడు పా
వనసలిలంబులం దడిసి వస్త్రవిభూతిరస్థలంబునం
దనుపమభస్మరుద్రమణుల్ వొదగఁ గల్గిన శైవచిహ్నముల్
మున మలరంగఁ దాల్చి శరమూర్ధనలింగముఁ బ్రాణలింగమున్. 250

శా. హస్తాబ్జంబున సంగ్రహించి పరపద్మాసీనుఁడై జాతివే
దస్తారాధిపపక్షమాసములన్ దాన్తైక్యుఁడై యుప్పత
న్నిస్తంభోజ్జ్వలమూర్తిపై విషయముల్ నెక్కొల్పి యోగంబుచే
మస్తోద్భేదము చేసి జీవితము సంబంధంబుఁ ద్రోసెన్ వెసన్. 251

సీ. అనుపమానుబ్రహ్మరంధ్రాంతరంబు, వెడలె శతకోటిరవిదీప్తివిలసనంబు
నగు తేజ మొకండు తత్కరతలేశలింగమును గూడి హరుఁ బొందె లీల నెసఁగ.

భవబంధనములగు తత్త్వతు లధికులు శాస్త్రసరణితోఁ దత్త్వవృత్తిన్
బరత శైవజ్ఞానాఫలితిగా భావించి రంత యోగ్యప్రాజ్ఞుల్. 253

వ్యాపహనీయమూర్తి తనువందలిధూమము సర్వదిక్కులన్
గ్రమ్మెను మీఁద రాలు నమర్చదుమనిర్గతపుష్పవృష్టిగం
ధమ్ములతావి గల్గి ఐటధామవిహారుల నప్పితాచబ్బం
దమ్ములఁ గప్పె నీలజలదప్రతివక్షమహాప్రవాహమై. 254

గీ. సిద్ధరసమున వేధించు చెనఁటిలోహ,దళము లమలసువర్ణత్వకలన వెలుఁగు
నట్లు ఖేచరు లుద్భటువంగధూమ,సంగమునఁజేసి శంభువేషములఁ గనిరి. 255

సీ. శాలప్రవాళరుక్పాటచ్చరంబులౌ,జడల సైంధవశకలల్ బెడఁగుగాఁగ
బంధురపరిణద్ధకంధరాంతరములఁ, బసిమిదేరెతిచేఁదువిసము అమర
ఘనకవాటాభవక్షఃపీఠికలమీఁద, నెరకొన్న పెనుపాఁపసరులు తెరయ
శరదభ్రవిభ్రమాకరవిగ్రహంబులఁ, గంధసాంగరాగములు గ్రమ్మ
గీ. వఱలుడాకాళ్లయందు నైవస్వతప్ర
తాపసంక్షోభకరబిరుదప్రకీర్ణ
ముద్ర లింపొందఁ దద్రుద్రమూర్తిఁ దాల్చి
నిలిచె గంధర్వతతి వెండిరుచులు చెలఁగి. 256

గీ. అగురుం డిట్లు దేవరయందు నైన,రాత్రి గంధర్వపతి చిత్రరథుఁడు వచ్చె
తెలివితోడుత నెందైనఁ దిరుగ నటకిత్రింబు చని వేముఱి వరేంద్రుంబు డాయ.

క. కాయలురాల్చవమావిడి,సోయగమున నిట్లు మిత్రకూస్యం బగుచున్
దూయనితద్భూజముఁ గని, హా యనుచున్ గుండె పగిలి యతివిహ్వలుఁడై. 258

మ. పిలుచుఁ జాట్టల బంటులన్ సుభటులన్ బెర్గ్రిచ్చి యందంద లోఁ
గళఁగుం తూలు విధాత నన్నుఁ గరుణం గావంగ రావే పురా
తలకోదండ! యటంచు మ్రొక్కుచుఁ బొరలున్ హస్వంగమున్ గన్నఁగో
నల నర్థులోఁ జడిచూపు బిట్టొరలు గంధర్వేశ్వరుం డెంతయున్. 259

ఉ. మెచ్చితి మగ్రికాపభరమున్ శతదివ్యసమంబు లన్నియున్
జూచితి నవ్యభోగములు చూచినవారలు నవ్వ మద్భట
శ్రీచరణాంగధూమములు చెందుట గానమి యూహవంతకున్
గాచి వృకాలి కిచ్చినవ్రికారము దోఁచె మదీయసిద్ధికిన్. 260

క. తమతలఁచినయత్నంబులు, సమకూరుచునుండు నెపుడు సత్కార్యులకున్
దమతలఁచినయత్నంబులు, సమకూరవు దుష్టకర్మసంఘత్ములకున్.

క. నమ్మితి శంకరువాక్యము, నెమ్మనమునఁ బడ్డపాటు నిష్ఫలమయి నా
కమ్మలికంబు ఘటించెఁ బ్రియమ్మగు నే నన్ను నేఁప నబ్జజ! నీకున్. 262

వ. అని యనేకప్రకారంబుల వితథమనోరథుండై చిత్రరథుం డాక్రందనంబు సేయ నయ్యర్ధరాత్రంబునందు గురువియోగవ్యథాదోదూయమానమానసుండై యమ్మలింపుచుఁ గ్రమ్ము వేదనల నపగతనిద్రుండగు మునిజభోజనేంద్రుం డయ్యాక్రోశం బాకర్ణించి వంచలించి యిది యేమిపరిదేవనంబొకో? ఇప్పి తృవనభూమినుండి యుదుగక విడువనిశేలంబై యతివేలంబగుచు సముద్రఘోషంబునుం బోలె భీషణంబగుచు వినెంచుచున్నయది దీని నరయుదముగాక యని కాలభైరవంబగు కరాళకరవాలంబు కేలం గీలించి శైలశృంగంబు డిగ్గ సింగంపుఁగొదమయుంబోలె మార్గంబు డిగ్గనుతికి పిఠికిదనంబు వోఁడజేసి తత్కృపాణప్రభావటలంబులం దమస్సముదయంబు విరియింపుచు నొక్కరుండ యుక్కుడుకొత్త నిర్నిద్రవేగంబున రుద్రభూమి డాయం జని తద్రోదనంబు నకు కాదికారణంబగు నిశాచరు నుదారప్రభావాతిశయంబునం జేసి కనుంగొని జాలి యతని నుద్దేశించి యిట్లనియె. 263

ఉ. ఎవ్వఁడ వీవు ధైర్యమతి యేడ్చెద విచ్చట నెద్ది కారణం
బెవ్వఁడు నిన్ను నిష్కృపత నింటమునేసెను నేఁటిదాఁక నే
నెవ్వరి నిట్లు దుర్దశల కిక్కగఁ గన్గొనఁ జెప్పుమన్న వాఁ
డవ్విభుతోడ నిట్లనియె నల్లన గద్గదకంఠనాళుఁడై. 264

క. ఏమని చెప్పుదుఁ జెప్పిన, నేమి యొనర్పంగఁజాలు దీవిధి భువన
స్వామి యగునట్టియీశ్వరు,చే నును నియమింపఁబడిరొఁ జిరపుణ్యనిధీ. 265

క. పుణ్యసాధ్వికడుపున, నోపురుషవతంస పుట్టువొందితి నాప్రా
త్నాపంబు పాపె నీపలు, కాపాదితనవసుధారసావిష్కృతియై. 266

చ. అనఘువిచార! నాదు తెఱఁ గంతయుఁ జెప్పెద నీదునేరు పెం
పున వివరింపు నా కనుడు భూవరుఁ డిట్లను మునిజభోజాఁ డన్
జనపతి నేను విశ్వబుధసంఘనుతంబగు నిష్ఫరంబు నా
యునికి దగన్ మదీయగురుఁ డుద్భటుఁ డారయ భూతపుంగవా. 267

నీ గురువియోగంబునం జేసి గాసిల్లి వినుగుచు నిద్రదుఃఖంబున నిద్రలేక
కతంబ రొక్కహర్మ్యస్థలంబున మేను వైచియుండు నవసరంబున నీయాశ్రం
బం బహుందం బగుచు వినంబడిన దీని నరయుదము గాక యని సంశయంబుగా
వచ్చితిఁ బొచ్చెంబుగాదు నీతెఱం గెఱింగింపు మనుడు నయ్యంబరచరుండు
హర్షాడంబరంబులు మనంబునఁ బెనఁగొన ససంభ్రమంబుగాఁ బలితెంచి
కృతవందనుండై భూపురందరున కిట్లనియె. 268

క. జనవర! మును హరుపలనన్, వినియుండుదు నీపవిత్రకీర్తి వినుటకు ఫలమై
కనుఁగవకుం దోఁచితి వీకఁ, గనుఁగొంటిని శాపమోక్షకల్యాణంబున్. 269

సీ. వినవయ్య! భూప నావృత్తాంతమెల్ల గంధర్వనాథుఁడఁ జిత్రరథుఁడనంగఁ
బరగినవాఁడ మున్ స్వర్గమేశ్వరున కొక్క నెపమున ద్రోహినై కుపితుఁడైన
యద్దేవుకినుకఁ జయ్యనఁ బిశాచాకృతిఁ, జేరితి నాతోడివారు నేను
జేరి తత్కృపకల్మి శ్రీయుద్భటారాధ్య,గురుకనుధామంబు వొరయు నాఁడ

గీ. శాపమోక్షంబు గాంచునిశ్చయము వడసి, యావటంబున నుండితి నిన్నివాళ్లు
కర్మమునఁ జేసి యూపుడు స్వర్గంబువారు, ముక్తు లయిచన నా కిట్టి మోహమయ్యె.

ఉ. ఆగురుసార్వభౌమునకుఁ బ్రాణముపాలినమునైననిన్ను హృ
ద్రాగముతోడఁ గంటి వసుధావర! యెవ్వగలెల్లఁ బాసి నీ
వేగతినైన నాకయినయీదురవస్థఁ దొలంగఁజేయుము గు
ర్వాగమదర్శితంబయినయాత్మజభావనవైభవంబునన్. 271

మ. మదనధ్వంసిమనంబునం బొడమి సామర్థ్యంబుచే సాధుస
మ్మదలక్ష్మిం బొదలించి విశ్వజనతామాన్యస్థితిన్ మించి దు
ర్మదవాదిద్విపసింహమైన భవదారాధ్యుఁడు నాకైనతు
చ్ఛదశం దీర్ప నుపేక్షఁజేసె నకటా! సర్వజ్ఞుఁడై యుండియున్. 272

గీ. ఆదినుద్భటమూర్తి కామారిచేత, నేను పెందలైన ఖచరులెల్ల శాప
ముక్తులుగఁ జేయుదని తల మోచి వచ్చి, నన్నుపేక్షించె నేఁ డిట్లు వరవరేణ్య

చ. తెలుఁగనివాఁడు గాఁడు నిఖిలేంగితవేది భవద్గురుండు తా
మఱచెనొ కాక యేను వటమందిరసీమఁ దొలంగి దిక్కులన్
గలఁచి బుభుక్షనై చనుట కొంత దలంపక వేగిరించి యే
డ్తెఱ శివునందు నయ్యె జగతీవర! యేమనవచ్చు నాయెడన్, 274

చ. కలుషవిదూర! యేనొకటిఁ గంటి మనంబున మత్ప్రచారమున్
దెలియనివాఁడు గాఁడు భవదీయగురుండు మదీయదుర్దశా

కలనఁ దొలంగఁజేయఁగల కార్యము నీకల మోప నుండి కే
త్రులఁ బొదలించుచుపొంతె నమఁ బోవక మాని విముక్తిలబ్ధిచేకా.

సీ. శరణాగతత్రాణసంరక్షణంబుచే, వచ్చుపుణ్యంబు కైవసము సేయ
దుఃఖాతురత్వంబు దొడికిన నోనాఁడ, మాటఁజేయుదు దృఢప్రతిజ్ఞఁ
దగుటకు సకలభూతాళి ప్రభూతమార్గంబున వచ్చెరుపడుచునుండఁ
బ్రిబ్బిన శరబ్బృందంబున మజ్జారె!, బళిబళి యనుగడు పొవవేగ
గీ, కిన్నరులు పన్నగులు సిద్ధఖేచరులును, బోల విద్యాధరులు గూడి పొగడువలుక
లురుతరంబయ్యె దిక్కులు నొరసి మించి, చూచుజనులకు నానందశోభ చెంద

వ. ఇట్లు మంధానమహీధరమధ్యమానసుధావయోధిధ్వానంబు విడంబింప నమ్మహీ
మహేంద్రుండు గంధర్వరక్షణార్థంబై ప్రాణబంధంబుతోడ నవంధ్యసంధాధుర
ధరత్వంబు సంబంధింపఁజేసి గురుచరణస్మరణపారీణుండై కరాళకరవాలంబు
కేలఁ గీలించి శశాంకశేఖరుం గుతించి. 27

శా. ఓకందర్పవిరోధి! యోపురహరా! యోహాస్తిచర్మాంబరా!
యోకాంతార్ధితదేహ! యోశశిధరా! యోపద్మగర్భార్చితా!
యోప్రసూనశరహర! యోహరిహరా! యోమేరుబాణాసనా!
ఆకర్ణింపుము నావిన్నపము దేవా! వామదేవా! శివా! 27

సీ. కారణంబులు నీవ కార్యజాలము నీవ, భావజ్ఞుఁడవు నీవ భావ మీవ
జనకుండవును నీవ జన్యవస్తువు నీవ, పాలకుండవు నీవ పాల్య మీవ
ఆధారమును నీవ యాధేయమును నీవ, భోక్తవ్యమును నీవ భోక్త వీవ
రక్షకుఁడవు నీవ రక్షణీయము నీవ, హార్యంబు నీవ సంహర్త వీవ
గీ, పూజకుఁడ వీవ పూజ్యంపుఁబోడవు నీవ, వాచకుఁడ వీవ తలపోయ వాచ్య మీవ
జ్ఞానమును నీవ చూడంగ జ్ఞాని వీవ, నిటలలోచన! సకలంబు నీవ నీవ. 279

మ. వికచాంభోజము లోచనత్రితయభాస్వల్లీలతోఁ గూడఁ బ
ద్మదళాక్షీమణి యొత్తు మేనఁ దిరమై మత్తిల్లఁగా రూపసం
పద సొంపొందినయూ రూపదూరవరతన్ భాసిల్లుచున్నట్టి ని
న్నెదమిమ్మీంబరి వర్ణింప నశకమే? యీశాన! యోవ్యాపకా. 280

సీ. నీయంద పొడముచు నీయంద పొదలుచు, నీయంద విలయించు నిఖిలజగము
సకలచరాచరాత్మకుండ వగు దీవు, రత్నంబులోనిసూత్రమును బోలె

సీ. [illegible]జ్జువునందు సర్పభ్రాంతి పొడకట్టు కైవడిఁ బ్రకృతి నీపై వసించు
[illegible]దని మచ్యుత మాఁద మాద్యంతవిరహితమై వెలుఁగొందుమహిమ నీవ
[illegible]ఁ డన రుద్రుఁ డనఁ వాగ్విభుఁ డనంగఁ
దగిన నామాంతరంబులు దాల్చి నీవు
ధ్రిమము సమకూర్తు వెంగని ప్రాకృతులకు
నీమహత్త్వంబు చిత్రము నీలకంఠ! 281

చ. పనివడి మున్ను ఖేచరులపాటులు మాన్పఁ గుతించి లేవతోఁ
గనుఁగొనినాఁడ వుద్భట జగన్నుతమూర్తి యతండు ప్రాణుని
స్వవి గాడ యయ్యో నేనపురభంజన యేమియనంగవచ్చు నీ
యనుపమసత్ప్రభావ మహా! వికటాచరణంబు చూపవే? 282

మ. అనుచుఁ ఖేచరరక్షణార్థ మతిధైర్యస్ఫూర్తి చేపట్టి ప
ట్టిన తెంపుఁ విడకున్న గాజానకుఁ గంఠేకాలుఁ డిష్టంబు నీ
వనుకూలక్షితితోడ రాఁ దోడఁగెఁ దారాగంబుపైనుండి గొ
బ్బున నక్షాధిపవల్లకైశాచలన్ఫోభీంద్రహారాలియై. 283

ఉ. నవగన్న ద్యుతిపుంజమిళితనాదిగ్వితానంబు సి
[illegible]గానవిశేషగుంభితముఁ బోద్యక్కింకిణీకారకం
చరణ[illegible]తాంత్రికతేకశంబు నగుచుఁ బోల్పొందునుస్నిగ్ధహే
కంబునఁ వచ్చె నిద్భుతుఁడు కామద్వేషి పార్శ్వంబునన్. 284
వరమఁ టం బసు దేంశి రత్నతతి విమానారూఢులై సిద్ధకి

శా. ఆగంధర్వసుపర్వచారణమహానాగాధినాథుల్ మహో
త్సాగం[illegible]కరభూషణప్రతితితో సాలోలహారాళితో
[illegible]గంబు[illegible]రసాంగహారములతో సద్గానహర్షంబుతోన్. 285

వ. [illegible] ండంబువం దక్షిణనయనత్రిశూలధరులు సమానరూపస్వార
[illegible]లగు కుంభనికుంభకుంభోదరనందికేశ్వరభృంగిరిటిప్రభృతిపారిషదపుంగవు
లును నిందాక్షిణ్యాదిమాతృకలును నింద్రాదిదిక్పాలకులును వామదేవాదితత్త్వస్థు
లును గరుడాద్యండజమండలేశ్వరులును బ్రహ్మాదిప్రధానదైవతంబులును సద్దేవ
తాసార్వభౌమునిపొంద నమందానందకందళితహృదయారవిందులై చనుదేర
నరభసకరాస్ఫాలితభేరిభేరీగభీరభాంకారంబులును రంభాదిత్రిదశపుర[illegible]
మంధరకళ్యాణగానకోలాహలంబును సమరి[illegible]పరిగళితసుమనస్స[illegible]

సంభూతసాంద్రమధురసాస్వాదమదాంధభృంగంధయఝుంకారంబులును దే
నారదప్రముఖముఖనిర్గతనిరర్గళజయజయశబ్దసౌష్ఠవంబులును దిక్కూలంకషం
మహోత్సవంబునం బ్రత్యక్షంబైనయుక్షవాహనుం బ్రదక్షిణప్రణామ
లక్షణభక్తి నొనర్చి ధరాధ్యక్షుండు కరకమల పుటంబునాపాటనంబు నిటలంబు
నలంకరింప నంపరితపులకాంకురుండై యుదారస్వరంబున నిట్లనియె. 2(

రగడ. శ్రీకంధర! గంధేభముఖజనక, శీతాంశుకళాశోభితభూభర
కాకోదరవల్లభహారలతా,కలిత! సుధీజనపద్మదివాకర!
నిటలచటులశిఖినేత్రమహోల్కా,నిర్ధూతాంతక! నవనాఖండల
పటుకరుణారసభరితకటాక్షని,పాతకృతార్థీకృతబుధమండల!
శ్రీమత్కైలాసమహీధరవర,శిఖరస్థలవిహరణపారాయణ!
చామీకరభూమీధరబాణా,సన! శిలీముఖనారాయణ!
త్రిపురపురంధ్రీజనఫాలాంచల,తిలకమృగమదహరణోద్భట!
కపటద్విపరాడ్వ్యపితకులాధిప,కర్కశచర్మపటీవృతకటితట!
ప్రాతిభవపాశ మహామునిసేవా,హేవాకసమంచితపదనీరజ
కృత! దురహంకృతిదక్షాధ్వరదళ,గీర్వాణశ్రీఘటపాటనపటు
భుజగీకృతయువతిమహాసీ,మంతిసరణి,సురుచిరసీమాధ్వస్థలసద్గుణ! 278
చటులహిమాచలజామాత్యత్వవ,శంవదబుద్ధిసమార్జితనుతిం
మినమినసనుబలువిసము నెకలరును, మెసవంగైకొనం గుత్తుక ధరియించి
నొసల నెసంగుశిఖిసూసమున మసరుమ,నోభవు మెత్తని పై నిరియించితి
బలుపగు పరశుప్రపరుషముఖంబునం, బరశుమహాసురవరు విదళించితివి
జలధరపటలము చెలువము గిరికొను,సామజపతిదర్పం బెకలించితి
పారమెఱుంగక కవిసినమృగ్యాప్రు, పాల నణంగుచుం గప్పి పాఠాంతరము మావ
వారిమగంటిమి నెమురుజలంధరు,వాలుంగొని కడిమి యుడుగక ట్రుంచితి సీత. 279
వారినిధులు వరి నేకాణ్ణవమై, వోడియ చూపిన పటుమైతివి భళి
దారువిపినమునిచపలాక్షులంచి, తమలు గలంచుట కాపటమైతివి
పాశిపాటీరమణులు ని న్నరియ న,హంకారము చూపిన నన్నందితి
అరుణజటామండలమధ్యమున న మృతాపగ నెలకొనంగడుం జెన్నొందితి
మహాకాలము తప మొనపండ్గ న ధన,పతి చెలికారము సుపక్షతి చేసితి
మిహి పదమగు సొబగున గెనిసిన క్రతు,మృగమును బలుదెగగొని పడ నేసితి

క. అంచితపుణ్యా!
గ్యాంచితభ(క్తి
గాంపలద కు
కాంచనగి

పలఁ గనపట్టినవిజయాధిపునిఁ గుమారకుఁగాఁ గాంచితి
ంత్రికుసుమమున, నలిరాజముఖ్రియు లక్ష్మి గ్రహించితి
కాఁ దత్కాలంబున, దౌర్గాగమున నోపహార్యనిపలకితి
 బాణాసురు మోసలఁ, గాచుటకును నిరవధికృప చిలికితి

వ. ము న్నుద్భటారి విబ్బరముగ మోఁదిన,బలుమద్దనవందనుఁ జేపట్టితి
రించితి నమ్ముకొమ్ములుకుల మెఱుఁగులు, దట్టపుఱుచుకోలలును చేపట్టితి
... బ నలం బున్నఁబున గగనము మోచిన నందిన బల్లించితి

సీ. సుంద్రీ హావ సర్వధురాతంబుగు,సయ్యాశ్వరళబ్దముఁ జెల్లించితి
చరస్పష్టి స్థితిఁ యు,స ధా ము నీపాలివర్యై తగు
డనఘుంగ ంక మమేయు మనా గమమగు,నావరతత్త్వవిభూతియు నీడగు
దనరను నింతఁతని గురుతింపఁగ వా,నీరజభవముఖ్యులు చేర రనఁగ
ఘనభవపాశనిబద్ధులు మాన్యు,గ్గను లక్ష్మింతురె నీమహిమఁ గనఁగ
భ క్తజనావనపరతంత్రి చేపట్టుము నన్ను గుణత్రియభాస్వర!
 ముక్తిఫలదాయక శంకర!,భూతేశ్వర!యైశ్వర్యవికస్వర!. 287

 చందంబునఁ బొగడుమ,హీచరాత్రిధీశుమీఁద నీశ్వరుఁడు కృపా
దరణం కటాక్షపాత,మాద్యం బొదవఁ బలుకు బలుమ్మ సుఖణితిగా. 288

వరమంద నిను మున్నాటికి, సచ్చెద వర మెచ్చైన నీ వడుగుము (శ్రీ

శా. అగంధర్వులశానుఁడు భూవరుఁ, డచ్చంద్రికిరీటుఁ బలుకఁ బ్రాంజలి యగుచున్.
త్యాగంబున్ వరింతె చిత్తమునఁ గల్గినమేటివి నీవు పార్వతీ
యాగంబందునఁ సోమశేఖర! దివస్పతిముఖ్యనిలింపమాలిని
ద్వోగ బొప్ప ప్రవిస్తుత వరాగవిరాజితపాదపద్మ! ఖే
 తనిజ మనుపు శాపమువాయ ననుగ్రహింపవే. 290

ఉ. ధానుఁ నవ్వైనకా ద్భవించిన,యూరుఁడుద్భటగురునిపూన్కి యాడేర్చుటకై
కేసును విశ్వనాథుఁడయు మిలని వాలాయమ్ముగఁ దరుణహరిణలాంఛనమకుటా! 291
మానసరూపివై విజ్ఞధవశేసన వ వర్యాదీంద్రదజాజానిప
 జదివ్యదీప్తిఁ గని నివ్వెరగందుచు న గంధర్వేశ్వరుం
 హావున.

ఉ. ఆనిఖిలాధినాథశుభహస్తము మస్తము మోచినంతఁ దే
జోనిధియై మణీమయవిశుద్ధసువర్ణకిరీటహారియై
మానితహారకుండలసమండితుఁడై విరాజద్భుజం
డానవవైద్యతోడఁ బ్రియకారకృతిఁ దాల్చె విచిత్రసంపద

రంబుజాను దే
దిక్కూలం
బదక్షిణపరిణాహ
పాటవంబు నిటలంబు
గట్టెరియె. 28

గీ. రాజగురుభక్తికిని భక్తరాజపాల, శంకరుఁడు గోరికంది వశ
డగుటకును సర్వభూతంబు లౌర యానుదు, నద్భుతావేశ మొంద

సీ. అంతట నిఖిలజ్ఞుఁ డగువిరూపాక్షుఁ డత్యనుపమభక్తిసమగ్రుఁ డగు
క్షితిపతిగురుభక్తికిని జిత్తశుద్ధికి, మాన్యతపాలనస్ఫూర్తి కార్త
రత్నశక్తికిఁ బ్రియుఁడిష్టస్వాంతుఁడై, పలుకు నవ్విభు మహీపాలచ
వినుము నీయానవద్యవృత్తంబునకు మోదమందితిఁ బటుశక్తి నుర్వి నింకఁ

గీ, గొన్నిసమములు పాలించి కూర్మి మెంచి
దిశల నిర్మలసత్కీర్తిఁ దెలివి నించి
నాదుసాలోక్యలక్ష్మి పొందంగఁగలవు
పొమ్ము మది సంశయము మాని పురమునకును.

278

వ. అనునవసరంబున హర్షోత్కర్షంబున నద్భుతపాత్రభవుండగునుద్భటుం
డాసంపదభిరామస్వాంతుండై కృతవందనుండగు నమ్మహీకాంతు నంబుజ
దంబుల నాదరించె తక్కినసురకిన్నరగరుడోరగాదులు నాశ్రయించి
ప్రశంసించిరి చిత్రరథుండును దనుజధరాకళత్రులు నగ్గింపుచుఁ గుం
తలగుప్రియుథులం గూడి నర్తించె నంతకాంతపుండు నంతర్ధానంబు
చరితార్థుఁడగునాజభూజుండు నిజనగరంబుఁ బ్రవేశించె నంత.

సీ. నీతియుఁ బెంపు సొంపు నతినిర్మలకీర్తియుఁ దేజమును మహాభళి
ఖ్యాతియును వృద్ధిఁబొందఁ జతురంబుధివేష్టితభూస్థలంబు నే
కాతపవారణంబుగఁ బ్రియంబున నేలుచునుండెను
పేతుఁడు ము ... మహేంద్రుఁడు
కాలము తప ... చెలికారము నుపకృతి చేసిరి
నవుడు ... వదనుగు సొబగున గనిసినక్రతువు గమును బలుదెగగొని పడసేసిరి

సాత్యవ
సీస.
కాంచిరి
నుతిరి
న విన్నందిరి
గ నెలకొనఁ గడుఁ జెన్నొందిరి

279

క. అంచితపుణ్య! లక్ష్మీ [illegible] తగనుద్భటమగా [illegible] నిత్యని
ర్యాంచితభ[illegible] [illegible]! వింటిమి ము[illegible] కామిని
[illegible] లని [illegible] కంటిమి [illegible] శేముషీ
కాంచన [illegible] [illegible] తమం[illegible] దోచుచుకా. 299

వ. ము [illegible] [illegible] గలదని తన్నిర్యాణకాలంబునం గొంతవిన
రించితి నమ్ము[illegible] [illegible] గతేంగించి నమ్ముఁ గృతార్థులం జేయవే
[illegible] నతం [illegible] [illegible]. 300

మ. [illegible] మామక దేశికా [illegible] పద్యవ్యాఖ్యవిమర్శాత్మకం
డనఘుం డాఢ్యుఁడు సర్వశాస్త్రవిదుఁ డావ్యాసుండు నానందమం
దనరకా నన్నుఁ గృతార్థుఁ జేయఁగను నిత్యం బీశ్వరధ్యానపూ
జనమం దత్సంశభక్తబాంధవకథాసద్గోష్ఠి బంధించినకా. 301

మ. పరమానందరసాబ్ధిఁ దేలి కరుణాపారీణ నా కిష్టమా
హారుభిక్తావనుపత్క[illegible] మాజ్ఞాపించి జన్మాంబుధికా
దరణంబొంతఁగఁ జేయవే యనిన సాధన్యుండు శేతక్కధకా
వరమండై కినఁ బల్కె ము న్నటుల నే వర్ణింతు మీ కిప్పుడుకా. 302

శా. ఆగంధర్వులశాపకారణము చే నార్యాకశేతు[illegible]ందు త
త్త్యాగంబుకా పరమిచ్చి వారికిని సాత్మబ్జోద్భవుం గూర్చి తా
[illegible]గంబందునఁ బల్కె నుద్భట త్రిలోకారాధ్య! నీ విప్పు డు
ద్వేగం బొప్పఁగ మ ర్త్యదేశికగుణావిష్టుండ వై యొప్పుమా. 303

ఉ. [illegible] నకాశి యనుపుణ్యమహానగరంబునందుకా
జేసును విశ్వనాథుఁ డన నిల్చితి వద్భుదయాబ్జకర్ణికకా
[illegible]మరూపివై విబుధమానసమోటుము విస్తృతాత్మవై
[illegible]జదివ్యదీప్తిఁ గని నివ్వెరగందుచు నుందు రందఱుకా. 304

[illegible] కావున. 305

శా. మాయావాదంబున నుద్భవించి చతురామ్నాయాగమార్గా...ర
స్థాయిప్రస్ఫుటవీరశైవవిధిసిద్ధాంతంబు వర్ధిల్లఁగన్
వ్యాయం బొప్పఁగఁ జేసి మానవహృదానందంబుగా శి...లు
ప్రాపుంబొందఁ గటాక్షదీక్షలను సంరక్షించు భద్రా...

శా. నీవంశం బభివృద్ధిఁ బొందు జగతి న్నారేజసంతానస
ద్భావం బొప్ప ననేకు లార్యు లతులప్రఖ్యాతకీర్తు ల్ప్రదన్
శైవస్థాపితవేదశాస్త్రవిదులై శాసింతు రుద్భటారాధ్యకన్
భువిన్ లోకములందు నాదుకృప రెట్టింపంగ వారం...న్. 30[illegible]

క. కావున మదాజ్ఞఁ గైకొని, భావింప నకౌని...జనన...తి రంజిలన్
గావింపుము గంధర్వులఁ, బ్రోవఁగ శైవాగ్నిధూమమునను నైక్యమునన్. 308

గీ. అనిన నౌఁగాకయని శివునాజ్ఞ...తుపాహాయయ్యెఁడవ్వుకమ్మ నన్నిగొడల
వనివ నట్లని పర మాయ నంత విశ్వనాథు ధర్మజలంబున నవతరించె. 309

ఉ. అంతట వేదవేదు లగు నార్యు లరస్థితలింగపేటికా
భ్యంతరహేమమూర్తిస్ఫుటనం...ఖితబ్రహ్మతేజమున్
కంతుశరాంగసౌష్ఠవము గర్భగృహస్థితదివ్యరూపమున్
వింతగఁ జూచి చూచి మది విస్మయ మొందుచుఁ జిత్రరూపులై. 310

క. ఈమహిమ లెట్టిదో మన,కామితముం గూర్పఁ దలఁచి కాశీపతి తాఁ
జేరెన్ బ్రత్యక్షంబై, పామరులను బ్రోవఁ గుఱువిభావముఁ దాల్చెన్. 311

మ. అనుచున్ మానసమందు విశ్వపతి నాత్మస్థంబునం జేర్చినం
తన గర్భోత్పత్తి ఘటిల్లె ... ... కు నాధ్యానంబు...తోఁచ ని
ల్లనిరెన్ మామకహంతను ఉద్భటసమాఖ్యారాధ్యశబ్దంబు చూ
చిన తద్బ్రహ్మముఖోద్భవోత్తమముచే విఖ్యాతిఁ జెందెన్ భువిన్. 312

ఉ. శంక రవంతయింత లేక ద్విజసంఘము లెల్లెడఁ గూడి పాపముల్
నింక షడక్షరీమను ప్రసిద్ధిమతో నుపదేశ మొంది ప
త్త్రాకజవ్రాజలన్ దనిపి పావనమై తగుకన్యకాదిభ
వ్యాంకరదానముల్ ఒసఁగి వర్ధిలుఁ డీగురుమూర్తి దీవనన్. 313

క. అని కాశీవిశ్వేశ్వరుఁ, డనుపమమృదుమధురఫణితి నాడిన మోఘం
బున మేలుకాంచి యుద్భటుఁ, గని తచ్చరణముల వ్రాలి శాంతి నుతించిరే.

శా. ఆవార్తల్ విని రాజమంత్రిసచివవ్యాపారముఖ్యుల్ ప్రభుల్
శైవోద్ధారునిఁ గోటిమన్మథసమశ్రావ్యాంగునిన్ ఉద్భటున్

సే. చీశ్వరమంత్రదీక్షల శుభశ్రీ లొంది గ్రామాలయ
పా. వీర్యాంబుసానముల్ ఒసఁగ నారాధ్యవరిభన్ వర్ధిలెన్. 315

ఉ. [illegible]వీర గురూత్తముఁ డుద్భటుఁ డీద్విజాళియుం
దత్త్వము లి[illegible]గు లని సూక్తులు చెప్పియు లింగధారణల్
కుతుకల[illegible]ందఱుఁ గూర్పఁగ భోజులు మంత్రివర్గముల్
చిత్తములం జెగుర్పఁగను శిష్యులు [illegible] గురుపూజ చేయఁగాన్. 316

గురుచరలింగపూజ [illegible]గూర్పఁగ నుద్భటు కంతఁ గంతుసం
హారుఁడు ప్రసన్నరూపమున సన్నిధుఁ డాయి నిత్యనీమముల్
జరుపఁగ వచ్చి తత్క్రియము [illegible] నరంబుఁ జేసి యీ
కరణి నప్పుడ్యుఁడై వెలుఁగఁగా మహిమాన్వితుఁ డయ్యె నుర్వరన్. 317

[illegible]బ్భుములో సుబుద్ధి యన్ ధరణీసురుఁడు
సుగుణమణిగుణసౌభాగ్య సుందరి యను
పేరుగలిగినకూఁతురఁ బెండ్లి చేసె
నుద్భటారాధ్యునకు నీశ్వరుండు దెలుప. 318

వ. అట్లు గావున. 319

శా. శ్రీకంఠాపరమూర్తి దుర్మతలతాశ్రేణీలవిత్రంబు న
శ్లోకున్ సంతత తత్త్వసర్వపరున్ శుద్ధాత్ము నాచార్యమూ
ర్ధాకల్పంబు వినమ్రకల్పకము వేదాంతార్థసత్పత్త్వల
క్ష్మీకంజాతను సాంద్రభక్తిఁ గొలుతున్ శ్రీయుద్భటారాధ్యులన్. 320

మ. జనియించెన్ హరుమానసంబునఁ బిశాచత్వంబు మాన్పించి ది
వ్యనికాయంబుల శంభుమూర్తిఁ గనఁ జేయంజాలెఁ గైలాసకై
లనివాసంబునఁ గట్టెఁ బట్టము బుధశ్లాఘాస్తుతి నిక్కఁదటన్
జననపాథోధిపుణ్యముక్తి కతని శక్యంబె వర్ణింపఁగాన్. 321

సీ. వరశమాకరలబ్ధవస్తుపుంగవులచేఁ, బోలె విజ్ఞానవిస్ఫూర్తిఁ గాంచి
[illegible]వైభవశీర్షోదకములచేఁ, బోలెఁ బావనవృత్తిఁ బొందఁజాలి
రా[illegible]రంభవిస్ఫూర్తశంకరుచులచేఁ, బోలె నాహ్లాదంబు చాలఁ దాల్చి
ఇద్ధప్రభాసాంద్రజాతిరత్నములచేఁ, బోలె నలంకారియా శ్రీల మెఱసి
బొ[illegible] నిఖిలజగంబు లెవ్వానివిమల, భద్రగుణములచే నష్టభాగ్యశాలి
సాధసేవకసంకల్పదివ్యజసురభి, యుద్భటస్వామి యద్భుతోద్యోగి వెలయు. 322

సీ. అగ్ర్యనీములు చతురామ్నాయవీధికి, కాందిశీకులు పరనిందకు...చి
భారవాహులు పుణ్యపరిపాకకలనచే, నూరదర్శులు త...దృష్టి
కర్మఠు లఖిలసత్కర్మకల్పన నూర్చి, దానశౌండులు పెట్ట...
జాగరూకులు శంభుసంపూజనాకేళి, నైష్ఠికు లనవద్యనిష్ఠ...

గీ, సకలదేశికరాజన్యమకుటహాత్న,రత్నశేఖరమై యుద్భటారాధ్యుడైన
యుద్భటారాధ్యవంశపయోధిఁ బుట్టినట్టి...రుచంద్రు లర్చ్యధర్మవిదులు.

వ. ఇట్లఖిలజగచ్ఛ్లాఘనీయమానంబగు నమ్మహాభాగువంశం బతిశయసౌభాగ్యభాగ
కంబై క్రమక్రమంబున [illegible] త్సరంబు లతిక్రమించి భవ
బునకు శాకరంబును, విభవంబునకుఁ బ్రభావంబును, ధర్మంబునకుఁ గూర్మి
భద్రంబులకు మందిరియు, బుణ్యంబునకు శరణ్యంబు నై పిండారశర్మా సహజ
బున నాంగిరసబార్హస్పత్యభారద్వాజగోత్రంబునకుఁ బాత్రంబయ్యె నంత
కల్లోలినీవల్లవికునందు హాల్లకోల్లాసకరుండగు వేల్పుపాలుఁడన విశాలాక్షిన
ఖుండు...మల్లికార్జునగురుం డుదయించె నతండు.

మ ప్రణమద్భూపకిరీటకోటిఘటితవ్రాఘిష్ఠరత్నచ్ఛటా
ఘృణికిమ్మీరితపాదపద్ముఁడు బుధక్షేమంకరుం డింద్రవా
రణవంతాంచలరంగరంగదురుసారస్ఫారసత్కీర్తి ని
...మతత్త్వపారగుఁడు శ్రీరమ్యుండు సౌమ్యుం డిలన్. 321

క. ఆమల్లికార్జునగురుస్వామికిఁ బోలియగురుఁడు జనియించి దిశా
పాలుకస్తుత...తట,చామరతికాయమానసాంద్రయశుం డై. 323

సీ. శాంకరీదేవికి షణ్ముఖుండునుబోలె, నాపోలినాద్యనర్ఘాంగయష్టి
యైనశాంకరికి స్వయంభువుగారు జనించు భద్రాంబికానేత యగుచు
... ... శ్రీభవానీభర్గులై మహాప్రాభవమున
గల్గువారలకు శంకరదేశికస్వామి, యావిర్భవించు నాయలఘుమతికి

గీ, గౌరమాంబ ప్రాణనాథుండు కంబుయముఁడు, సోమనాథయ్య యాయనమానస
లింగనారాధ్యుఁ డారాధ్యలేఖవిభుఁడు, మల్లికావల్లభుఁడు కీర్తిపల్లవుండు 324

శా. సోనాథప్రవణాత్మకుఁ డాత్మవిదుఁ డామ్నాయార్థపారైకపా
వనజిహ్వాంచలుఁ డంచితస్మృతికథావ్యాసుఁడు చాతుర్యకైై
ననదీవల్లభకుంభసంభవుఁడు జన్మంబొందె మల్లయ్యలిం
గనకున్ మల్లమకుం గుమారుఁడయి గంగాంబామనోభర్తయై. 325

స్వారాజత్పద్యుఁ డనువర్త్యతపర్వతనైరి పత్ప్రిభా
స్వేశ్వరుఁ డపారకృపావరతంత్రబుద్ధి సౌ
ఖ్యస్ఫురదన్నతరుభంగదదానగుణాఢ్యుఁ డుదారా
ఖ్యాత్మజ పార్వతికి భర్త దగు(న్)మల్లికార్జుసుం డిలన్. 329

ఆధ్యాత్మిక యోగ,నాగమకుపాన్నాథుఁ డగుచు నానావిధస
గమహెూందుగ్రేడు పుట్టు ను,రాగమహాద్యుఁ డాద్యుఁ డై పతి ధానన్.
జంపతులకుఁ గలిగెడు,భూజనమందారశాఖి పురహరపూజా
భాజిష్ణుఁడు పుణ్యఫల,శ్రీజన్మస్థలము చంద్రశేఖరుఁ డెలమిన్. 331

మాశివద్యాభృంగము మరుకృంజేతు జావ ర్తులో
ఖగస్నిగ్ధపయోధరద్యుతటీకోర్యాలవాటీమధ
స్యాగికారసమ్యాక్ర్తినిధి త్రైవాచార్యముఖ్యుండు వే
ద్యాంగాఢ్యుఁడు చంద్రశేఖరుఁడు భవ్యప్రాభవుం డున్వరన్. 332

కందర్పాసంబుఁ గూర్పట శశియయ్యు,దోషాకరత్వంబు దొడుకఁ డెచట
క్లయిములు ..... దర్వీకశేశ్వరుఁ డయ్యు, జిహ్మసంచారంబు సేయఁ డెచట
.....తృంత సూర్యుం డయ్యు, రాజదూరస్థితిఁ గాంచఁ డెచట
.....కర్త దేవతాప్రభుఁ డయ్యు, గోత్రవిభేదంబు గూర్పఁ డెచట)
..... సురశాఖి యయ్యుఁ, గొయ్యదనమున వర్తింపఁగోరఁ డెచట
.....లమంత్రిరహస్యసిద్ధాంతవేది, చంద్రశేఖరగురురాజచక్రవర్తి. 333

.....పాధ్యస్త్రీజనగీతకీర్తి పరమైశ్వర్యాద్యవిద్వన్మహా
.....ద్యోతోన్నతి చంద్రశేఖర ... ...
...ధ్యాఘ్యాతిశజాహ్నవీసు(తు)లఁ గాంచున్ బుత్రులన్ మన్మనో
రాధ్యారాధ్యసమాఖ్యులన్ దినమణిప్రాలేయరుఙ్మిత్రులన్. 334

ఇది యుద్భటదేశికమణి,సన్నిభినుతాచారభావిసంతతిచందం
బొడవించు నీ ... , ... ఖిలమంగళసిద్ధుల్. 335

సారమతులట్లుకుజనులు, వారిశివస్తోత్రమునకు వార్తింప రతూ
వారము (పోలె)నూతున్, ఘైరవహితునాకఁ బొంగఁగా నేర్చునో!. 336

వ. కావున మహా...... మాహాత్మ్యాతిశయంబులు ...... నుద్భటారాధ్యుల చరితంబు వినుటకుం గాంక్ష సేసితిరి ఏను నా ...... నుపన్యసించితి నిందునను గుణంబు పరిగ్రహించి ... ... తని ...... శౌనకాదులకు మేదురామోదంబు సంపాదితంబుచేసి వారిచేత సత్కృతుం ...... యథేచ్ఛంబుగం జనియెం ననిని.

క. ఈకథఁ జదివిన వ్రాసిన, లోకులు భవబంధములకు లో ...

... ... నమహా,లోకంబున నుండఁగలరు లోకులు ...

మ. అనహంకారనిరంకుశప్రతిభదివ్యశ్రీ సద్యస్త్ర

స్తనకుంభద్వయగంధసారసమముద్రాకల్పానల్పశో

భనకీర్తిప్రియ విప్రపూజనపరా భా ... ...

... నాపిత్యవంశ శంభుపదసేవాసావధానాత్మకా!

క. నటనసమ నేత్రజాటీ,తటకోటినికటులనినదధారారభటో

ద్భట జేజీభాంకార,స్ఫుటఘటనా యాచకాఘశోకత్రిటనా!

మా. ...శాలసుధీమణిజాలఃసన్నుతసాంద్రకృపా

హోర్మిభవతావజితాంబుజబాంధవ, హారహిమోరసుధా...

హారమరాళసుహారమణీయమ,హాస్ఫుటకీర్తిగ్రహాకులని 32

స్తార ... ..., రకనస్యసుధానిధీ. 82

గద్యము.

ఇది శ్రీమదేలేశ్వరగురువరేణ్యచరణారవిందషట్చరణసకలకళాభరణ రామనార్యసుపుత్త్ర సుకవిజనమిత్త్ర కుమారభారతీ బిరుదాభిరామ రామలింగనామధేయ ప్రణీతంబైన శ్రీమదుద్భటారాధ్యచరిత్రం బనుమహా ప్రబంధంబునందు సర్వంబును దృతీయాశ్వాసము

సంపూర్ణము.

ది ఓరియంటల్ ఇండస్ట్రియల్స్,

ఇంజనీర్సు, కంట్రాక్టర్సు అండ్ మర్చంట్సు,

గవర్నరుపేట, బెజవాడ



మేము ఇండ్లు, రోడ్లు, పల్లపువ్యవసాయమునకు కావలసిన
కాలవలు ఆనకట్టలు మొదలగు కట్టడములకు మరమ్మతులు
చేయుట, పెంపుచేయుట వగైరాలకు కావలసిన ప్లానులు, యస్టి
మేటులు వగైరాలు తయారుచేయుదుము.

చెరువులక్రిందను, బావులక్రిందను జరుపబడు వ్యవసాయ
సాధనములను గురించి సలహానిత్తుము.

ఇండ్లు మొదలగుఆస్తి కిమ్మతుకట్టి పంచిపెట్టుట, కట్టడమ
లను కొలతలువేసి పనికి కూలివగయిరాలు పరిష్కరించుట; భూమి
సర్వేచేసిపంచిపెట్టుట మొదలగుపనులు మేము జరుపుదుము.

జిల్లావ్యవసాయములకు కావలసిన సమపాయములను గురిం
పరిపాలనవారికి అనగా పి. డబ్లియు. డి. వగైరా అధికారులకు వి
దపరచుట మొదలగు సహాయ్యము చేయుదుము.

వ్యాజ్యములు దాఖలు చేసికొనుటకు దావాకు అవసరమ
క్రమమైనప్లానులను (Suit Plans) తయారుచేసి తగు యిస్తహమ
నులో మేము యివ్వగలము.

ఆంధ్రదేశమందుగల జమీందారిగ్రామాదులలోగల నీటివ
తులను పరీక్షించి సాధ్యమగునంత భూమిని సాగుక్రిందికి తె
యస్టేటుల ఆదాయములను అభివృద్ధిపరచి మెరకగ్రామాదుల బీ
స్థితిని తొలగించి జిల్లాగ్రామములకంటె ఫలవంతమగునట్టివిగా చేయ
తలయునని యు మాయత్నము.

ఇట్లు

పత్తిపాటి శోభనాచలం,

Managing Enginee